## మొదటి పేజీ తరువాయి

### నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం

గెలుపొందిన కార్పొరేటర్లు ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు. అదే సమయంలో, ఓటమి పాలైన అభ్యర్థులు నిరుత్సాహపడకుండా, తమ డివిజన్లలోని సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ ఎజెండా అని స్పష్టం చేశారు. నల్గొండ ప్రజలకు మరింత చేరువయ్యేందుకు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు మంత్రి ప్రకటించారు. ఇకపై వారానికి రెండు రోజులు తాను నల్గొండలోనే అందుబాటులో ఉండి, ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. అంతేకాకుండా, ప్రతి డివిజన్‌లో ప్రజా దర్బార్ నిర్వహించి, క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసుకుని తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని భరోసా ఇచ్చారు. నల్గొండలో కాంగ్రెస్ జెండా ఎగురవేసిన ప్రతి కార్యకర్తకు, ఓటు వేసిన ప్రజలకు ఆయన మరోసారి ధన్యవాదాలు తెలిపారు.

### నేనే రాజు నేనే మంత్రి అన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందన

తెలంగాణ సాధించిన కేసీఆర్ వంటి నాయకుడిని కూడా కామారెడ్డిలో దురదృష్టవశాత్తూ ప్రజలు ఓడించారని అన్నారు. అక్కడ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూడో స్థానానికి వచ్చారని గుర్తు చేశారు. ఇలా నేనే రాజు నేనే మంత్రి అని రేవంత్ రెడ్డిలా విర్రవీగిన వాళ్లు వచ్చారు, పోయారని... కానీ దేశం, ప్రజల చైతన్యం అలాగే ఉందన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో తాము పూర్తి స్పష్టతతో ఉన్నామని కేటీఆర్ అన్నారు. తన ప్రభుత్వంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అంత విశ్వాసం ఉంటే పార్టీ మారిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి తిరిగి ఉప ఎన్నికలకు రావాలని సవాల్ చేశారు. పదిచోట్ల ఉప ఎన్నికలు వస్తే అప్పుడు ప్రజలు తేల్చుతారని అన్నారు.

### సేవా తీర్థ్‌లో ప్రతి క్షణం దేశ హితం కోసమే పనిచేస్తాం

ఇవన్నీ చూస్తే బానిసత్వపు ఆనవాళ్లు గుర్తుకువస్తాయి. దేశానికి రాజధానిగా తొలుత కోల్‌కతా ఉండేది. కోల్‌కతాలో ఆందోళనలు పెరగడంతో సవాళ్లు ఎదుర్కొన్నారు. 1911లో బ్రిటిషర్లు రాజధానిని కోల్‌కతా నుంచి దిల్లీకి మార్చారు. సౌత్‌బ్లాక్, నార్త్‌బ్లాక్ భవనాలు పూర్తిగా బ్రిటిష్ డిజైన్ల మేరకు నిర్మించారు. సేవా తీర్థ్, కర్తవ్య భవన్ మన స్వేచ్ఛ, స్వయంపాలనకు సంకేతం. ఈ భవనాలను జాతికి అంకితం చేస్తున్నాం. సౌత్‌బ్లాక్, నార్త్‌బ్లాక్ భవనాల్లో స్థలాభావం ఉంది, వసతులు సరిగా లేవు. సౌత్‌బ్లాక్, నార్త్‌బ్లాక్ దాదాపు వందేళ్లు పూర్తయిన భవనాలు. సౌత్‌బ్లాక్, నార్త్‌బ్లాక్ మధ్య తిరిగేందుకు ఉద్యోగులకు ఎంతో ఖర్చయ్యేది. సేవా తీర్థ్, కర్తవ్య భవన్‌తో ఉద్యోగులు, సిబ్బందికి దూరం వెళ్లాల్సిన భారం తగ్గింది. సౌత్‌బ్లాక్, నార్త్‌బ్లాక్ భవనాలను మ్యూజియంగా మారుస్తాం.“

### సేవాతీర్థ్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ- స్వాతంత్ర్యానంతరం తొలిసారిగా కొత్త భవనంలోకి పీఎంఓ

స్వాతంత్ర్యానంతరం తొలిసారిగా కొత్త భవనంలోకి పీఎంఓ కార్యాలయం

ఇప్పటి వరకూ కీలక నిర్ణయాలకు వేదికగా ఉన్న సౌత్‌బ్లాక్ నుంచి ప్రధాని కార్యాలయం సేవాతీర్థ్‌కు మారింది. దీంతో పాటు వివిధ ప్రాంతాల్లో ఉన్న ఇతర కార్యాలయాలను ఇక్కడికి మార్చారు. కాగా, స్వాతంత్ర్యానంతరం తొలిసారిగా పీఎంఓ కార్యాలయం కొత్త భవనంలోకి మారడం విశేషం. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని రూ.100 ప్రత్యేక నాణెన్ని విడుదల చేశారు ప్రధానమంత్రి మోదీ. 2014లో ప్రధాని మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి వలసవాద చిహ్నాలను తొలగింపునకు చర్యలు తీసుకుంటుందని అధికారులు వెల్లడించారు.

**సెంట్రల్ విస్టా ప్రాజెక్టులో భాగంగా ఆధునిక భవనాలు**

ప్రస్తుతం ఉన్న పలు మంత్రిత్వ శాఖల భవనాలు, కార్యాలయాలు పాతవి కావడంతో రోజువారీ కార్యకలాపాలకు ఇబ్బందిగా మారుతోంది. ఈక్రమంలోనే సెంట్రల్ విస్టా ప్రాజెక్టులో భాగంగా అత్యాధునిక వసతులతో కొత్త భవనాల నిర్మాణాన్ని చేపట్టారు. భవన సముదాయంలోని కర్తవ్య భవన్-1, 2లలో ఆర్థిక, రక్షణ, వైద్య, ఆరోగ్య, న్యాయ సహా పలు కీలక మంత్రిత్వశాఖలు కార్యకలాపాలు సాగించనున్నాయి. అత్యాధునిక సౌకర్యాలు, పటిష్ఠ భద్రత, పర్యవరణహితంగా అన్ని శాఖలను ఏకీకృతం చేస్తూ ఈ పరిపాలన భవనాల సముదాయాన్ని కేంద్రం నిర్మించింది. “ఈ ప్రారంభోత్సవం భారతదేశ పరిపాలనా పాలన నిర్మాణంలో ఒక మైలురాయిని సూచిస్తుంది. ఆధునిక, సమర్థవంతమైన, అందుబాటులో ఉండే పౌర-కేంద్రీకృత పాలనా వ్యవస్థను నిర్మించాలనే ప్రధానమంత్రి నిబద్ధతను ఇది ప్రతిబింబిస్తుంది“ అని ప్రామీ గురువారం ఒక ప్రకటన తెలిపింది.

#### వలసవాదానికి చిహ్నాలుగా ఉన్న పేర్లను తొలగింపు

ఇప్పటికే ప్రధానమంత్రి కార్యాలయాన్ని (ప్రామీ) సేవాతీర్థ్‌గా మార్చింది. అటు రాజ్‌భవన్ పేరుతో కొనసాగుతోన్న గవర్నర్ల అధికారిక నివాసాలను లోక్‌భవన్‌గా మార్చాలని కేంద్రం ప్రభుత్వం సూచించింది. ఈ క్రమంలోనే అన్ని రాష్ట్రాల గవర్నర్లు తమ బంగ్లాలను లోక్‌భవన్‌గా మార్చారు. వలసవాదానికి చిహ్నాలుగా ఉన్న పేర్లను తొలగించి ప్రజాస్వామ్య పంథాలో పేర్లను పెడుతున్నట్టు అధికారులు చెబుతున్నారు. అంతకుముందు రాష్ట్రపతి భవన్ నుంచి ఇండియా గేట్ వరకు విస్తరించిన రాజ్‌పథ్ పేరును కర్తవ్యపథ్‌గా మార్చింది కేంద్ర. మొదటగా బ్రిటిష్ పాలనలో రాజ్‌పథ్‌ను కింగ్స్‌వే అని పిలిచేవారు. రేస్ కోర్స్ రోడ్ ను కూడా లోక్ కల్యాణ్ మార్గ్ గా మార్చారు. అయితే, వలసవాద ఆలోచన తీరును ప్రతిబింబించే గుర్తులను చెరిపివేయాల్సిన అవసరం ఉందని ప్రధాని, ఈ నిర్ణయం తీసుకున్నారు.

### ఏనుగుల బీభత్సం- ఆహారం కోసం ఇంటిపై దాడి- ఐదుగురు మృతి

అర్ధరాత్రి 1 నుంచి 2 గంటల మధ్య ఈ ఘటన జరిగింది. అటవీ ప్రాంతం నుంచి వచ్చిన ఐదు ఏనుగుల గుంపు ఆహారాన్ని వెతుకుతూ గ్రామంలోకి ప్రవేశించింది. ఈ క్రమంలో భుయాన్ వర్గానికి చెందిన ఓ ఇంట్లో ధాన్యం నిల్వలు ఉండటంతో ఏనుగులు ఆ ఇంటిని లక్ష్యంగా చేసుకున్నాయి. ఏనుగుల అలికిడికి నిద్రలేచిన కుటుంబ సభ్యులు భయంతో బయటకు పరుగులు తీశారు. ఈ క్రమంలో ఇంటి బయట ఉన్న ఏనుగులు వారిపై దాడి చేసి తొక్కి చంపేశాయి. దీంతో నలుగురు కుటుంబ సభ్యులతో పాటు మరో వ్యక్తి కూడా ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడికి ప్రస్తుతం షేక్ భిఖారీ మెడికల్ కాలేజీలో చికిత్స అందిస్తున్నారు. తూర్పు అటవీ డివిజన్ డీఎఫ్ఓ వికాస్ కుమార్ ఉజ్వల్ ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ, “ఈ ఏనుగుల గుంపు బొకారో-రామ్‌ఘర్ సరిహద్దుల మీదుగా ఇక్కడికి వచ్చింది. అవి హజారీబాగ్ వైపు వస్తాయని ఊహించలేదు. రాత్రి వేళ అంగో గ్రామానికి సమీపంలోని గొండ్వార్‌కు చేరుకున్న ఏనుగులు ఆహారం కోసం ఇళ్లపై పడ్డాయి“ అని తెలిపారు.

### హైదరాబాద్‌లో పార్కుల కబ్జాలపై హైడ్రా ఉక్కుపాదం

స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. హైడ్రా తీసుకున్న ఈ చర్యలతో స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. భాగ్యలక్ష్మి కాలనీలో 6 పార్కులకు విముక్తి మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కుత్బుల్లాపూర్ పరిధిలోని సుభాష్ నగర్‌లో ఉన్న భాగ్యలక్ష్మి కాలనీలో హైడ్రా అధికారులు కీలక ఆపరేషన్ చేపట్టారు. 1968లో వేసిన ఈ లేఅవుట్‌లో పార్కుల కోసం కేటాయించిన స్థలాలు కాలక్రమేణా కబ్జాకు గురయ్యాయి. గతంలో ఈ ప్రాంతం మీదుగా వెళ్లే హైటెన్షన్ విద్యుత్ లైన్లను 20 ఏళ్ల క్రితం తొలగించడంతో, అప్పటి నుంచి పార్కుల స్థలాలు ఆక్రమణకు గురవుతూ వచ్చాయి. స్థానిక అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోవడంతో, నివాసితులు హైడ్రా ప్రజావాణిని ఆశ్రయించారు. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన అధికారులు, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి ఆక్రమణలను నిర్ధారించుకున్నారు. శుక్రవారం ఒకేసారి 6 పార్కులలోని ఆక్రమణలను తొలగించి, 2260 గజాల స్థలానికి ‘హైడ్రా ఫెన్సింగ్’ వేసి, అధికారిక బోర్డులు ఏర్పాటు చేశారు. దీంతో కాలనీవాసులు ఆనందంతో ర్యాలీలు తీసి, హైడ్రాకు అనుకూలంగా నినాదాలు చేశారు.

#### గుడిమల్కాపూర్‌లో పార్కుకు విముక్తి

ఇదే తరహాలో, ఆసిఫ్‌నగర్ మండలం గుడిమల్కాపూర్ గ్రామంలోని ఏజీ ఆఫీస్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీ లేఅవుట్‌లో దశాబ్దాలుగా కబ్జాలో ఉన్న పార్కు స్థలాన్ని హైడ్రా కాపాడింది. గతంలో లోతట్టు ప్రాంతంగా ఉన్న ఈ 1,152 గజాల స్థలాన్ని పార్కు కోసం కేటాయించారు. అయితే, కొందరు వ్యక్తులు దానిని ఆక్రమించుకుని ఇసుక వ్యాపారం, వాహనాల పార్కింగ్, కొబ్బరి బొండాల అమ్మకాలకు వినియోగిస్తున్నారు. 2018లో జీహెచ్ఎంసీకి ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేకపోవడంతో, స్థానికులు హైడ్రాను సంప్రదించారు. ప్రజావాణి ఫిర్యాదు ఆధారంగా హైడ్రా అధికారులు కబ్జాదారులను ఖాళీ చేయించి, స్థలాన్ని స్వాధీనం చేసుకుని ఫెన్సింగ్ వేశారు. ప్రజా ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, ప్రభుత్వ ఆస్తులను కాపాడటంలో హైడ్రా తన నిబద్ధతను చాటుకుంటోందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

### వందేమాతరం‘ పూర్తి గీతాన్ని పంచుకున్న విజయసాయిరెడ్డి...

ఈ సందర్భంగా విజయసాయి తన అభిప్రాయాన్ని వివరిస్తూ, “విదేశీ పాలకులు వెళ్లిపోయినా, విదేశీ మతాలు మన మధ్యే మిగిలిపోయాయి. అవి మన సంస్కృతిపై పరిపాలన చేయాలని చూస్తున్నాయి. భారతదేశంలో పుట్టిన మనకు మనసు ఉండదా? ఇప్పటికీ బానిసత్వపు సంకెళ్లేనా?“ అని ప్రశ్నించారు. గత 120 సంవత్సరాలుగా విదేశీ మతాల వారు ఏమనుకుంటారోనన్న భయంతోనే సగం ‘వందేమాతరం’ గీతాన్ని పాడామా..? అని ఆయన నిలదీశారు. “మన జాతీయ గేయంలో మన అమ్మవార్ల పేర్లు ఉండకూడదా?“ అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దుస్థితిని మార్చి, పూర్తి ‘వందేమాతరం’ గీతాన్ని పాడాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని అందరూ స్వాగతించాలని విజయసాయిరెడ్డి కోరారు.

## సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్నాం

### మొదటి పేజీ తరువాయి

నారా లోకేశ్ ప్రభుత్వం తీసుకుంటోన్న చర్యలను వివరించారు. సైబర్ నేరాల నివారణకు పోలీసు స్టేషన్లనూ ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బాగా చదువుకున్న వారే సైబర్ నేరాలకు పాల్పడుతున్నారన్నారు. సైబర్ నేరగాళ్లు వ్యవస్థీకృతంగా మోసాలు చేస్తూ, బాధితులను నమ్మించి మోసాలకు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పెద్ద ఎత్తున మోసాలు చేస్తుండటంతో కొందరు బాధితులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**సైబర్ నేరాలు-ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై మండలిలో హోంమంత్రి సమాధానం**

అవగాహన లేకపోతే నేరాలకు అడ్డుకట్ట పడదు : సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 నెంబర్ కు ఫోన్ చేయాలని, వెంటనే సైబర్ పోలీసులు వచ్చి సమస్య పరిష్కరిస్తారని సూచించారు. అనుమానాస్పద లింక్ లను ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ క్లిక్ చేయవద్దన్నారు. లింక్ పై క్లిక్ చేసే ముందు ఓ సారి ఆలోచించాలని సూచించారు. ప్రభుత్వం అవగాహన కల్పించినా ప్రజలు అప్రమత్తంగా లేకపోతే నేరాలకు అడ్డుకట్ట పడదన్నారు. సైబర్ నేరాలకు సంబంధించి ఇప్పటి వరకు రూ.828 కోట్లు సీజ్ చేశాం, రూ.102 కోట్లు రికవరీ చేసినట్లు హోంమంత్రి అనిత తెలిపారు. సైబర్ నేరాల నియంత్రణకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందన్నారు. నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రభుత్వం నియమించిన జీవోఎం అధ్యయనం చేస్తోందని, నివేదిక రాగానే త్వరలో సైబర్ నేరాల నియంత్రణకు ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకుంటుందన్నారు.ప్రత్యేక కార్యాచరణ: సైబర్ నేరాల నియంత్రణకు ప్రజల్లో అవగాహన మరింత పెంచాల్సిన అవసరం ఉందని ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఈ సమస్యలను నివారించేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయబోతున్నామని, అన్ని పాఠశాల్లలో పిల్లలకు అవగాహన పెంచేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. హోం శాఖ నుంచి ఎన్ ఫోర్స్ మెంట్ విద్యాశాఖ ద్వారా అవగాహన కల్పించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ప్రత్యేక చట్టం తీసుకురావడంపై: 16 ఏళ్లలోపు పిల్లలను సోషల్ మీడియాకు దూరంగా ఉంచేలా నియంత్రణా చట్టం తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని హోంమంత్రి అనిత చెప్పారు. సోషల్ మీడియా దుష్ప్రభావాలపై జనసేన ఎమ్మెల్సీ నాగబాబు శాసనమండలిలో ఆవేదన వెలిబుచ్చారు. నాగబాబు అభిప్రాయంతో ఏకీభవించిన హోంమంత్రి పిల్లలకు అవగాహన కల్పించడంతో పాటు చట్టం తీసుకురావడంపై మంత్రివర్గ ఉపసంఘం చర్చిస్తోందని తెలిపారు. వ్యక్తిత్వ హననం చేసే సాధనంగా సోషల్ మీడియా వేదిక అవుతున్నాయి. సోషల్ మీడియా దుర్వినియోగంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సీఎం, డిప్యూటీ సీఎం ఆదేశించారు. 16 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియా వినియోగించకుండా బ్యాన్ చేసే అంశంపై చట్టం తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. సైబర్ నేరాల నియంత్రణకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రభుత్వం నియమించిన జీవోఎం అధ్యయనం చేస్తోంది. నివేదిక రాగానే త్వరలో సైబర్ నేరాల నియంత్రణకు ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకుంటుంది.

## గత ప్రభుత్వ పాలనపై విమర్శలు చేసిన సీఎం చంద్రబాబు

### మొదటి పేజీ తరువాయి

అలానే రాష్ట్రంలో రౌడీయిజం, నక్సలిజాన్ని నిర్మూలించగలిగాం కానీ రాజకీయ నేతల ముసుగులో నేతలే నేరాలు చేస్తే ఎలా అని సీఎం ప్రశ్నించారు. ఎక్కడికి పోయినా దౌర్జన్యం చేయడం, రోడ్డంతా బ్లాక్ చేస్తున్నారని అన్నారు. గుంటూరు నుంచి విజయవాడ పోవాలంటే ఆరుగంటలా అయితే ఈ ఆరు గంటలూ ప్రజలు నరకం అనుభవించాలా అని ప్రశ్నించారు. జాతీయ రహదారులపై సమావేశాలు పెట్టకూడదని స్పష్టమైన ఆదేశాలున్నా పట్టించుకోవట్లేదని సీఎం మండిపడ్డారు. లడ్డూ కల్తీకి హెరిటేజ్ కు ఏం సంబంధం: రాష్ట్రంలోని అన్ని దేవాలయాలను ప్రక్షాళన చేస్తున్నామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. కొంతమంది కావాలనే భక్తుల మనోభావాలు దెబ్బ తీస్తున్నారని దుయ్యబట్టారు. తిరుమల లడ్డూ కల్తీకి హెరిటేజ్ కు ఏం సంబంధమని ప్రశ్నించారు. ప్రభుత్వం నుంచి ఒక్క పైసా కూడా హెరిటేజ్ అడగలేదన్న చంద్రబాబు పేపర్ ఉంది కదా అని పెద్ద హెడ్ లైన్ లు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్రాండ్ డ్యామేజ్ చేస్తే హెరిటేజ్ కు నష్టం వస్తుందని వాళ్ల భావన అని, నాడు వివేకాను చంపి కూడా నారాసుర రక్తచరిత్ర అని రాశారని సీఎం గుర్తు చేశారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేని విధంగా ఉన్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు. రికార్డు స్థాయిలో పింఛన్లు ఇవ్వటంతో పాటు మహిళకు ఉచిత బస్సు, అన్నదాత సుఖీభవ పథకాలను సమర్థవంతంగా ఇస్తున్నామని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఆర్థిక సమస్యలున్నా కేంద్రం సాయంలో సంక్షేమం, అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తున్నామని చంద్రబాబు గుర్తు చేశారు. వెంటిలేటర్ పై ఉన్న రాష్ట్రం కోలుకునేలా కేంద్రం మద్దతు ఇచ్చిందని సీఎం అన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో కేంద్రం కూడా భాగస్వామ్యం కావటంపై సంతోషం వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ సహా అన్ని పథకాలకూ సాయం అందించిన కేంద్రప్రభుత్వంపై చంద్రబాబు ప్రశంసలు కురిపించారు. అందుకే 11 నిమిషాలకే బయటకు వెళ్లారు: స్వర్ణాంధ్ర విజన్ 2047 ద్వారా 10 సూత్రాలు అమలు చేసి ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చి దిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. తలసరి ఆదాయం రెట్టింపు అయ్యేలా పని చేస్తున్నామని క్షేత్రస్థాయిలో మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా ఈ విషయంపై దృష్టి సారించాలని సూచించారు. ఈ రెండేళ్లలో సాధించిన విజయాలను గుర్తు చేసుకుని రాబోయే మూడేళ్ల లక్ష్యాలను నిర్దేశించుకుందామని అన్నారు. వైఎస్సార్సీపీకి 11 సంఖ్యతో అవినాభావ సంబంధం ఉందని అందుకే 11 నిమిషాలకే బయటకు వెళ్లారని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం కుంభకోణం, భూ అక్రమాలను చంద్రబాబు ఎండగట్టారు. “పీపీపీలో ఏదైనా నిర్మిస్తే నిర్దిష్టకాలం ప్రైవేటు వ్యక్తులు నిర్వహించి తర్వాత ప్రభుత్వానికి అప్పగిస్తారు. సంపద రావాలి అభివృద్ధి జరగాలి. సంపద కొంతమంది దగ్గరే పరిమితమవ్వడం సరికాదు. అందరూ శ్రద్ధగా పనిచేస్తే పీ4 దేశంలోనే ఆదర్శంగా మారుతుంది. ప్రతి ఇల్లు సోలార్ విద్యుత్ తయారు చేసేలా ప్రజాప్రతినిధులు ప్రోత్సహించాలి. త్వరలోనే ప్రతి ఒక్కరికీ ఏఐ డాక్టర్‌ను కేటాయిస్తాం. ఏం తినాలి ఏం చేయాలో ఏఐ డాక్టర్ చెబుతుంది. విశాఖలో 15 బిలియన్ల పెట్టుబడితో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోంది. ఐదేళ్లలో 20 లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చి తీరుతాం.“ - చంద్రబాబు, సీఎం పట్టాదారు పాస్ పుస్తకాలపై రాజముద్ర: అప్పుడు చేసిన రెవెన్యూ పాపాలు కడగడానికే ప్రభుత్వానికి ఏడాది సమయం పట్టిందన్నారు. మద్యం విషయంలో ఎవరైనా అవకతవకలకు పాల్పడితే ఉపేక్షించబోమని సీఎం హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో డబ్బుల కోసం ప్రాణాలను తీసుకున్నారని, కోట్ల రూపాయల ప్రజాధనం దోచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని పేర్కొన్నారు. ఇసుక విధానంపైనా కూటమి ప్రభుత్వం ప్రణాళికబద్ధంగా ఉందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పట్టాదారు పాస్ పుస్తకాలపై రాజముద్ర



వేయించి ఇచ్చామని సీఎం చంద్రబాబు తెలిపారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిదిద్దడానికి సుమారు ఏడాది పట్టిందని చెప్పారు. ఎవరూ ట్యాంపరింగ్ చేయని విధంగా చేసి లబ్ధిదారులకు అందించామని గుర్తు చేశారు. చట్టసభ అనేది ప్రజా దేవాలయమని విద్యార్థులను అసెంబ్లీకి అనుమతించటం ప్రత్యేకమని సీఎం చంద్రబాబు అన్నారు. ఇటీవల విద్యార్థులతో మాక్ అసెంబ్లీ నిర్వహించారని, సభలో సభ్యులకంటే వారే బాగా ప్రసంగించారని గుర్తు చేశారు. విద్యార్థి దశలోనే రాజకీయాల పట్ల అవగాహన కల్పించటంపై హర్షం వ్యక్తం చేశారు. రాబోయే మూడేళ్లలో ఉత్తరాంధ్రలో అన్ని సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తామని సీఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు. రాయలసీమలోని ప్రాజెక్టులను పూర్తి చేసే బాధ్యత తీసుకుంటామన్నారు. తెలుగు రాష్ట్రాల మధ్య వివాదాల పరిష్కారానికి కూర్చొని మాట్లాడుకోవాలన్న చంద్రబాబు, నల్లమల సాగర్ కు తెలంగాణ ప్రభుత్వం అడ్డుపడటం సరికాదన్నారు. తెలుగు రాష్ట్రాల మధ్య ఇచ్చి పుచ్చుకునే ధోరణి ఉంటే అభివృద్ధి సులభంగా ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

## ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలపై మండలిలో వాడీవేడి

### మొదటి పేజీ తరువాయి

విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న 5 క్వార్టర్ల బకాయిలు ఎప్పుడిస్తారో చెప్పాలని విపక్షనేత బొత్స నిలదీశారు. వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీల అరోపణలు ఖండిస్తూ మంత్రులు నారా లోకేశ్ , డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి దీటుగా సమాధానం ఇచ్చారు. 2014-19 బకాయిలు రూ. 224 కోట్ల రూపాయల ఫీజు రీఎంబర్స్ మెంట్ బకాయిలను వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాటు చెల్లించలేదని మంత్రి డీఎస్‌బీవీ స్వామి తెలిపారు. బకాయిల విషయంలో ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలను ఖండిస్తున్నామని బొత్స సత్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన బొత్స సత్యనారాయణ ప్రభుత్వ జూనియర్ కళాశాలలను ఎందుకు తీసేశారో తెలపాలన్నారు. ఫీజు రీఎంబర్స్ మెంట్ నిధులు చెల్లించకపోవడాన్ని నిరసిస్తూ వాకౌట్ చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఐదేళ్లలో రూ. 4064 కోట్లు బకాయిలు పెట్టి పోయిందని, ఇప్పటివరకు రూ. 1859 కోట్ల బకాయిలను కూటమి ప్రభుత్వం చెల్లించిందని లోకేశ్ స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక జూనియర్ కళాశాలల్లో సమస్యలన్నీ పరిష్కరించామన్నారు.



**చర్చకు భయపడి వాకౌట్**

: గత ప్రభుత్వం పెట్టిన బకాయిల వివరాలను సభలో పెట్టేందుకు తాము సిద్దమని మంత్రి లోకేశ్ తెలిపారు. గత ప్రభుత్వంలో ఇంటర్ విద్యార్థులకు పుస్తకాలు, మధ్యాహ్న భోజనం పెట్టలేదని, ఫలితంగా 12 లక్షల మంది విద్యార్థులు పాఠశాలలను వీడారని అన్నారు. దీనిపై చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. కూటమి ప్రభుత్వం వచ్చాక జూనియర్ కళాశాలల్లో సమస్యలన్నీ పరిష్కరించామని, ఆ కృషి ఫలితంగా జూనియర్ కళాశాలల్లో 70 వేల మంది విద్యార్థులు పెరిగారని లోకేశ్ తెలిపారు. మంత్రుల సమాధానంపై విపక్షనేత బొత్స అసంతృప్తి వ్యక్తం చేశారు. రూ. 4 వేల కోట్లు కాదు కేవలం రెండు విడతలు మాత్రమే వైఎస్సార్సీపీ ప్రభుత్వం పెండింగ్ లో పెట్టిందన్న బొత్స, కూటమి ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోగా నిధులివ్వకుండా రాష్ట్రంలో విద్యావ్యవస్థను దారుణంగా దెబ్బతీశారని ఆరోపించారు. నిరసనగా మాత్రమే సభ నుంచి వాకౌట్ చేస్తున్నట్లు ప్రకటించి వైఎస్సార్సీపీ సభ్యులు బయటకు వెళ్లిపోయారు. ఫీజు రీఎంబర్స్ మెంట్ బకాయిలపై చర్చకు వచ్చేందుకు భయపడి వైఎస్సార్సీపీ సభ్యులు వాకౌట్ చేస్తున్నారని మంత్రి లోకేశ్ మండిపడ్డారు. సోషల్ మీడియా



దుష్ప్రభావాలపై చర్చ: 16 ఏళ్లలోపు పిల్లలను సోషల్ మీడియాకు దూరంగా ఉంచేలా నియంత్రణా చట్టం తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని హోంమంత్రి అనిత చెప్పారు. సోషల్ మీడియా దుష్ప్రభావాలపై జనసేన ఎమ్మెల్సీ నాగబాబు శాసనమండలిలో ఆవేదన వెలిబుచ్చారు. నాగబాబు అభిప్రాయంతో ఏకీభవించిన హోంమంత్రి పిల్లలకు అవగాహన కల్పించడంతోపాటు చట్టం తీసుకురావడంపై మంత్రివర్గ ఉపసంఘం చర్చిస్తోందని తెలిపారు. సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు: రాష్ట్రంలో గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలన్నింటినీ పరిష్కరిస్తున్నట్లు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. 2025-26 ఏడాదిలో రాష్ట్ర ప్రభుత్వం రూ. 1768 కోట్లు మంజూరు చేసి గిరిజన సంక్షేమ హాస్టళ్లను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలపై శాసన మండలిలో ప్రశ్నోత్తరాల్లో భాగంగా ఎమ్మెల్సీల ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 757 గిరిజన సంక్షేమ హాస్టళ్లలో 1,78,687 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారన్న మంత్రి, మెగా డీఎస్సీతో గిరిజన సంక్షేమ పాఠశాలల్లో 2 వేల మంది టీచర్లనునియమించినట్లు పేర్కొన్నారు. ఎక్కడా టీచర్ల కొరత లేదన్నారు. పాఠశాలల్లో మౌలిక వసతులు, సహా విద్యార్థులకు సమస్యల్లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రూ. 60 కోట్లు మంజూరు చేసి టాయిలెట్లు, ఆర్వోప్లాంట్లు ఏర్పాటు చేశామన్నారు. పోషకాహారం ఇచ్చేందుకు ప్రత్యేకంగా మెను ఇచ్చామని దాని ప్రకారం ఆహారం ఇవ్వకపోతే వార్డెన్ ను సస్పెండ్ చేస్తామని మంత్రి స్పష్టం చేశారు.

## తెలంగాణ మున్సిపల్ ఎన్నికలు - 64 స్థానాల్లో కాంగ్రెస్ గెలుపు

### మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ : నేరేడుచర్ల, హుజూర్‌నగర్, హాలియా, కోదాడ, సూర్యాపేట, నందికొండ, చండూరు, చిట్యాల, భూత్పురు, ధర్మపురి, భీమ్ గల్, బిచ్కుంద, బాన్సువాడ, ఎల్లారెడ్డి, చొప్పదండి, సుల్తానాబాద్, చెన్నూరు, మంథని, హుస్నాబాద్, మరిపెడ, డోర్నకల్, నారాయణఖేడ్, సంగారెడ్డి, ఆందోలు-జోగిపేట, సదాశివపేట, రామాయంపేట, హుజూరాబాద్, కొల్లాపూర్, మద్దూరు, పెబ్బేరు, స్టేషన్ ఘన్ పూర్, మధిర, అశ్వారావు పేట, ఇల్లెందు, ములుగు, ఆత్మకూరు, కల్వకుర్తి, వైరా, కల్లూరు, పరకాల, సత్తుపల్లి, ఆలేరు, యాదగిరి గుట్ట, నాగర్ కర్నూలు, మిర్యాలగూడ, మక్తల్, కోస్గి, ఆర్మూర్, పెద్దపల్లి, చేవెళ్ల, శంకర్ పల్లి, షాద్ నగర్, కొడంగల్, కొత్తకోట, మోత్కురు, ఏదులాపురం, లక్షెట్టిపేట, చౌటుప్పల్, భువనగిరి, నిర్మల్, నర్సంపేట, భూపాలపల్లి, కోరుట్ల, తాండూరు. బీఆర్ఎస్ : గడ్డిపోతారం, గుమ్మడిదల, అయిజ, ఇబ్రహీంపట్నం, తొర్రూర్, చేర్యాల, తిరుమలగిరి, ఆమన్‌గల్, మూడు చింతలపల్లి, సిరిసిల్ల, తూప్రాన్, దుబ్బాక, గజ్వేల్.

బీజేపీ : మున్సిపాలిటీ ఖాతా తెరవలేదు, వార్డులు మాత్రమే గెలిచారు. ఫార్వర్డ్ బ్లాక్ : జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి ఫార్వర్డ్ బ్లాక్(సింహం గుర్తు) కైవసం చేసుకుంది. మొత్తం 10 వార్డుల్లో ఎనిమిది చోట్ల ఫార్వర్డ్ బ్లాక్ తరపున బరిలోకి దిగిన అభ్యర్థులు జయకేతనం ఎగురవేశారు. మిగతా రెండు స్థానాల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కో స్థానాన్ని గెలుచుకున్నాయి. మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ 24, 26 వార్డుల నుంచి పోటీ చేసిన భార్యాభర్తలైన కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు. ఖమ్మంలో టీడీపీ అభ్యర్థి గెలుపు : ఖమ్మం జిల్లా మధిర మున్సిపాలిటీలోని 10వ వార్డులో టీడీపీ అభ్యర్థి బోడేపూడి రేవతి జయకేతనం ఎగురవేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి పెదపూడి సుధాకర్‌పై ఆమె విజయం సాధించారు. సంగారెడ్డి జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ 24, 26 వార్డుల నుంచి పోటీ చేసిన భార్యాభర్తలైన కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు. వడ్డేపల్లి మున్సిపాలిటీ ఫార్వర్డ్ బ్లాక్ కైవసం : జోగులాంబ గద్వాల జిల్లా



వడ్డేపల్లి మున్సిపాలిటీని ఫార్వర్డ్ బ్లాక్(సింహం గుర్తు) కైవసం చేసుకుంది. మొత్తం 10 వార్డుల్లో ఎనిమిది చోట్ల ఫార్వర్డ్ బ్లాక్ తరపున బరిలోకి దిగిన అభ్యర్థులు జయకేతనం ఎగురవేశారు. మిగతా రెండు స్థానాల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కో స్థానాన్ని గెలుచుకున్నాయి. ఆసక్తికర ఫలితాలు : నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీలోని ఒకటో వార్డులో ఊహించని విధంగా ట్రాన్‌జెండర్ గెలుపొందారు. స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగిన నాగిళ్ల కావేరి సుధాకర్ 102 ఓట్ల మెజార్టీతో విజయఢంకా మోగించారు. సంగారెడ్డి జిల్లాలోని రామాయంపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీచేసిన భార్యభర్తలు 24, 26 వార్డుల నుంచి విజయం సాధించారు.చాలా మున్సిపాలిటీల్లో హంగ్ : మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్రలో ఏ పార్టీకి మ్యాజిక్ ఫిగర్ రాలేదు. దేవరకద్రలో 12 వార్డులు ఉండగా కాంగ్రెస్ 6, బీఆర్ఎస్ 4, బీజేపీ 1, ఇతరులు 1 గెలుచుకున్నారు. మహబూబాబాద్ జిల్లా కెసముద్రం మున్సిపాలిటీలో ఏ పార్టీ ఆధిక్యం కనబర్చలేదు. 16 వార్డుల్లో కాంగ్రెస్ 8, బీఆర్ఎస్ 8 గెలుచుకున్నాయి. సంగారెడ్డి జిల్లా కోహీర్ మున్సిపాలిటీలో మొత్తం 16 వార్డులకు గాను కాంగ్రెస్ 8, బీఆర్ఎస్ 5 చోట్ల విజయం సాధించాయి. బీజేపీ, ఎంఐఎం, స్వతంత్ర అభ్యర్థి ఒక్కో చోట గెలిచారు. క్యాతనపల్లిలోనూ అదే పరిస్థితి : మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీలో మ్యాజిక్ ఫిగర్ ఏ పార్టీకి దక్కలేదు. క్యాతనపల్లిలో 22 వార్డులు ఉండగా కాంగ్రెస్ 7, బీఆర్ఎస్ 10, బీజేపీ 1, ఇతరులు 4 గెలుచుకున్నారు. వనపర్తి జిల్లా అమరచింతల మున్సిపాలిటీలోనూ మ్యాజిక్ ఫిగర్‌ను ఏ పార్టీ దాటలేదు. 10 వార్డుల్లో కాంగ్రెస్ 3, బీఆర్ఎస్ 3, బీజేపీ 3, ఇతరులు 1 చోట విజయం సాధించారు. ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో హంగ్ ఏర్పడింది. 20 వార్డుల్లో బీఆర్ఎస్ 9, కాంగ్రెస్ 7, ఇతరులు 4 చోట్ల గెలుపొందారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీలో హంగ్ ఏర్పడింది. 16 వార్డుల్లో కాంగ్రెస్ 8, బీఆర్ఎస్ 8 స్థానాలు దక్కించుకున్నాయి.

## దేవరకద్ర మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అవా..




**విజేతా దేవరకద్ర :** దేవరకద్ర నియోజకవర్గంలోని దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ అవ మున్సిపాలిటీలోని 12 వార్డులకు గాను ఆరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపు టిఆర్ఎస్ నాలుగు అభ్యర్థుల గెలుపు , బిజెపి ఒక్క అభ్యర్థి గెలుపు, స్వతంత్ర అభ్యర్థిగా ఒక్కరు గెలిచారు. దీంతో కాంగ్రెస్ పార్టీ ఆరో అభ్యర్థులు గెలుపొందారు. ఒకటో వార్డు టిఆర్ఎస్ అభ్యర్థి ఎన్ మాధవి , రెండో వార్డు కాంగ్రెస్ అభ్యర్థి పెద్ద భీమయ్య, కాంగ్రెస్ అభ్యర్థి మూడో వార్డు దమయంతి గోవర్ధన్, నాలుగో వార్డ్ బిజెపి పార్టీ అభ్యర్థి పిట్టల ఉమారాజు , ఐదో వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దొబ్బలి అంజలి, ఆరో వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గోపి మాధవి, ఏడో వాడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీరప్ప, ఎనిమిదో వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జోగి గోవిందు, తొమ్మిదో వార్డ్ టిఆర్ఎస్ అభ్యర్థి పాండు, పదో వాడు స్వతంత్ర అభ్యర్థి కే అరుణ, 11వ వార్డు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వడ్డే రాధ, 12వ వార్డు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి యుగంధర్ రెడ్డి. అభ్యర్థులు గెలిచారు. దీంతో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది.. ఈనెల 16వ తేదీన చైర్మన్ పదవిని ఎన్నుకుంటారు.

## కాకతీయ మోడల్ హై స్కూల్ లో స్వపరిపాలన దినోత్సవం..




**విజేతా దేవరకద్ర :** మండల పరిధిలోని చౌదర్పల్లి సమీపం దగ్గర ఉన్న ఉన్న కాకతీయ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎమ్మెల్యే పాత్రలో కె రాం చరణ్, డీఈవో గా నిఖిత, కరెస్పాండంట్స్ గా గంగోత్రి , అనిల్ , ప్రిన్సిపాల్ గా స్నేహలత, కౌసల్య, వైస్ ప్రిన్సిపల్ వైష్ణవి, శ్రావ్యలు, ఇంకొందరు విద్యార్థులు ఉపాధ్యాయులుగా, పీఈటీలుగా, వార్డెన్లుగా మారిన సందర్భంగా కాకతీయ పాఠశాలలో పండగ వాతావరణం ఏర్పడింది. శుక్రవారం పాఠశాల ప్రాంగణంలో ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులతో పాటు మరికొందరు విద్యార్థులతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలు తిలకించేందుకు వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రుల ఆనందానికి ఆకాశమే హద్దయ్యింది. పాఠశాల ప్రిన్సిపాల్ ఎలియాస్ కోలా విద్యార్థులందరూ ఉపాధ్యాయులు చెప్పే విషయాలను శ్రద్ధగా వింటూ మంచి పౌరులుగా ఎదగాలని ఆశించారు. ఈ సందర్భంగా కాకతీయ కరస్పాండెంట్ గౌని రాయిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించే గురువులు విద్యార్థుల పాలిట కల్పతరువులని, విద్యార్థులందరూ తమ జీవిత లక్ష్యాలను నిర్ణయించుకుని, సన్మార్గంలో ముందుకు సాగుతూ ఆశయాలను నెరవేర్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## గెలుపొందిన కౌన్సిలర్లను అభినందించిన ఎమ్మెల్యే..




**విజేత దేవరకద్ర :** దేవరకద్ర మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన ఆరు మంది కాంగ్రెస్ కౌన్సిలర్ ల ను శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కౌంటింగ్ కేంద్రాల వద్ద అభినందించారు. అలాగే పదవ వార్డు నుంచి ఇండిపెండెంట్గా పోటీ చేసిన అరుణ చంద్రమౌళి, కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో దేవరకద్ర భూత్పూర్ కొత్తకోట మూడు మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం జరిగిందని స్థానిక ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే వెంబడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చింతలపల్లి గ్రామ అభివృద్ధిలో భాగంగా చేతి పంపు రిపేర్ చేయిస్తున్న సర్పంచ్ కుమ్మరి నరేష్

అభినందిస్తున్న గ్రామస్తులు



**విజేత: జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని చింతలపల్లి గ్రామ సర్పంచ్ కుమ్మరి నరేష్ గ్రామ అభివృద్ధి లో భాగంగా వేసవికాలం దృష్ట్యా చింతలపల్లి గ్రామ ప్రజలకు ఎలాంటి మంచినీటి సమస్యలు తలెత్తకుండా..గ్రామంలోని చేతి పంపులను రిపేర్ చేయిస్తున్నాడు. దీంతో గ్రామ ప్రజలు సర్పంచ్ కుమ్మరి నరేష్ తీసుకుంటున్న చర్యల పట్ల అభినందనలు వ్యక్తం చేస్తున్నారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్న చింతలపల్లి గ్రామ సర్పంచ్ కుమ్మరి నరేష్ సేవలను అధికారులు కొనియాడుతున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మంద కార్తీక్ తదితరులున్నారు.

## సీఎం కప్ జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభ చాటిన రాఘవి రాష్ట్రస్థాయికి ఎంపిక




**విజేత మెదక్ జిల్లా ప్రతినిధి:** సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడా పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రగతి ధర్మారం విద్యార్థిని చిలివేరి రాఘవి ఎంపికైంది. ప్రస్తుతం ఆమె 9వ తరగతి చదువుతోంది. సీఎం కప్ పోటీలలో భాగంగా ముందుగా మండల స్థాయి, అనంతరం ఎమ్మెల్యే నియోజకవర్గ స్థాయిలో జరిగిన పోటీలలో రాఘవి విశేష ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి చేరుకుంది. జిల్లా స్థాయి పోటీలలో నాలుగు మంది విద్యార్థినిలతో కూడిన జట్టు విజయం కోసం కృషి చేసింది. ఆ నలుగురిలో నుండి రాఘవి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల పాఠశాల పీడీ కే. కిరణ్, ఉపాధ్యాయ బృందం, ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర శర్మ ఆనందం వ్యక్తం చేశారు. రాఘవి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం ఇది మూడవసారి కావడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయిలో పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆశీర్వదించారు. సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలు ఈనెల 20 నుండి 23 వరకు నారాయణపేట జిల్లాలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

# ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో బిఆర్ఎస్ ఎగిరిన జండా





క్యాంపుకు తరలి వెళ్లిన గెలుపొందిన బిఆర్ఎస్ నాయకులు.

మున్సిపాలిటీలో అధికార పార్టీ కాంగ్రెస్ వినకంజ.

**విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఎన్నికల పోటీలో శుక్రవారం శ్రీఇందు కళాశాలలో ఏర్పాటుచేసిన కౌంటింగ్ సెంటర్ వద్ద ఉదయం 8 గంటల నుండి అధికారులు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించారు. మొత్తం 24 వార్డులకు ప్రధానంగా కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, జనసేన పార్టీల తో పాటు స్వతంత్ర అభ్యర్థులు బరిలో దిగగా చైర్మన్ పదవిని బిఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకునే దిశగా 13 స్థానాలను గెలిచింది. కాంగ్రెస్ పార్టీ 8 స్థానాలు గెలవగా, బిజెపి 2 స్థానాలు, స్వతంత్ర అభ్యర్థి ఒక స్థానంలో గెలుపొందారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ అభ్యర్థులకు వచ్చిన ఓట్లు, విజేత పేర్లు ఈ విధంగా ఉన్నాయి.

**1వ వార్డు విజేత ముత్యాల శ్యామల బీజేపీ.**

చింతం రాధమ్మ 285 ఓట్లు (కాంగ్రెస్), తాళ్ళ చంద్రకళ 133 ఓట్లు (బిఆర్ఎస్), ముత్యాల శ్యామల 302 ఓట్లు (బీజేపీ), జమాల్పూర్ స్వాతి 17 ఓట్లు (స్వతంత్ర), దేవరశెట్టి అండాలు 03 ఓట్లు (స్వతంత్ర).

**2 వ వార్డు విజేత భాను బాబు నీళ్ల కాంగ్రెస్.**

యస్ డి ఇదాయత్ ఆలీ 373 ఓట్లు (బిఆర్ఎస్), పుట్ట జగదీష్ 17 ఓట్లు (బీజేపీ), భాను బాబు నీళ్ల 456 ఓట్లు (కాంగ్రెస్), మహమ్మద్ ఆదమ్ అలీ 0 ఓట్లు (స్వతంత్ర). 3వ వార్డు. విజేత దాసరి మురళి కృష్ణ స్వతంత్ర, కందుల విజయ్ కుమార్ 09 ఓట్లు (బీజేపీ), తాళ్ల వెంకటేష్ 134 ఓట్లు (బిఆర్ఎస్), బర్తాకి జగన్నాదం 336 ఓట్లు (కాంగ్రెస్), దాసరి మురళి కృష్ణ 422 ఓట్లు (స్వతంత్ర). 4వ వార్డు విజేత కొంద్రు ప్రవీణ్ కుమార్ బిఆర్ఎస్. కొంద్రు ప్రవీణ్ కుమార్ 392 ఓట్లు (బిఆర్ఎస్), చెరుకూరి కరుణాకర్ 13 ఓట్లు (బీఎస్పీ), నౌసు దాసు 24 ఓట్లు (బీజేపీ), యాచారం శ్రీకాంత్ 379 ఓట్లు (కాంగ్రెస్). 5వ వార్డు విజేత జెర్కోని మమత రాజు బిఆర్ఎస్. చెరుకూరి మనీష 19 ఓట్లు (బీజేపీ), జెర్కోని మమత రాజు 406 ఓట్లు (బిఆర్ఎస్), పెద్దగారి మణి కీర్తి 350 ఓట్లు (కాంగ్రెస్). 6వ వార్డు విజేత మెహమ్మద్ అమీనా భేగం కాంగ్రెస్. మెహమ్మద్ అమీనా భేగం 564 ఓట్లు (కాంగ్రెస్), మైలారం జయమ్మ 14 ఓట్లు (బీజేపీ), శెట్టి సుభాషిణి 299 ఓట్లు (బిఆర్ఎస్), అఫ్రీన్ సుల్తానా 299 ఓట్లు (స్వతంత్ర), జలమోని మాధవి 90 ఓట్లు (స్వతంత్ర). 7వ వార్డు విజేత టేకుల సుదర్శన్ రెడ్డి బిఆర్ఎస్. ఆకుల సంతోష్ కుమార్ 06 ఓట్లు (బీజేపీ), టేకుల కమలాకర్ రెడ్డి 492 ఓట్లు (కాంగ్రెస్), టేకుల సుదర్శన్ రెడ్డి 494 ఓట్లు (బిఆర్ఎస్). 8వ వార్డు విజేత వర్త్య రాందాస్ కాంగ్రెస్.రమావత్ నర్సింహ్మా 283 ఓట్లు (బిఆర్ఎస్), రమావత్ బాలకృష్ణ 39 ఓట్లు (బీజేపీ), వర్త్య రాందాస్ 500 ఓట్లు (కాంగ్రెస్), 9వ వార్డు విజేత దారు రాఘవేందర్ రావు కాంగ్రెస్. అరవింద్ కర్నె 12 ఓట్లు (బిఆర్ఎస్), జక్క రవీందర్ రెడ్డి 478 ఓట్లు (బీజేపీ), దారు రాఘవేందర్ రావు 489 ఓట్లు (కాంగ్రెస్), 10వ వార్డు విజేత దొంతరమోని భార్గవి కాంగ్రెస్. దొంతరమోని భార్గవి 722 ఓట్లు (కాంగ్రెస్), భాగ్యలక్ష్మి కాకి 393 ఓట్లు (బీజేపీ), 11 వార్డు విజేత కోంద్రు శ్రీలత బిఆర్ఎస్. ఆముదాల కళావతి 201 ఓట్లు (కాంగ్రెస్), కొంద్రు మనీల 30 ఓట్లు (బీజేపీ), కోంద్రు శ్రీలత 484 ఓట్లు (బిఆర్ఎస్). 12వ వార్డు విజేత కొండిగారి త్రిలోక్ కుమార్ బిఆర్ఎస్. అర్పుల చంద్రయ్య 216 ఓట్లు (కాంగ్రెస్), కొండిగారి త్రిలోక్ కుమార్ 316 ఓట్లు (బిఆర్ఎస్), బోడ సమేల్ 99 ఓట్లు సిపిఎం,

**మాచర్ల అమరేందర్ 14 (స్వతంత్ర).**

13వ వార్డు విజేత ఇందూరి శ్రీనివాస్ కాంగ్రెస్. ఆకుల సురేష్ 239ఓట్లు (బిఆర్ఎస్), ఆడెపు రాఘవేంద్ర స్వామి 71ఓట్లు (బీజేపీ), ఇందూరి శ్రీనివాస్ 510ఓట్లు (కాంగ్రెస్), 14వ వార్డు విజేత ఎదుల్ల విజయలక్ష్మి కాంగ్రెస్. ఎదుల్ల విజయలక్ష్మి 394 ఓట్లు (కాంగ్రెస్), ప్యాపలి ప్రశాంతి 58 ఓట్లు (బీజేపీ), మొద్దు శ్రావని 282 ఓట్లు (బిఆర్ఎస్), మొద్దు సుష్మ రెడ్డి 369 ఓట్లు (స్వతంత్ర), 15 వ వార్డు విజేత క్యామ శంకర్ బిఆర్ఎస్. క్యామ శంకర్ 557 ఓట్లు (బిఆర్ఎస్), గొట్టం శ్రీశైలం 17 ఓట్లు (బీజేపీ), తాళ్ళ శ్రీశైలం గౌడ్ 455 ఓట్లు (కాంగ్రెస్). 16వ వార్డు విజేత అలువాల జ్యోతి బిఆర్ఎస్, అలువాల జ్యోతి 694 ఓట్లు (బిఆర్ఎస్), ఈర్లపల్లి సునిత 346 ఓట్లు (కాంగ్రెస్). 17 వ వార్డు విజేత మడుపు లక్ష్మమ్మ బిఆర్ఎస్. బస్వాపురం సుమలత 05 ఓట్లు (స్వతంత్ర), మడుపు లక్ష్మమ్మ 275 ఓట్లు (బిఆర్ఎస్), ముత్యాల జ్యోతి 200 ఓట్లు (కాంగ్రెస్), ముత్యాల శ్రీలత 203 ఓట్లు (బీజేపీ), జక్క ప్రమీల 96 ఓట్లు (స్వతంత్ర). 18 వార్డు విజేత సిద్దం భాను ప్రియ బీజేపీ. పండుగ సులోచన 126 ఓట్లు (బిఆర్ఎస్), బర్ల మంగ 122 ఓట్లు (కాంగ్రెస్), మడుపు శ్రీదేవి 11 ఓట్లు (స్వతంత్ర), సిద్దం భాను ప్రియ 308 ఓట్లు (బీజేపీ). 19 వ వార్డు విజేత ఆకుల యాదగిరి బిఆర్ఎస్, ఆకుల యాదగిరి 430 ఓట్లు (బిఆర్ఎస్), ఆకుల సాయి రాం 65 ఓట్లు (బీజేపీ), కొంద్రు రఘుపతి 01 ఓట్లు (బీఎస్పీ), మొహ్మద్ పెరోజ్ 424ఓట్లు (కాంగ్రెస్).

**20వ వార్డు విజేత జయ మంద బిఆర్ఎస్.**

జయ మంద 504 ఓట్లు (బిఆర్ఎస్), పంది భాను ప్రియ 409ఓట్లు (కాంగ్రెస్), మాచర్ల ఇంద్రజ 04 ఓట్లు (స్వతంత్ర), 21 వ వార్డు విజేత చిలుకల బుగ్గరాములు బిఆర్ఎస్. ఈగల రాములు 187 ఓట్లు (కాంగ్రెస్), కప్పాటి సంతోష్ కుమార్ 140 ఓట్లు (స్వతంత్ర), కొప్పు సతీష్ 21 ఓట్లు (బీజేపీ), చిలుకల బుగ్గరాములు 311 ఓట్లు (బిఆర్ఎస్),

**22 వ వార్డు విజేత కప్పరి స్రవంతి కాంగ్రెస్.**

కప్పరి స్రవంతి 337 ఓట్లు (కాంగ్రెస్), నౌసు భాగ్యలక్ష్మి 10 ఓట్లు (బీజేపీ), వింజమూరి శిరీష 291 ఓట్లు (బిఆర్ఎస్),

23వ వార్డు విజేత నీలం స్వేత బిఆర్ఎస్. గన్నోజు అంబికా 13 ఓట్లు (బీజేపీ), చెనమోని చంద్రకళ 358 ఓట్లు(కాంగ్రెస్), నీలం స్వేత 370 ఓట్లు (బిఆర్ఎస్). 24 వ వార్డు విజేత గూడూరు గిరీష్ బిఆర్ఎస్. గూడూరు గిరీష్ 379 ఓట్లు (బిఆర్ఎస్), పబ్బె శ్రీనివాస్ 303 ఓట్లు (కాంగ్రెస్). 7వ వార్డులో 2 ఓట్ల మెజారిటీతో టేకుల సుదర్శన్ రెడ్డి టేకుల కమలాకర్ పై గెలుపొందారు, 23వ వార్డులో కాంగ్రెస్ పై టిఆర్ఎస్ అభ్యర్థి 12 ఓట్లతో గెలుపు, 9వ వార్డులో బిజెపి అభ్యర్థి పై కాంగ్రెస్ అభ్యర్థి 11 ఓట్ల మెజారిటీతో గెలుపు, 1వ వార్డులో కాంగ్రెస్ పార్టీపై బిజెపి అభ్యర్థి 17 ఓట్లతో విజయం, 4వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిపై 13 ఓట్ల మెజారిటీతో టిఆర్ఎస్ పార్టీ విజయం సాధించారు. ఫలితాల అనంతరం టిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను క్యాంపుకు తరలించడం జరిగింది. గెలుపొందిన అభ్యర్థులు బాణాసంచాలు కాల్చిస్తూ సంబరాలు చేసుకుంటున్నారు.

## శివమాల దీక్ష పూర్తి శ్రీశైలం యాత్రకు బయలుదేరిన భక్తులు

దీన్ దయాల్ నగర్‌లో ఘనంగా అన్నప్రసాద కార్యక్రమం



**విజేత, హైదరాబాద్ బ్యూరో:** దీన్ దయాల్ నగర్ కాలనీ పంచముఖి హనుమాన్ దేవస్థానం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు విజయభాస్కర్ రెడ్డి, కార్యదర్శి హరి ప్రసాద్ నాయుడు ఆధ్వర్యంలో శివమాల ధరించిన భక్తులు 41 రోజుల దీక్షను పూర్తి చేసుకున్నారు. గురుస్వాములు 24 నెంబర్స్ శ్రీను నాయక్, బాలు నాయక్ నేతృత్వంలో భక్తులు శివమాల ధరించి దీక్షాచరణ పూర్తిచేసి, ఇరుముడి కట్టుకొని శ్రీశైలం కు బయలుదేరారు. ఈ సందర్భంగా తూము ఎల్లారావు ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండి రమేష్ హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, పుష్ప రెడ్డి, సాయి తులసి, శివ చౌదరి, తూము వినయ్, రజనీకాంత్, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## గన్‌బజార్ ప్రభుత్వ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో క్రీడా సంబరాలు



**విజేత, హైదరాబాద్ బ్యూరో :** రసూల్‌పురా వార్డు-2లోని గన్‌బజార్ ప్రభుత్వ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో శుక్రవారం క్రీడా పోటీలు ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థుల శారీరక దారుఢ్యాన్ని పెంపొందించేందుకు రన్నింగ్, స్కిప్పింగ్, వాలీబాల్, బాస్కెట్‌బాల్ టోర్నమెంట్‌లను ఏర్పాటు చేశారు. ఈ క్రీడా కార్యక్రమాన్ని స్పోర్ట్స్ కోచ్ ఫౌండేషన్ చైర్మన్ సాయిబాబా సహకారంతో ఘనంగా నిర్వహించారు. పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేయడంతో పాటు, పాఠశాల పిల్లలకు క్రీడా సామగ్రిని బహూకరించారు. ఈ కార్యక్రమానికి బోయినపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టి.ఎన్. శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేసి, విద్యార్థులు క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రఘునాథ్, ప్రిన్సిపల్ గణేష్ , స్ఫూర్తి స్కూల్ ప్రిన్సిపల్, పీఈటీలు,టీఆర్ఎస్ పార్టీ మైనారిటీ నాయకులు వహాబ్ భాయ్, అమీర్ భాయ్, సజీద్, నర్సింహ, ప్రవీణ్, అంతర్జాతీయ క్రీడాకారుడు భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్ మున్సిపల్ విజేతలు వీరే



**విజేత, నర్సాపూర్ ప్రతినిధి:** నర్సాపూర్ మున్సిపల్ ఎన్నికల పోరులో నిలబడ్డ అభ్యర్థుల భవితవ్యం శుక్రవారం తేలిపోయింది. పట్టణంలోని బీవీ ఆర్ ఐ టి కళాశాలలో ఉదయం 8 గంటల నుండి ఓట్ల లెక్కింపు ప్రారంభమై మధ్యాహ్నం వరకు ఫలితాలు వెలువడ్డాయి. మొత్తం 15 వార్డులకు గాను 1 వార్డు నర్సమ్మ ( కాంగ్రెస్), 2 వార్డు సుధీర్ గౌడ్ ( కాంగ్రెస్), 3 వార్డు అఫ్రిన్ బేగం( కాంగ్రెస్), 4 వార్డు రాజమణిమురళియాదవ్( బిజెపి),5 వార్డు రాజు యాదవ్ ( కాంగ్రెస్), 6 వార్డు... ఇలియాస్ ( కాంగ్రెస్ ), 7 వార్డు మొయిజ్ ( బిఆర్ఎస్ ),8 వార్డు చింతకుంట శ్రీకాంత్ ( బిజెపి), 9 వార్డు సునీత బాల్ రెడ్డి ( బిఆర్ఎస్),10 వ వార్డు కండెల రాజు ( బిఆర్ఎస్), 11 వ వార్డు మన్నే నిరంజన్ దాస్ (బిజెపి), 12 వ వార్డు సమీనా బేగం( బిఆర్ఎస్), 13వవార్డు బుచ్చేష్ యాదవ్ ( బిజెపి ),14 వ వార్డు సరళ ఆంజనేయులు గౌడ్ ( కాంగ్రెస్), 15 వ వార్డు... పంబల్ల లలిత బిక్షపతిలు విజేతలుగా నిలిచారు. 15వ వార్డుకు కాంగ్రెస్, బిఆర్ఎస్ ఓట్లు సరిసగం పోలవగా బిఆర్ఎస్ అభ్యర్థి పంబల్ల లలితాబిక్షపతి టాస్ పై గెలిచారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్ , టీఆర్ఎస్, బిజెపిలు హోరాహోరీగా కష్టపడగా తమ స్థానాలను నిలుపుకుని అధికార కాంగ్రెస్ పార్టీ కి బిఆర్ఎస్, బిజెపి, జనసేన పార్టీలు సైతం గట్టి పోటీని ఇచ్చాయని చెప్పొచ్చు. అయినా కాంగ్రెస్ బిఆర్ఎస్ కంటే ఒక్క స్థానంతో ముందంజలో ఉండగా బిఆర్ఎస్ పార్టీ గట్టి పోటీ ఇచ్చి రెండో స్థానంలో నిలిచింది. ఎన్నడూ లేని విధంగా బిజెపి పార్టీ కూడా గట్టి పోటీ ఇచ్చి ఈ ఎన్నికల్లో తన ఉనికిని చాటుకుంది. ఇదిలా ఉండగా మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థుల అనుచరులు తమ అభ్యర్థి గెలుపొందాడని తెలవగానే పట్టణంలో పెద్ద ఎత్తున బాణాసంచా కాలుస్తూ స్వీట్లు పంచుతూ నానా హంగామా చేశారు. దీంతో పట్టణంలో మొత్తం పండగ వాతావరణం నెలకొంది.

## అభివృద్ధికి పాటు పడతా

15వ వార్డు కౌన్సిలర్ పంబల్ల లలితా బిక్షపతి



**విజేత, నర్సాపూర్ ప్రతినిధి :** తనపై నమ్మకం ఉంచి నన్ను గెలిపించిన 15 వార్డు ప్రజలకు ఎప్పుడు రుణపడి ఉంటానని అంతేకాకుండా 15వ వార్డులో ఎలాంటి సమస్యలు ఉన్న సత్వరమే పరిష్కరించి 15వ వార్డును నర్సాపూర్ పట్టణంలోనే ఉత్తమ వార్డుగా నిలుపుతానని కౌన్సిలర్ పంబల్ల లలితా బిక్షపతి అన్నారు. తనకు ఓట్లు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## బిఆర్ఎస్ పార్టీకి స్వతంత్ర అభ్యర్థి దాసరి మురళి కృష్ణ మద్దతు



**విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో 3వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థి ఇండిపెండెంట్ గా నిలబడి గెలుపొందిన అభ్యర్థి బిఆర్ఎస్ పార్టీకి మద్దతు పలికారు. శుక్రవారం ఎన్నికల ఫలితాలు వెలవడిన తర్వాత ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ బీఆర్ఎస్ కౌన్సిలర్ ల క్యాంపులో ఇండిపెండెంట్ (స్వతంత్ర) కౌన్సిలర్ దాసరి మురళి కృష్ణ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సమక్షంలో చేరారు.

## ఇంగ్లీష్ ఈజ్ ఆన్ ఇంటర్నేషనల్ లాంగ్వేజ్

డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి



**విజేత చొప్పదండి :** చొప్పదండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో శుక్రవారం జాతీయ ఆంగ్లభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి మాట్లాడుతూ ఆంగ్ల భాష అంతర్జాతీయ భాషగా పరిగణించబడుతున్నందున విద్యార్థులందరూ ఆంగ్ల భాష పై పట్టు సాధించాలని తద్వారా ప్రపంచంతో కమ్యూనికేట్ చేయవచ్చన్నారు.భాషను భయంగా కాకుండా భవిష్యత్తుగా చూడాలనీ, విద్యార్థులు ఇంగ్లీష్ నేర్చుకొని ప్రపంచ వేదికలపై మేరవాలన్నారు.విద్య ఉపాధి శాస్త్ర సాంకేతిక అంతర్జాతీయ సంబంధాలలో ఆంగ్ల భాష సేతువుగా నిలుస్తుందనీ,ఉన్నత విద్య ముఖ్యంగా సైన్స్, టెక్నాలజీ,మెడిసిన్, ఇంజినీరింగ్ వంటి రంగాల్లో ఎక్కువ పాఠ్యాంశాలు ఇంగ్లీషులోనే లభిస్తాయని, యూనివర్సిటీ ఆఫ్ ఆక్స్ఫర్డ్ హార్వార్డ్ యూనివర్సిటీ వంటి ప్రపంచ ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలలో బోధన ప్రధానంగా ఇంగ్లీషులోనే జరుగుతుందన్నారు.ఈ రోజుల్లో మంచి ఉద్యోగం పొందాలంటే ముఖ్యంగా ఐటీ,కార్పొరేట్, బ్యాంకింగ్,ఎయిర్‌లైన్స్ వంటి రంగాల్లో ఇంగ్లీష్ మాట్లాడే సామర్థ్యం ఒక అదనపు అర్హతగా ఉపయోగపడుతుందన్నారు.ఇంగ్లీషు భాష మన మాతృభాషకు ప్రత్యామ్నాయం కాదని అది మనకు అదనపు శక్తనీ,మాతృభాష మనకు మూలం అయితే,ఇంగ్లీషు మనకు ప్రపంచానికి వెళ్లే మార్గమన్నారు. కాబట్టి విద్యార్థులు ఇంగ్లీషును భయపడకుండా,ప్రేమతో నేర్చుకుంటే భవిష్యత్తు అవకాశాలు మరింత విస్తరిస్తాయన్నారు. కార్యక్రమంలో ఇంగ్లీష్ ఉపాధ్యాయులు సుధారాణి శారద ఆంగ్ల భాషలో పలు నాటికలను విద్యార్థులచే ప్రదర్శింపజేశారు.

## ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




**విజేత మెదక్ జిల్లా ప్రతినిధి :** మెదక్ జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల పరిధిలో జరిగిన మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మెదక్, నర్సాపూర్, రామాయంపేట, తూప్రాన్ మున్సిపాలిటీల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతిభద్రతలకు ఎటువంటి భంగం కలగకుండా కౌంటింగ్ ప్రక్రియ విజయవంతంగా నిర్వహించామని ఆయన పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను కలెక్టరేట్‌లోని కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి ఎన్నికల పరిశీలకులు రవి కిరణ్, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీవో రమాదేవి, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, డీఎస్పీ ప్రసన్న కుమార్ ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు.

# చేవెళ్ల మున్సిఫోల్ ఎన్నికల్లో లో కాంగ్రెస్ హవా

11 స్థానాలను గెలుచుకుని

చైర్మన్ పీఠం కైవసం చేసుకుంది.







**విజేత, చేవెళ్ల :** చేవెళ్ల మున్సిపాలిటీలో 18 వార్డులకు నిర్వహించిన ఓట్ల లెక్కింపు ఫలితాలలో కాంగ్రెస్ 11స్థానాలు గెలుపొందగా, బిఆరెస్ 4 స్థానాలు, బీజేపీ 3 స్థానాలలో గెలుపును సొంతం చేసుకున్నాయి. దీంతో మెజారిటీ స్థానాలను గెలుచుకున్న కాంగ్రెస్, చైర్మన్ పీఠం తన ఖాతాలో వేసుకుంది. గెలిచిన అభ్యర్థులకు ఎన్నికల అధికారి ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.

**చేవెళ్ల మున్సిపల్ ఛైర్ పర్సన్ దేవర సమతా వెంకట్ రెడ్డి**

చేవెళ్ల మున్సిపాలిటీ ఎన్నికల్లో హోరహోరిగా సాగిన ఎన్నికల్లో కాంగ్రెస్ 11 మెజారిటీ స్థానాలను కైవసం చేసుకుని 16వ వార్డు నుండి బరిలో నిలిచి 801అత్యధిక మెజారిటీతో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ చైర్మన్ అభ్యర్థి దేవర సమతా వెంకట్ రెడ్డి చేవెళ్ల మున్సిపల్ ఛైర్పర్సన్ గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సమతారెడ్డి మాట్లాడుతూ ముందుగా తనను భారీ మెజారిటీతో గెలిపించిన చేవెళ్ల ప్రజలకు చైర్మన్ సమతా వెంకట్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. చేవెళ్ల మున్సిపాలిటీని జిల్లాలో ఆదర్శవంతమైన అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. చేవెళ్ల మున్సిఫోల్ లో గెలిచిన వివిధ పార్టీల వార్డు కౌన్సిలర్లు వీరే 1. వ వార్డు దూత మల్లేష్ (బిఆరెస్) 2. వ వార్డు డప్పు సువర్ణ చందు (బిఆరెస్) 3. వ వార్డు కరికే మీనాక్షి (బీజేపీ)4. వ వార్డు మాధవి యాదిరెడ్డి (కాంగ్రెస్) 5. వ వార్డు శ్రీనివాస్ రెడ్డి (బిఆరెస్)6. వ వార్డు సూచిత ( కాంగ్రెస్)7. వ వార్డు కుర్వ మంగమ్మ (బిఆరెస్) 8. వ వార్డు గోపాల్ రెడ్డి (కాంగ్రెస్)9. వ వార్డు తాళ్లపల్లి నర్సింలు (కాంగ్రెస్)10. వ వార్డు పెద్దోళ్ల దయాకర్ (బీజేపీ) 11. వ వార్డు పైండ్ల మధుసూదన్ రెడ్డి (కాంగ్రెస్)12. వ వార్డు మనీషా అనంత్ రెడ్డి (బిజెపి)13. వ వార్డు కేసారం రాములు (కాంగ్రెస్)14. వ వార్డు మద్దెల శ్రీను (కాంగ్రెస్) 15. వ వార్డు బండారి శైలజ ఆగిరెడ్డి (కాంగ్రెస్)16. వ వార్డు దేవరా సమతా వెంకట్ రెడ్డి (కాంగ్రెస్)17. వ వార్డు కృష్ణ నాయక్ (కాంగ్రెస్)18. వ వార్డు మంగళి కళ్యాణి యాదగిరి (కాంగ్రెస్) :మొత్తం కాంగ్రెస్ 11, బిఆరెస్ 04, బీజేపీ 03 స్థానాలు గెలుపొందాయి. ముందుగా కౌంటింగ్ వద్ద ఎలాంటి అవంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీ కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టారు. ఓట్ల లెక్కింపు అధికారుల పర్యవేక్షణలో ప్రశాంత వాతావరణంలో జరిగింది.

## ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్






**విజేత మెదక్ జిల్లా ప్రతినిధి :** మెదక్ జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల పరిధిలో జరిగిన మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మెదక్, నర్సాపూర్, రామాయంపేట, తూప్రాన్ మున్సిపాలిటీల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతిభద్రతలకు ఎటువంటి భంగం కలగకుండా కౌంటింగ్ ప్రక్రియ విజయవంతంగా నిర్వహించామని ఆయన పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను కలెక్టరేట్‌లోని కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి ఎన్నికల పరిశీలకులు రవి కిరణ్, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీవో రమాదేవి, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, డీఎస్పీ ప్రసన్న కుమార్ ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు.

## కాగజ్ నగర్ మున్సిపాలిటీలో హంగ్ పరిస్థితి



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాల్లో ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాలేదు. మొత్తం 30 స్థానాలకు గాను బిఆర్ఎస్ 11, కాంగ్రెస్ 9, బీజేపీ 5, ఇతరులు 5 స్థానాలు గెలుచుకున్నాయి. దీంతో హంగ్ పరిస్థితి ఏర్పడింది. స్వతంత్ర సభ్యులు, బీజేపీ సభ్యులు కీలకంగా మారనున్నారు. వీరి మద్దతుతోనే మున్సిపల్ పాలకవర్గం కొలువుదీరనుంది. త్వరలోనే దీనిపై నిర్ణయం వెలువడనుంది.

## కాగజ్ నగర్లో ఖాతా తెరిచిన బీఆర్ఎస్



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ మున్సిపల్ ఎన్నికల లెక్కింపులో బీఆర్ఎస్ ఖాతా తెరిచింది. 10వ వార్డులో ఆ పార్టీ బలపరిచిన అభ్యర్థి వనమల రాము ఘన విజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థి రంగంలో లేకపోవడంతో, బీజేపీపై రాము పైచేయి సాధించారు. బీఆర్ఎస్ తొలి విజయం నమోదు చేయడంతో పార్టీ శ్రేణులు సంబరాల్లో మునిగిపోయాయి. లెక్కింపు కేంద్రం వద్ద బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుతూ సందడి చేస్తున్నారు.

## శివార్ వెంకటాపూర్ లో జీపీడీపీ గ్రామ సభ



**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం శివార్ వెంకటాపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక జీపీడీపీ పైగ్రామ సర్పంచ్ మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షులు తుమ్మల కనకయ్య ముదిరాజ్అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు.ఈ గ్రామ సభలో వాటర్ విద్యుత్ వీధి దీపాలు డ్రైనేజీ సీసీ రోడ్లు వంటి వివిధ సమస్యల గురించి చర్చిచారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తుమ్మల కనకయ్య మాట్లాడుతూ గ్రామంలో ఏ సమస్య ఉన్న గ్రామంలోని సమస్యలను దశల వారీగాతీరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ పుట్ట మానస ప్రకాష్, వార్డు సభ్యులు బచ్చల శ్రీనివాస్ పుట్ట యాదమ్మ సత్యనారాయణ, బొక్కి పర్వతలు, పుట్ట మహిపాల్, గడ్డం జీవన్,దర్శనాల అనిల్,కార్యదర్శి నవ్య నాయకులు సత్తయ్య, కిష్టయ్య, యాదగిరి,ముత్యాలు,సతీష్ జహంగీర్, దయానంద్,బాబు సత్తయ్య, నర్సింగరావు, ప్రసాద్ శంకర్,నర్సింలు కుమార్,పోచయ్య వెంకటేష్ గ్రామ ప్రజలుతదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పురపాలక ఎన్నికల కౌంటింగ్

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ప్రియదర్శిని కళాశాలలో ఏర్పాటు చేసిన ఏదులాపురం మున్సిపల్ కౌంటింగ్ సెంటర్ లో కౌంటింగ్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్.





**విజేత ఖమ్మం :** జిల్లాలోని 5 మున్సిపాలిటీలకు సంబంధించి కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.జిల్లా కలెక్టర్ ప్రియదర్శిని కళాశాలలో ఏర్పాటు చేసిన ఏదులాపురం మున్సిపల్ కౌంటింగ్ సెంటర్ లో గురువారం కౌంటింగ్ ప్రక్రియను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ మానిటరింగ్ సెల్ నుండి అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి 5 మునిసిపాలిటీల కౌంటింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ**

ఖమ్మం జిల్లాలో మధిర, సత్తుపల్లి, ఏదులాపురం, వైరా, కల్లూరులో ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. ప్రతి మున్సిపాలిటీ పరిధిలో 2 రౌండ్ ల చొప్పున కౌంటింగ్ ప్రక్రియ పారదర్శకంగా చేపట్టి ఫలితాలు ప్రకటించామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కోటగుళ్ళకు రూ.80 వేలతో నాగేంద్ర సహిత అర్ధనారీశ్వర తొడుగు బహుకరణ





**విజేత,గణపురం :** గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ కు ములుగు జిల్లా వెంకటాపురం మండలానికి చెందిన తౌటిరెడ్డి భాస్కర్ రెడ్డి స్వర్ణలత దంపతులు ఆలయానికి నాగేంద్ర సహిత అర్ధనారీశ్వర తొడుగును రూ 80 వేలతోశుక్రవారంబహుకరించారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి స్వర్ణలత దంపతులు స్వామివారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించి పట్టు వస్త్రాలను సమర్పించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయానికి అర్ధనారీశ్వర తొడుగును బహూకరించిన భాస్కర్ రెడ్డి, స్వర్ణలత దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.ఈ కార్యక్రమంలో నగరంపల్లి మాజీ సర్పంచ్ మాదాడి సత్యలక్ష్మి నారాయణరెడ్డి, బైరెడ్డి మహేందర్ రెడ్డి ,రమాదేవి, కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి శైలజ దంపతులు పాల్గొన్నారు.

## వార్డు ప్రజల రుణం తీర్చుకుంటా..

9వ వార్డు బిజెపి కౌన్సిలర్ పూర్ణాచారి...



**విజేత/పరకాల :** పరకాల మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా తొమ్మిదో వార్డ్ అభ్యర్థిగా బిజెపి బలపరిచిన బెజ్జంకి పూర్ణ చారి 361 ఓట్ల మెజారిటీతో గెలిపించిన తొమ్మిదో వార్డు ప్రజలకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వార్డు ప్రజలు ఎప్పుడు కూడా నాకు అండగా ఉన్నారని, కంటికి రెప్పలా వార్డు ప్రజలని కాపాడుకుంటానని కాలనీ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని కాలనీ వాసులకు ఇచ్చిన మాటకు కట్టుబడి కాలనీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని నా మీద నమ్మకంతో రెండవసారి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించిన తొమ్మిదో వార్డు ప్రజలకి నా విజయం కోసం కృషి చేసిన బిజెపి నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## 13వ వార్డులో చెదల సంధ్య నవీన్ కుమార్ బిఆర్ఎస్ విజయం

269 ఓట్ల భారీ మెజారిటీ

బి.ఆర్.ఎస్ విజయోత్సవ భారీ ర్యాలీ





**విజేత,పాపన్నపేట :** మెదక్ మున్సిపల్ 13 వ వార్డ్ కౌన్సిలర్ గా చెదల సంధ్య నవీన్ కుమార్ బిఆర్ఎస్ 269 ఓట్ల భారీ మెజారిటీతో విజయదుందుబి మ్రోగించారు. 13 వ వార్డులో బిఆర్ఎస్ సంధ్య విజయం సాధించడం పట్ల బి ఆర్ ఎస్ నాయకులు, మాజీ కౌన్సిలర్ వెంకటరెడ్డి గారి ప్రభురెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణులు,నాయకులు వార్డ్ లోని ప్రతీ గల్లీ గల్లీ తిరుగుతూ టపాకాయలు కాల్చుతూ, స్వీట్లు పంచుతూ భారీగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. బిఆర్ఎస్ లీడర్ ప్రభురెడ్డి మాట్లాడుతూ 13 వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి చెదల సంధ్య నవీన్ కుమార్ కు 269 ఓట్లతో భారీ విజయానికి కృషి చేసిన ప్రతీ ఓటరు మహాశయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వార్డ్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ప్రభురెడ్డి తెలిపారు.

## సీఎం కప్ జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభ చాటిన రాఘవి రాష్ట్రస్థాయికి ఎంపిక





**విజేత మెదక్ జిల్లా ప్రతినిధి :** సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడా పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రగతి ధర్మారం విద్యార్థిని చిలివేరి రాఘవి ఎంపికైంది. ప్రస్తుతం ఆమె 9వ తరగతి చదువుతోంది. సీఎం కప్ పోటీలలో భాగంగా ముందుగా మండల స్థాయి, అనంతరం ఎమ్మెల్యే నియోజకవర్గ స్థాయిలో జరిగిన పోటీలలో రాఘవి విశేష ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి చేరుకుంది. జిల్లా స్థాయి పోటీలలో నాలుగు మంది విద్యార్థినిలతో కూడిన జట్టు విజయం కోసం కృషి చేసింది. ఆ నలుగురిలో నుండి రాఘవి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల పాఠశాల పీడీ కే. కిరణ్, ఉపాధ్యాయ బృందం, ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర శర్మ ఆనందం వ్యక్తం చేశారు. రాఘవి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం ఇది మూడవసారి కావడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయిలో పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆశీర్వదించారు. సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలు ఈనెల 20 నుండి 23 వరకు నారాయణపేట జిల్లాలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

## కాకతీయ మోడల్ హై స్కూల్ లో స్వపరిపాలన దినోత్సవం..




**విజేతా దేవరకద్ర :** మండల పరిధిలోని చౌదర్పల్లి సమీపం దగ్గర ఉన్న ఉన్న కాకతీయ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎమ్మెల్యే పాత్రలో కె రాం చరణ్, డీఈవో గా నిఖిత, కరెస్పాండంట్స్ గా గంగోత్రి , అనిల్ , ప్రిన్సిపాల్ గా స్నేహలత, కౌసల్య, వైస్ ప్రిన్సిపల్ వైష్ణవి, శ్రావ్యలు, ఇంకొందరు విద్యార్థులు ఉపాధ్యాయులుగా, పీఈటీలుగా, వార్డెన్లుగా మారిన సందర్భంగా కాకతీయ పాఠశాలలో పండగ వాతావరణం ఏర్పడింది. శుక్రవారం పాఠశాల ప్రాంగణంలో ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులతో పాటు మరికొందరు విద్యార్థులతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలు తిలకించేందుకు వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రుల ఆనందానికి ఆకాశమే హద్దయ్యింది. పాఠశాల ప్రిన్సిపాల్ ఎలియాస్ కోలా విద్యార్థులందరూ ఉపాధ్యాయులు చెప్పే విషయాలను శ్రద్ధగా వింటూ మంచి పౌరులుగా ఎదగాలని ఆశించారు. ఈ సందర్భంగా కాకతీయ కరస్పాండెంట్ గౌని రాయిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించే గురువులు విద్యార్థుల పాలిట కల్పతరువులని, విద్యార్థులందరూ తమ జీవిత లక్ష్యాలను నిర్ణయించుకుని, సన్మార్గంలో ముందుకు సాగుతూ ఆశయాలను నెరవేర్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## న్యూ బోయినపల్లి పెన్షన్‌లైన్ బజార్‌లో ప్రమాదకర విద్యుత్ తీగలు తొలగింపు





**విజేత, హైదరాబాద్ బ్యూరో :** న్యూ బోయినపల్లి పెన్షన్‌లైన్ బజార్ ప్రాంతంలో ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలను తొలగించాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ డీఈ వేణుగోపాల్ దృష్టికి తీసుకెళ్లడంతో తెలంగాణ స్టేట్ సదర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టీజీపీడీసీఎల్) అధికారులు శుక్రవారం చర్యలు చేపట్టారు. ప్రమాదకరంగా ఉన్న పాత విద్యుత్ తీగలను తొలగించి, వాటి స్థానంలో సురక్షితమైన బంచ్ కేబుల్‌ను ఏర్పాటు చేశారు.బిఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ, కొన్నేళ్ల క్రితం ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలు కాలక్రమేణా వేలాడుతూ ఉండటంతో ఈదురుగాలుల సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు. సమస్యను డీఈ వేణుగోపాల్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి విద్యుత్ తీగలను తొలగించి బంచ్ కేబుల్ ఏర్పాటు చేయించినట్లు చెప్పారు. బస్తివాసుల తరపున డీఈ వేణుగోపాల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. జేపీ యువసేన ప్రతినిధులు షకీబ్, ఆజాం, నజీర్‌లు పనులను పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

## ఉత్సహంగా కొనసాగుతున్న క్రీడలు

చేబర్తి జట్టు సేమి ఫైనల్ కి చేరడం అభినందనీయం

చేబర్తి గ్రామ సర్పంచ్ ర్యాకం యాదగిరి



**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల కేంద్రంలో నిర్వహించిన కేసీఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా శుక్రవారం నాడు క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ చేబర్తి,శివార్ వెంకటాపూర్ జట్లు తలపడగా చేబర్తి జట్టు 11 రన్నుల తేడాతో విజయం సాధించి సేమి ఫైనల్ కి చేరుకుంది.కార్తీక్ ఒకే ఓవర్ లో వరుసగా 3 వికెట్లు తీసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ దక్కించుకున్నాడు.మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ 500 రూపాయలను చేబర్తి గ్రామ సర్పంచ్ ర్యాకం యాదగిరి,మర్కుక్ గ్రామ సర్పంచ్ రాణి మల్లేష్,ల చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా ర్యాకం యాదగిరి మాట్లాడుతూ చేబర్తి జట్టు సేమి ఫైనల్ కి చేరడం అభినందనీయమని,సేమి ఫైనల్ గెలిచి,ఫైనల్లో రావాలని ఆకాంక్షించారు.చేబర్తి జట్టుకి అవసరమైన క్రీడా సామగ్రి కోసం నా వంతు సహకారం అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో చేబర్తి గ్రామ ఉప సర్పంచ్ బొగ్గుట శ్రీకాంత్,ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ బబ్బూరి రాములు గౌడ్,బీజేపీ పార్టీ గ్రామ అధ్యక్షుడు గంధమల్ల చంద్రం,గ్రామ మాజీ యూత్ అధ్యక్షుడు కొంతం గణేష్, మండల స్పోర్ట్స్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్, క్రీడాకారులు శశిధర్, రమేష్, హరిబాబు, కర్ణాకర్, ప్రవీణ్, బాల్ రాజు, శ్రీను, కనకయ్య, మల్లేష్, కార్తీక్, డి.రమేష్, వెంకటేష్, పవన్ కళ్యాణ్, ఫించ్, హర్ష వర్ధన్ తదితరులు ఉన్నారు.

## మెదక్ మున్సిపాలిటీ 19వ వార్డులో విజయం సాధించిన దళపతి గంట సంపత్



**విజేత మెదక్ :** మెదక్ మున్సిపాలిటీ 19వ వార్డు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గంట సంపత్ సుమారు 110 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు. ఈ విజయంతో వార్డు ప్రజల్లో ఆనందోత్సాహాలు వ్యక్తమయ్యాయి. ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున చేరుకొని అభినందనలు తెలిపారు. మిఠాయిలు పంచుకుంటూ, నినాదాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. వార్డు ప్రజలు ఈ విజయాన్ని తమ విజయంగా భావించారు. ఈ సందర్భంగా మాట్లాడిన గంట సంపత్ తనను నమ్మి గెలిపించిన ప్రతి ఒక్క కార్యకర్తకు, ప్రతి ఓటరుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంట వార్డు అభివృద్ధి కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ విజయంతో కార్యకర్తలు ఉత్సాహంగా విజయం అంటేనే సంపత్ సంపత్ అంటేనే విజయం" అంటూ నినాదాలు చేశారు.

## విద్యార్థుల చేత వెట్టి చాకిరి నిర్మూలన ప్రతిజ్ఞ

జిల్లాలో అవగాహన కార్యక్రమాలు ముమ్మరం





**విజేత రాజమహేంద్రవరం :** తూర్పు గోదావరి జిల్లా: రాజమహేంద్రవరం రూరల్ సమాజంలో వెట్టి చాకిరి వంటి బానిసత్వానికి తావులేకుండా చేయాలని సంకల్పంతో వెట్టి విమోచన కోలిషన్ (వి వి సి) తూర్పు గోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నామవరంలోని జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్‌లో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల్లో చైతన్యం పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టారు. జిల్లా కో-కన్వీనర్ ఎం.వి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ, వెట్టి చాకిరి చట్టపరంగా నేరమని, అప్పుల పేరుతో కార్మికులను బంధించడం తీవ్ర శిక్షార్హమని వివరించారు. తమ చుట్టుపక్కల ఎవరైనా ఇలాంటి దుస్థితికి గురైతే భయపడకుండా అధికారులకు తెలియజేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. అనంతరం "వెట్టి చాకిరి నిర్మూలనకు కట్టుబడి ఉంటాం" అంటూ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కోలిషన్ సభ్యులు రేవంత్, సహ-కన్వీనర్లు, ప్రధానోపాధ్యాయురాలు ప్రశాంతి, ఉపాధ్యాయులు,విద్యార్థులు, పాల్గొన్నారు. ఇక రాజమహేంద్రవరం రూరల్, సిటీ ప్రాంతాల్లోనూ ప్రచారాన్ని విస్తరించారు. ఫ్యాక్టరీలు, చిన్న పరిశ్రమలు, ఆటో స్టాండ్ల వద్ద కార్మికులతో ప్రత్యక్షంగా మాట్లాడి చట్టంపై అవగాహన కల్పించారు. ఆటోల్లో మైక్ ద్వారా ఆడియో ప్రకటనలు ప్రసారం చేస్తూ గ్రామీణ ప్రాంతాల్లో చట్టంపై విస్తృత ప్రచారం నిర్వహించారు. వెట్టి చాకిరి నేరమని, అప్పుల పేరుతో పనికి బంధించడం చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు.

## ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు నివాసంలో గడ్డపోతారం మున్సిపాలిటీ విజేతల సమావేశం



**అక్షర విజేత, దుండిగల్ :-** సంగారెడ్డి జిల్లా పఠాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని గడ్డపోతారం మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించింది. మొత్తం 18 వార్డులు ఉన్న ఈ మున్సిపాలిటీలో 14 వార్డులను బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుచుకోవడంతో పార్టీ విజయకేతనం ఎగురవేసింది.ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు,మేడ్చల్ జిల్లా బిఆరెఎస్ పార్టీ ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు నివాసంలో గెలుపొందిన కౌన్సిలర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఎన్నికల్లో ఇంచార్జిగా వ్యవహరించిన శంభిపూర్ రాజు విజేతలకు అభినందనలు తెలియజేసి, మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని దిశా నిర్దేశం చేశారు.ఇటీవల జరిగిన పరిణామంలో 18వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థి పోతారం సతీష్ ముదిరాజ్ ఎమ్మెల్సీ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. దీంతో గడ్డపోతారం మున్సిపల్‌లో బీఆర్ఎస్ బలం 15కు చేరింది. ఈ పరిణామం స్థానిక రాజకీయాల్లో మరింత ఉత్సాహాన్ని నింపింది.ఈ సమావేశంలో మాజీ జడ్పీటీసీ కొలను బాలిరెడ్డి, మాజీ సర్పంచులు పులిగిల్ల ప్రకాష్ చారీ, రవీందర్, సురేందర్ గౌడ్, నీరుడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ విజయాన్ని సంబరంగా జరుపుకున్నారు.గడ్డపోతారం అభివృద్ధికి కట్టుబడి పనిచేయాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు కౌన్సిలర్లకు సూచించారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన -ఘనంగా 2కె వాకథాన్ నిర్వహణ









**విజేత ఖమ్మం:-** భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్ బి ఐ) మార్గదర్శకాల మేరకు నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు - 2026 లో భాగంగా, నేడు ఖమ్మం నగరంలో 2కె వాకథాన్‌ను విజయవంతంగా నిర్వహించారు. బ్యాంకింగ్ నిబంధనలు, ముఖ్యంగా (కెవైసి) అప్‌డేట్స్ మరియు సైబర్ మోసాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం జరిగింది.

**ముఖ్య అతిథులు మరియు పాల్గొన్నవారు:**

ఈ వాకథాన్‌లో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిజిఎం హనుమంత రెడ్డి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్.ఎమ్ రాజశేఖర్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆర్.ఎమ్ ప్రసన్న కుమార్, ఖమ్మం లీడ్ జిల్లా మేనేజర్ ఏ. రవి ప్రసాద్, డిపిఎం ఆంజనేయులు, మరియు వివిధ బ్యాంకుల ఏపీఎంలు , సిఎఫ్ఎల్ కౌన్సిలర్లు, ఇతర బ్యాంకు సిబ్బంది మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**కార్యక్రమ వివరాలు:**

**ప్రారంభం:** ఈ వాకథాన్ స్థానిక ఎస్‌బిఐ జడ్పీ బ్రాంచ్ వద్ద ప్రారంభమైంది.

**ముగింపు:** నగరంలోని పటేల్ స్టేడియం వద్ద ముగిసింది.

సుమారు 120 మంది బ్యాంక్ ఉద్యోగులు మరియు ప్రజలు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని జయప్రదం చేశారు. ఈ సందర్భంగా బ్యాంకింగ్ అధికారులు మాట్లాడుతూ, పెరుగుతున్న డిజిటల్ లావాదేవీల నేపథ్యంలో ప్రజలు సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని, అనవసరమైన లింక్‌లను క్లిక్ చేయవద్దని మరియు తమ వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలను ఎవరికీ తెలపకూడదని సూచించారు.

## ఏడుపాయల జాతర పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి







భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగవద్దు

ఏర్పాట్లు పర్యవేక్షణ

కలెక్టర్ రాహుల్ రాజ్

**విజేత,పాపన్నపేట :** ఏడుపాయల వన దుర్గాభవాని దేవస్థానం జాతర ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శుక్రవారం పరిశీలించారు. జాతరకు సంబంధించిన పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతర సందర్భంగా ట్రాఫిక్ నియంత్రణ, త్రాగునీటి సరఫరా, పార్కింగ్ సదుపాయాలు, దర్శన ఏర్పాట్లు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ఈ సంవత్సరం జాతరకు సుమారు పది లక్షల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి జాతరను ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ వీరేశం, సంబంధిత వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజల కనీస అవసరాలు తీర్చడంలో హోటళ్ల దే ప్రధాన పాత్ర







నూతన దాబా హోటల్

ప్రారంభోత్సవంలో మల్లి బాబు యాదవ్

**విజేత కామేపల్లి:-** సమాజం లో యాంత్రిక జీవనమైన ఈ రోజుల్లో, ప్రజల జీవనశైలి మారడం వలన వారి కనీస అవసరాలు తీర్చడంలో హోటళ్లు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు. కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో పశువుల సంత ఎదురుగా గ్రామ ఉపసర్పంచ్ మేకల మల్లికార్జునరావు ఆధ్వర్యంలో శుక్రవారం నాడు నూతనంగా దాబా హోటల్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మల్లి బాబు యాదవ్, మరియు జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్, పిఎసిఎస్ చైర్మన్ ధనియాకుల హనుమంతరావు, గ్రామ సర్పంచ్ ధరావత్ అనురాధ లు పాల్గొని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ మానవ జీవనం నానాటికి రకరకాలుగా దశలుగా మారిపోతుందని, గతంలో ట్రాక్టర్లు యంత్రాలు లేనప్పుడు గ్రామాలలో పాడి అభివృద్ధి చెందిందని, దీనివల్ల స్వచ్ఛమైన పాలు దొరికేవని, ఉదయం ఇంటిదగ్గర టీ తాగి వెళితే మళ్లీ టీ ధ్యాస లేకుండా ఉండేది. కానీ నేడు మానవులు రకరకాల ఆలోచనలతో, వ్యాపార అభివృద్ధి లో మునిగిపోవడం వలన జీవితంలో అనేకమార్లు టీ త్రాగటం అని అలవాటయింది. అంతేకాక ఆహార పదార్థాలు చేయడానికి తినడానికి ఇంటి వద్ద సరిగా సమయం లేకపోవడం వలన, వెళ్ళినప్పుడు బయట తినాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇలాంటి అవసరాలు తీర్చడానికి హోటల్ అవసరం ఏర్పడిందని, నాణ్యమైన పదార్థాలు అందిస్తే హోటల్ త్వరగా అభివృద్ధి చెందుతుందని, హోటల్ ప్రొప్రైటర్ మేకల లక్ష్మీనారాయణ కు సూచించి, అభివృద్ధి చెందాలని ఆశిస్తున్నట్లు మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తోటకూరి శివయ్య, షేక్ రబ్బానీ పాషా ధరావతులాలు భూక్య నాగేంద్రబాబు, నల్లమోతు లక్ష్మయ్య జన్నారపు లింగయ్య జక్కంపూడి వెంకటేశ్వర్లు బండి ఉపేందర్, తోటకూరి భద్రయ్య చాకలి రాములు, దేరంగుల తిరపయ్య రాయల నాగ శంకర్, పాటిబండ్ల ప్రసాదు బాదావత్ నాగరాజు బండి ఎల్లయ్య, బత్తుల సంగయ్య మేకల మహేష్ బాబు, గుగులోతు రవి, అంబడిపూడి వెంకటయ్య, ఉన్నం ప్రభాకర్, చింతల వెంకయ్య పల్లె వెంకట రాములు మరియు తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండి పురపాలక సంఘంపై కాంగ్రెస్ జెండా

ఫలించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వ్యూహం

ఆనందోత్సవాలలో కాంగ్రెస్ కార్యకర్తలు



**విజేత చొప్పదండి :** చొప్పదండి పురపాలక సంఘంపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసింది, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం వ్యూహరచన నూటికి నూరు శాతం ఫలించింది, ఏ పార్టీ పొత్తు లేకుండా కాంగ్రెస్ పార్టీ సొంతగా పురపాలక సంఘాన్ని కైవసం చేసుకునే మెజారిటీ స్థానాలు కైవసం చేసుకుంది, చొప్పదండి పట్టణంలో 14 వార్డులు ఉండగా 10 వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు, కాగా, బిజెపి అభ్యర్థులు మూడు స్థానాలలో, బిఆర్ఎస్ పార్టీ ఒకే ఒక్క అభ్యర్థి స్థానాన్ని దక్కించుకున్నారు, ఇదిలా ఉండడగా , బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు కొందరు తమ వార్డులలో డిపాజిట్ కూడా దక్కలేని పరిస్థితి నెలకొంది, విజయం సాధించిన వారిలో చొప్పదండి ఒకటవ వార్డులో పోటీచేసిన కాంగ్రెస్ పార్టీకి చెందిన వడ్లూరి సరిత శ్రీనివాస్ 409 ఓట్లు తో గెలుపొందారు, రెండవ వార్డులో కాంగ్రెస్ పార్టీకి చెందిన కొట్టే సునీత అశోకు 367 ఓట్లు, మూడవ వార్డులో బిజెపి పార్టీకి చెందిన చిల్ల అర్చన శ్రావణ్ కుమార్ 483 ఓట్లు, నాలుగవ వార్డులో కాంగ్రెస్ పార్టీకి చెందిన కనమల్ల రాజశేఖర్ 374 ఓట్లు, ఐదవ వార్డులో కాంగ్రెస్ పార్టీకి చెందిన వడ్లూరి అనూష 542 ఓట్లు ,ఆరవ వార్డులో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓలుగొత్తుల సురేష్ 471 ఓట్లు, ఏడవ వార్డులో బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన కొత్త సుమలత గంగారెడ్డి 558 ఓట్లు, 8వ వార్డులో బిజెపి పార్టీకి చెందిన రాజన్న రాజు 350 ఓట్లు, తొమ్మిదవ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుర్రం రాజేందర్రెడ్డి 281 ఓట్లు, పదవ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుర్రం సుజిత్ రెడ్డి 454 ఓట్లు, 11వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి పిట్టల వెంకటేష్ 576 ఓట్లు, 12వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముద్దం రాజేశ్వరి తిరుపతి గౌడ్ 399 ఓట్లు, 13వ వార్డులో బిజెపి అభ్యర్థి జిట్టా మంద కుమార్ 309 ఓట్లు, 14వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్ 587 ఓట్లతో విజయం సాధించారు, ఇదిలా ఉండగా,గెలుపొందిన అభ్యర్థులు ఈనెల 16న పాలకవర్గాన్ని ఎన్నుకోనున్నారు.

## చాణిక్య సర్వేనే నిజమైంది

మున్సిపల్ ఎన్నికల్లో చాణిక్య పొలిటికల్ సర్వే రిపోర్ట్ సక్సెస్

95శాతం సక్సెస్ రేట్ తో చాణిక్య సర్వే ఫలితాలు

విలేకరుల సమావేశంలో చాణిక్య స్టాటజీస్ పొలిటికల్ సర్వే

ఏజెన్సీ ఎండి చాణిక్య ముఖేష్ హర్షం




**విజేత ఖమ్మం :** రాష్ట్రంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో వివిధ పార్టీల గెలుపు, ఓటములపై తాము చేపట్టిన క్షేత్రస్థాయి సర్వేలో 95శాతం వాస్తవాలు వెల్లడి అయ్యాయని, చాణిక్య సర్వే చెప్పిందే నిజమైందని చాణిక్య స్టాటజీస్ పొలిటికల్ సర్వే ఏజెన్సీ ఎండి చాణిక్య ముఖేష్ తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చాణిక్య ముఖేష్ మాట్లాడుతూ... రాష్ట్రంలో 121 మున్సిపాలిటీ ఎన్నికలలో, 40 మున్సిపాలిటీలకు ప్రత్యేక టీమ్ లను ఏర్పాటుచేసి సర్వే అండ్ స్టాటజీస్ తో అక్కడి అభ్యర్థుల గెలుపుకు అవసరమైన అన్ని వ్యూహాలు రచించడంలో తమ సంస్థ విజయం సాధించిందని హర్షం వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లాలో తాము చేపట్టిన సమగ్ర సర్వేలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ట్రేడ్ మార్క్ స్పష్టంగా కనిపిస్తుందని, ఏదులాపురం, కల్లూరు మున్సిపాలిటీలలో పొంగులేటి సోదరుల విస్తృత ప్రచారం ప్రజల్లో ప్రభావితం చేసిందని, ఓటు బ్యాంకు కాంగ్రెస్ కు అనుకూలంగా మారబోతుందని తాము వెల్లడించిన విధంగానే ఫలితాలు వచ్చాయన్నారు. చైర్మన్ ల పదవులు కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని, కొన్ని వార్డులలో ప్రతిపక్ష పార్టీల అభ్యర్థుల ఓటు బ్యాంకు గణనీయంగా పెరుగుతుందని, తాము చెప్పిన విధంగానే ఫలితాలు వచ్చాయన్నారు. ఏదులాపురం, వైరా, కల్లూరు, సత్తుపల్లి, మధిర, ఇల్లందు, కొత్తగూడెం ప్రాంతాలలో తమ ప్రతినిధులు క్షుణ్ణంగా, అన్ని అంశాలను క్రోడీకరించి క్షేత్రస్థాయిలో ఎవరు గెలుస్తున్నారు, వారికి ఉన్న విజయావకాశాలు ఏ మేరకు ఫలిస్తాయో, అన్ని అంశాలపై ముందుగానే తమ సంస్థ పసిగట్టి వాస్తవ రిపోర్టును ముందుగానే తెలియజేయడం జరిగిందని వెల్లడించారు. తాను ఈ జిల్లాకు చెందిన వానిగా సుపరిచితమేనని, గత 12 సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా సర్వే నిర్వహిస్తూ, ప్రముఖమైన సర్వే సంస్థలలో ఐదో స్థానంతో మంచి గుర్తింపు సాధించామన్నారు. అదే చాణిక్య సర్వే రిపోర్ట్ మరోసారి తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో వెల్లడైందని హర్షం వ్యక్తం చేశారు. తమ చాణిక్య సర్వే ఏజెన్సీ కి సహాకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ విలేకరుల సమావేశంలో సంస్థ ప్రతినిధి ఉమా శంకర్ పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా మున్సిపాలిటీల్లోనూ కాంగ్రెస్ జోరు

డీసీసీ కార్యాలయంలో సంబరాలు

ముఖ్య అతిథులుగా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్





**విజేత ఖమ్మం :** రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీ ఎన్నికల్లోనూ ప్రజలు కాంగ్రెస్ కే పట్టం కట్టారని అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయం కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో నూతి సత్యనారాయణ గౌడ్ నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,శాసనసభ మాజి సభ్యులు కొండబాల కోటేశ్వరరావు,పి సి సి సభ్యులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా సేవాదళ్ అద్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా మైనారిటీ అద్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, మొక్క శేఖర్ గౌడ్,కార్పొరేటర్లు రాపర్తి శరత్,మిక్కిలినేని మంజుల నరేంద్ర, జిల్లా కాంగ్రెస్ నాయకులు కిలారి అనిల్ కుమార్,కిలారి వెంకటరమణ, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ కుమార్ మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ప్రజాపాలన గావిస్తూ అమలు చేస్తున్నటువంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి బలంగా నాటకపోయాయని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పని అయిపోయిందని కారు కూతలు కూస్తున్న ప్రతిపక్ష నేతలకు నాయకులకు ఈ ఎన్నిక ఒక చెంపపెట్టువంటిదని అన్నారు. జిల్లాలో ముగ్గురు మంత్రుల పర్యవేక్షణలో ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయి వరకు తీసుకెళ్లగలిగామని అన్నారు. గ్రామాలే కాకుండా పట్టణాల్లోనూ కాంగ్రెస్ ఆదిపత్యమే నడుస్తుందని ప్రతిపక్ష పార్టీలు ఇది గమనించి అభివృద్ధికి సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ, నగర ఓ బి సి సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్,విప్లవ కుమార్, ముక్రం,వాసిం, ఫరీద్ ఖాద్రి, బచ్చలకూరి నాగరాజు, వీరయ్య గౌడ్, బొమ్మ ఉదయ్, కిరణ్, బెజ్జం గంగాధర్,ప్రతిభారెడ్డి,చంద్రిక, లక్ష్మీ, మంగ, సుగుణ భవాని,నీలవేణి తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఒకవైపు తండా లో కాలుష్యం మరోవైపు తరచూ అగ్నిప్రమాదం తో ఉక్కిబిక్కిరి లో ప్రజలు




దుండిగల్‌లో వ్యర్థాల వద్ద అగ్నిప్రమాదం -- దట్టమైన పొగతో కమ్మేసిన తండా పరిసరాలు





**అక్షర విజేత, దుండిగల్:-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని దుండిగల్ సర్కిల్ దుండిగల్ తండా-2 ప్రాంతంలో వ్యర్థాల నిల్వ ప్రదేశంలో శుక్రవారం మధ్యాహ్నం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. కాజిపల్లి కంపెనీ నుండి సేకరించి నిల్వ ఉంచిన చెత్త కుప్పల్లో అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో నల్లటి దట్టమైన పొగ ఆకాశాన్ని కమ్మేసింది.ఎండ తీవ్రత అధికంగా ఉన్న సమయంలో మంటలు వేగంగా వ్యాపించడంతో ప్లాస్టిక్, కెమికల్, ఆయిల్ మరియు ఇతర వ్యర్థ పదార్థాలు కాలిపోయి విషపూరితమైన పొగ భారీగా ఎగసిపడింది. సమీపంలోని తండా నివాసులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు గ్రామస్తులు తెలిపారు. కొంతమంది కళ్ల మంట, గొంతు నొప్పి, వాంతులు వంటి ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడినట్లు సమాచారం.గ్రామస్తుల ప్రకారం, ఇలాంటి అగ్నిప్రమాదాలు తరచూ జరుగుతున్నాయని ఆరోపిస్తున్నారు. చెత్త నిల్వ చేసే విధానంలో నిర్లక్ష్యం వల్లే మంటలు చెలరేగుతున్నాయని వారు అంటున్నారు. కొందరు కావాలనే చెత్తకు నిప్పు పెడుతున్నారనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.ఈ ఘటనపై తక్షణమే దర్యాప్తు చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కాలుష్య నియంత్రణ మండలి అధికారులు వెంటనే జోక్యం చేసుకొని శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు. పర్యావరణ కాలుష్యం వల్ల స్థానికుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.సంబంధిత శాఖలు ఘటనపై సమగ్ర విచారణ జరిపి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కట్టడి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొన్నారు.

## జిల్లాలో కాంగ్రెస్ దూకుడు - వనపర్తి సహా నాలుగు మున్సిపాలిటీల్లో ఆధిపత్యం






ఎమ్మెల్యే మెగా రెడ్డి వ్యూహాలకు ప్రజల మద్దతు

జిల్లాలో కాంగ్రెస్ జోరుబిబిజెపి బిఆర్ఎస్ కు గట్టి ఎదురుదెబ్బ

జిల్లాలో మారుతున్న రాజకీయ సమీకరణాలు

మున్సిపల్ ఎలక్షన్ లో కాంగ్రెస్ గెలుపుగల కారణాలు

వనపర్తి రాజకీయ విశ్లేషణ

**విజేత రేవల్లి వనపర్తి ప్రతినిధి :** జిల్లాలో జరిగిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి భారీ ఉత్సాహాన్ని నింపాయి. ముఖ్యంగా వనపర్తి మున్సిపాలిటీలో స్పష్టమైన మెజారిటీ సాధించడం రాజకీయంగా కీలకంగా మారింది. ఈ ఫలితాలు స్థానిక ఎమ్మెల్యే మెగా రెడ్డి నాయకత్వానికి బలమైన మద్దతుగా భావిస్తున్నారు. వనపర్తి మున్సిపాలిటీలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అన్ని మున్సిపల్ కేంద్రాలను కైవసం చేసుకుని ఘన విజయాన్ని నమోదు చేసింది. పట్టణ రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధిపత్యాన్ని మరోసారి చాటుకుంది. ఈ విజయానికి స్థానిక ఎమ్మెల్యే మెగా రెడ్డి నాయకత్వం, కృషి ప్రధాన కారణమని పార్టీ శ్రేణులు పేర్కొన్నాయి. అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందించిన హామీల అమలు, పార్టీ కార్యకర్తల సమన్వయం విజయంలో కీలక పాత్ర పోషించాయి. విజయోత్సాహంతో కాంగ్రెస్ శ్రేణులు పట్టణంలో ర్యాలీలు నిర్వహించి సంబరాలు జరుపుకున్నాయి. ఈ ఫలితాలు జిల్లాలో రాజకీయ సమీకరణాలను ప్రభావితం చేసే అవకాశముందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మొత్తం మీద వనపర్తి మున్సిపాలిటీలో కాంగ్రెస్ పూర్తి ఆధిపత్యం సాధించడం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

వనపర్తి మున్సిపాలిటీ -- కాంగ్రెస్ స్పష్టమైన మెజారిటీ

మొత్తం 33 వార్డులు ఉన్న వనపర్తి మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ 20 వార్డులను కైవసం చేసుకుని పూర్తి ఆధిపత్యాన్ని సాధించింది.

కాంగ్రెస్ -- 20
బీఆర్ఎస్ -- 7
బీజేపీ -- 2
ఇండిపెండెంట్ -- 3
సీపీఎం -- 1

పట్టణంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు చేరువైన పాలన కాంగ్రెస్‌కు అనుకూలంగా పనిచేసినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.



అమరచింత -- త్రిముఖ పోటీ

మొత్తం 10 వార్డులు ఉన్న అమరచింతలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ తలో 3 సీట్లు సాధించగా, సీపీఎం ఒక సీటు గెలుచుకుంది. ఇక్కడ స్పష్టమైన మెజారిటీ ఎవరికీ రాకపోవడంతో భవిష్యత్ రాజకీయ సమీకరణాలు ఆసక్తికరంగా మారనున్నాయి.

పెబ్బేరు -- కాంగ్రెస్ ఆధిక్యం

మొత్తం 12 వార్డులు ఉన్న పెబ్బేరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ 7 సీట్లు గెలుచుకోగా, బీఆర్ఎస్ 5 సీట్లు దక్కించుకుంది. స్వల్ప మెజారిటీతో కాంగ్రెస్ పట్టణ పాలనలో కీలక స్థానం సంపాదించింది.

కొత్తకోట -- భారీ విజయంతో కాంగ్రెస్

15 వార్డులు ఉన్న కొత్తకోటలో కాంగ్రెస్ 10 సీట్లు గెలుచుకుని స్పష్టమైన ఆధిపత్యం సాధించింది.

కాంగ్రెస్ -- 10
బీఆర్ఎస్ -- 3
బీజేపీ -- 1
ఇండిపెండెంట్ -- 1

ఈ ఫలితాలు అక్కడి స్థానిక నేతల సమన్వయం, బలమైన కేడర్ పని ఫలితమని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

ఆత్మకూర్ -- మెజారిటీ కాంగ్రెస్‌కే

మొత్తం 10 వార్డుల్లో కాంగ్రెస్ 6 సీట్లు సాధించగా, బీజేపీ 3, బీఆర్ఎస్ 1 సీటు గెలుచుకున్నాయి. ఇక్కడ కూడా కాంగ్రెస్‌కు స్పష్టమైన ఆధిక్యం లభించింది.

**జిల్లాలో కాంగ్రెస్ జోర్‌బిబిఆర్ఎస్ బిజెపికి గట్టి ఎదురుదెబ్బ**

జిల్లాలో జరిగిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలు రాజకీయంగా సంచలనం సృష్టించాయి. వనపర్తి సహా పలు మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన ఆధిపత్యం చాటుకోవడంతో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. స్థానిక ఎమ్మెల్యే మెగా రెడ్డి నాయకత్వానికి ప్రజలు మద్దతు పలికారని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి.



**జిల్లాలో మారుతున్న రాజకీయ సమీకరణాలు**

జిల్లాలో జరిగిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలు స్థానిక రాజకీయ దిశను మార్చేలా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా వనపర్తి మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన మెజారిటీ సాధించడం కేవలం స్థానిక ఫలితం మాత్రమే కాకుండా, జిల్లా రాజకీయ సమీకరణాలపై ప్రభావం చూపే పరిణామంగా విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ విజయాలకు స్థానిక ఎమ్మెల్యే మెగా రెడ్డి నాయకత్వం కీలకంగా పనిచేసిందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

**మున్సిపల్ ఎలక్షన్లో కాంగ్రెస్ గెలుపు గల కారణాలు**

“జిల్లా వ్యాప్తంగా ప్రజలు అభివృద్ధి, పారదర్శక పాలనకు మద్దతు ఇవ్వడం. మున్సిపాలిటీల్లో తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పారిశుధ్యంపై మరింత దృష్టి పెట్టడం. పట్టణాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లడం ఎల్లప్పుడూ ప్రజలకు ఎమ్మెల్యే అందుబాటులో ఉండడం అతి తక్కువ కాలంలోనే వనపర్తిని అభివృద్ధి దిశగా మార్చి ప్రజలకు దగ్గరవడం ఎల్లప్పుడూ ప్రజల మధ్యనే ఉంటూ ప్రజల కోసం ప్రతి ఇంటికి పెద్ద కొడుకులా ఉంటూ ప్రజల సమస్యలు తీర్చడం గెలుపుగల ముఖ్య కారణాలు అని వనపర్తి ప్రజలు అంటున్న మాట

**రాజకీయ విశ్లేషణ**

జిల్లాలో కాంగ్రెస్ సాధించిన ఈ విజయాలు భవిష్యత్ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలపై ప్రభావం చూపే అవకాశముందని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ముఖ్యంగా వనపర్తి, కొత్తకోట, పెబ్బేరు, ఆత్మకూర్ మున్సిపాలిటీల్లో మెజారిటీ సాధించడం పార్టీకి బలమైన పట్టును కల్పించింది. మొత్తం మీద జిల్లా రాజకీయాల్లో కాంగ్రెస్ దూసుకుపోయిందని చెప్పవచ్చు.

# విద్యార్థులు శాస్త్ర విద్య పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలి



ఈ బడి విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఇస్తుంది

జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి

**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దామరకుంటలో శుక్రవారం పాఠశాల సైన్స్ ల్యాబ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి వెంకటరాములు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో శాస్త్ర విజ్ఞానం విద్యార్థుల భవిష్యత్తును నిర్మించడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ల్యాబ్ విద్యార్థులలో పరిశోధనాత్మక దృక్పథాన్ని పెంపొందిస్తుందని, సృజనాత్మక ఆలోచనలకు దారితీస్తుందని తెలిపారు.విద్యార్థులు పాఠ్యాంశాలను కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా ప్రయోగాల ద్వారా నేర్చుకోవాలని సూచించారు. సైన్స్ ఉపాధ్యాయులు చిన్న బ్రాహ్మయ్య ల్యాబ్ ఏర్పాటు కోసం చేసిన కృషిని ప్రశంసిస్తూ, ఈ వసతులను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. మండల విద్యాధికారి వెంకటరాములు మాట్లాడుతూ శాస్త్ర విద్య పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని, భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగాలని విద్యార్థులను ప్రోత్సహించారు.విద్యార్థులు జిల్లా విద్యాధికారిని సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని నిర్వాహకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పత్తి నర్సింలు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీల ఉసురు తగిలే రిజర్వేషన్ వ్యతిరేకి మాధవరెడ్డి ఓటమి

బీసీ ద్రోహి మాధవరెడ్డిని ఓడించిన కేశవపూర్ ప్రజలకు అభినందనలు..

బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ వెల్లడి



**విజేత: జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** మున్సిపల్ ఎన్నికలలో మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోనీ కేశవపూర్ వార్డు కౌన్సిలర్ బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన బీసీ రిజర్వేషన్ల వ్యతిరేకి బుట్టంగారి మాధవరెడ్డి బీసీల ఉసురు తగిలి ఓటమి పాలయ్యారని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీసీల నోటికాడు ముద్దను గుంజుకుని, బీసీలు తినే కంచంలో మన్ను పోసిన బీసీ ద్రోహి మాధవరెడ్డిని ఓటు అనే ఆయుధంతో ఓడించాలని బీసీ సంక్షేమ సంఘం ఇచ్చిన పిలుపును గౌరవించి కేశవపూర్ బీసీ, ఎస్సీ, ఎస్టీలు రిజర్వేషన్ లకు మద్దతు పలికే అగ్రకుల ప్రజాస్వామ్యవాదులు ఒక్కటై తగిన శాస్తి చేశారని, ఇందుకు తెలంగాణ రాష్ట్రంలోని మూడు కోట్ల మంది బీసీ ప్రజల తరఫున ఓడించిన కేశవపూర్ వార్డు ప్రజలకు మహేందర్ గౌడ్ అభినందనలు తెలియజేశారు. బీసీ రిజర్వేషన్ల వ్యతిరేకిని చేరదీసి గులాబీ కండువ కప్పి, బీ ఫామ్ చేతిలో పెట్టి..బీఆర్ఎస్ పార్టీ తరపున మాధవరెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహించిన చామకూర మల్లారెడ్డి ఇప్పటికైనా తక్షణమే బీసీ సమాజానికి క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీసీ సమాజం ముందు బీఆర్ఎస్ పార్టీని, మల్లారెడ్డిని దోషిగా నిలబెడతామని ఆయన హెచ్చరించారు. న్యాయమైన, ధర్మమైన బీసీ రిజర్వేషన్ల పెంపును భవిష్యత్తులో దయచేసి ఎవరు అడ్డుకోవద్దని, ఎవరైనా అడ్డుకోవాలని చూస్తే మెజార్టీగా ఉన్న బీసీలు ఖచ్చితంగా వాళ్లని బీసీ ద్రోహులుగా ప్రకటించి మాధవ రెడ్డిని ఏ విధంగా ఓడించామో అదే విధంగా రిజర్వేషన్ వ్యతిరేకులను కూడా రాజకీయంగా భూస్థాపితం చేస్తామని మహేందర్ గౌడ్ మరోసారి ఘాటుగా హెచ్చరించారు.

# ఎసిపికి విజయాన్ని అంకితం చేసిన మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్



**విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాల తర్వాత ఎన్నికల కౌంటింగ్ కేంద్రం శ్రీఇందు కళాశాల వద్ద బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచి రెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి(బంటి) మాట్లాడుతూ... ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో 24 వార్డులకు గాను 13 సీట్లు గెలుచుకుంటే కాంగ్రెస్ పార్టీ కేవలం 08 సీట్లుకు పరిమితమైందన్నారు. స్థానికంగా ఉన్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి వివిధ వ్యవస్థలు అన్నికూడా కాంగ్రెస్ పార్టీకి సహకరించి మిమ్మల్ని ఓడించడానికి ప్రయత్నం చేసిన కానీ మా మీద నమ్మకంతో, బిఆర్ఎస్ పార్టీ మీద నమ్మకంతో, మాజీ ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి పై నమ్మకంతో, కెసిఆర్ పై నమ్మకంతో ఇబ్రహీంపట్నంలో 13 వార్డులను గెలిపించడం జరిగింది. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కనీసం ఇకనైనా బుద్ధి తెచ్చుకోవాలి, ప్రజలు ఎందుకు చీకొడుతున్నారు మొన్న సర్పంచ్ ఎన్నికలలో ఎందుకు చీకట్టారో ఆయన కూడా అర్థం చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా గెలుపు కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా మమ్మల్ని ఓడించడానికి ఎంతో ప్రయత్నం చేసిన ఇబ్రహీంపట్నం ఏసిపికి ఈ విజయాన్ని అంకితం చేస్తున్నామన్నారు.

# ఘనంగా చిన్న గొట్టిముక్ల పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం!!



**విజేత,శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని చిన్న గొట్టిముక్కుల జిల్లా పరిషత్ హై స్కూల్లో శుక్రవారం రోజు ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. డీఈవోగా రోహిత్, ఎంఈఓ గా ఇన్షా, ప్రధానోపాధ్యాయులుగా సమీరా మరియు వివిధ ఉపాధ్యాయులుగా విద్యార్థిని విద్యార్థులు విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ బుచ్చానాయక్, ప్రధానోపాధ్యాయులుగా ప్రధానోపాధ్యాయులు ఇందుమతి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సుబ్బారెడ్డి,రాజేందర్ రెడ్డి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి





**విజేత మాసాయిపేట :** మెదక్ జిల్లా మాసాయి పేట మండల కేంద్రంలో గల ఎన్ హెచ్ 44 నడిరోడ్డులో చెట్ల తిమ్మాయిపల్లి క్రాసింగ్ వద్ద పులిగుట్ట తండా కి చెందిన మాలోత్ పవన్ అనే యువకుడు ఓవర్ స్పీడ్ తో వస్తున్న కోళ్ల డీసీఎం మోటార్ సైకిల్ కు ఢీకొనడంతో అక్కడికక్కడే యువకుడు మృతి చెందడం జరిగింది. ఇతను మాలోత్ కృష్ణ యొక్క కుమారుడుగా గుర్తించారు. సంఘటన స్థలాన్ని చేరుకున్న కుటుంబ సభ్యులు తన కుమారుని విగత జీవిగా చూసి కన్నీరు మున్నీరయ్యారు. ఒక గాని ఒక కొడుకు చేతికి వచ్చే సమయంలో చనిపోవడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. సంఘటన స్థలానికి చేగుంట పోలీసులు చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గతంలో కూడా ఈ క్రాసింగ్ వద్ద బ్రిడ్జ్ లేక నెలలో రెండు మూడు కేసులు నమోదవడం జరుగుతుంది. దయచేసి అధికారులు స్పందించి దీనికి శాశ్వత పరిష్కారం చేయగలరని గ్రామస్తులు కోరుచున్నారు.

## నూతన బ్యూటీ పార్లర్ షాప్ ను ప్రారంభించిన సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి



**విజేత, దేవరకొండ :** కొండమల్లేపల్లి పట్టణంలో లేడీస్ బ్యూటీ పార్లర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి హాజరై రిబ్బన్ కట్ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు విద్యా, వైద్యం, బిజినెస్, సామాజిక సేవా కార్యక్రమాలు, అన్ని రంగాలలో రాణించాలని వాళ్ల ప్రతిభను కనపరచాలని అన్నారు. బ్యూటీ పార్లర్ నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోడిదాల పద్మా వెంకటయ్య, వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు

## మర్కూక్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల భాషా దినోత్సవం




**విజేత గజ్వేల్ :** నైటింగేల్ ఆఫ్ ఇండియా, ఉత్తరప్రదేశ్ మాజీ గవర్నర్ గా వ్యవహరించిన సరోజినీ నాయుడు జన్మదినం సందర్భంగా ఆంగ్ల భాషా దినోత్సవాన్ని మర్కూక్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహించారు. ఈ కార్యక్రమం పాఠశాల ఇన్చార్జి ఉపాధ్యాయురాలు వందనా ఆంగ్ల ఉపాధ్యాయులు ఆర్ శ్రీనివాసరావు ఎం రమణారావు ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయులు పి.పద్మా రెడ్డి ఏ.నాగేశ్వరరావు, డి కృష్ణ పౌజియా మాధవి, బి.కవిత పి. కవిత ఎస్ డి.మునీర్, ఏ శ్రీలతల సహకారంతో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఆంగ్ల భాషా దినోత్సవం లో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు స్కిట్స్ డ్రామాస్ ఉపన్యాసాలు రోల్ ప్లేస్ ప్రదర్శన లు క్విజ్ పోటీలు నిర్వహించి వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులకు ఆంగ్లభాష ఉపాధ్యాయులు ఆర్ శ్రీనివాసరావు రమణారావులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## దేవరకొండ ఖీల్లాపై ఎగరేసిన కాంగ్రెస్ జెండా

ఎమ్మెల్యే కు ఘన సత్కారం



**విజేత,దేవరకొండ :** తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 11వ తేదీన నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల్లో దేవరకొండ మున్సిపాలిటీలో అత్యధిక స్థానాలను సాధించి కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ను శాలువాతో సత్కరించి విజయోత్సవాలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దేవరకొండ పట్టణ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ప్రజలతో నిరంతర సంబంధం కొనసాగించడం వంటి అంశాలే కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రధాన కారణమని తెలిపారు. ఎమ్మెల్యే బాలునాయక్ నాయకత్వంలో ప్రజల విశ్వాసం మరింత బలపడిందని పేర్కొన్నారు ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మాట్లాడుతూ దేవరకొండ ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా మరింత కృషి చేస్తామని తెలిపారు పట్టణ అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదల, పారదర్శక పరిపాలన కోసం నిబద్ధతతో పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ విజయం ప్రజలదేనని, ప్రతి కార్యకర్త శ్రమ ఫలితమని అన్నారు ఈ కార్యక్రమంలో దేవరకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కాప్రా జి హెచ్ ఎం సి లో నెలలు గడిచిన అందని బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్

బర్త్ అండ్ డెత్ వెరిఫికేషన్ సంబంధించిన ఆఫీసర్ కరువయ్యారు..

ఇప్పటికైనా అధికారులు సమయానికి సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేసి జారీ చేయాలి..




**విజేత, మేడ్చల్ మల్కాజ్గిరి ప్రతినిధి :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా మండలం కాప్రా నాచారం సర్కిల్ జిహెచ్ఎంసి లో కొన్ని రోజులుగా బర్త్ అండ్ డెత్ వెరిఫికేషన్ జరగడం లేదు. ఆఫీస్ లో అడిగితే ఎవ్వరు సరిగా రెస్పాన్స్ ఇవ్వడం లేదు గత కొన్ని సంవత్సరాలుగా ఎస్ ఎఫ్ ఐ, పైరవీలతో నామమాత్రం గా విదులను నిర్వహించడం జరుగుతుంది. అని బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్ కావలసినవారు. నెలల తరబడి ఆఫీస్ చుట్టూ తిరిగినా గాని వెరిఫికేషన్కు ఎవరు రాలేదు సర్టిఫికెట్ ఇవ్వలేదు అని ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటి వరకు ఒక్కరిని కూడా వెరిఫికేషన్ కోసం నియమించడం లేదు. సర్కిల్ మారిన ఆఫీసర్స్ మారిన ఆదే తిరు ఇది ఆధికారుల నిర్లక్ష్యంమా లేదా వాళ్లకు అందే ముడుపులు అందవు అనుకుంటున్నారో ఏమో మరి. దీనిని దృష్టిలో ఉంచుకొని శాఖకు సంబంధించిన వ్యక్తిని నియమించి జనన మరియు మరణ వివరాలు వెరిఫికేషన్ ఆఫీసర్ను నియమించి తుది జాబితా ఇవ్వవలసిందిగా కాప్రా మున్సిపల్ అధికారులను కోరడం జరిగింది. జనన ఓ మరణా సర్టిఫికెట్ల గురించి ఎవరు ఎన్నిసార్లు వచ్చి అడిగినా గాని తగిన సమాధానం దొరకడం లేదు. కావున దీనికి సంబంధించిన ఒక ఆఫీసర్ను నియమించి వెరిఫికేషన్ చేసి సర్టిఫికెట్లు అందించవలసిందిగా ప్రజలు కోరుతున్నారు.

## సమ్మర్ లో ప్రజలకు వాటర్ సమస్య లేకుండా చేయడమే నా లక్ష్యం

మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్

సొంత నిధులతో బోరు మోటర్ ఇప్పిచ్చిన బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆంగోత్ నాయక్



**విజేత మహేశ్వరం :** మహేశ్వరం గ్రామ పంచాయతీ లో సర్పంచ్ మునగపాటి నవీన్, 11/12/వార్డ్ లో రెండు బోర్లలో మోటార్లు దింపారు ,11 వార్డు లో అంగోతు రాజునాయక్, తన సొంత ఖర్చులతో బోరు మోటార్ ఇపించారు. 12వార్డు లో గ్రామపంచాయతీ నిధులతో మోటర్లు దించారు , ఈ కార్యక్రమంలో ఆంగోత్ రాజు నాయక్. ఉప సర్పంచ్ జోరాల రమేష్ . సీనియర్ నాయకులు కర్రోళ చంద్రయ్య. ఎన్ సుధీర్ గౌడ్ . వార్డ్ సభ్యులు సున్నం కృష్ణ . కాకి పరమేశ్ . ఆర్ చంద్రమౌళి .ఏ విరిబాబు. బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దుడ్డు క్రిష్ణ యాదవ్, ఆవుల కాడి శ్రీశైలం యాదవ్. ఆర్ జంగయ్య . మిద్దింటి సురేష్ . తేల్దిరి శ్రీశైలం యాదవ్. మిద్దిన్టి బీరప్ప. ఎం సిద్దు. కాకి నాగేష్. మిదింటి ప్రభాకర్. పేయ్యల కుమార్. కోడ్రా శివ. తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను సన్మానించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి





**విజేత నారాయణఖేడ్ :** నారాయణఖేడ్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచిన అభ్యర్థులను సన్మానించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులులి

కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచిన అభ్యర్థులలో
1)2వ వార్డులో గెలుపొందిన సురేఖ విట్టల్
2)4వ వార్డు దారం శంకర్ సెట్
3)5 వ వార్డులో గెలుపొందిన మహేష్ చౌహన్
4)6 వ వార్డులో గెలుపొందిన భగవాన్ లక్ష్మణ్
5)8వ వార్డులో గెలుపొందిన నగేష్ కుమార్ శేట్కర్
6) 9వ వార్డులో గెలుపొందిన బాణాపురం రాజు
7)10వ వార్డులో గెలుపొందిన ఫర్హానబేగం
8)11వ వార్డులో గెలుపొందిన రుక్మిణి గోపాల్ రెడ్డి
9)12వ వార్డులో గెలుపొందిన షారుఖాన్
10) 13 వ వార్డులో గెలుపొందిన మహేందర్కార్ వివేకానంద
11)14 వ వార్డులో గెలుపొందిన అజియా తరుణ్ణం

మొత్తం 15 స్థానాలకు గాను 11 స్థానాలను గెలిచి మరొకసారి నారాయణఖేడ్ గడ్డ కాంగ్రెస్ పార్టీ అడ్డ అని నిరూపించిన ఖేడ్ పట్టణ ప్రజలకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు కాంగ్రెస్ పార్టీ పై నమ్మకం ఉంచి ఇంత పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించినందుకు ఖేడ్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తాం అని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా ఆంగ్ల భాష దినోత్సవ వేడుకలు






**విజేత ఇల్లంతకుంట :** మండలంలోని అనంతారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం సరోజినీ నాయుడు జన్మదిన సందర్భంగా ఆంగ్ల భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,సరోజిని నాయుడు జీవితాన్ని నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.ఇంగ్లీష్ లాంగ్వేజ్ డే సందర్భంగా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో, సరోజిని నాయుడు సేవలను కొనియాడుతూ,భారత స్వతంత్ర పోరాటంలో ఆమె చూపిన తెగువ,ధైర్యం,సాహసాలు ఎంతో స్ఫూర్తిదాయకమని గుర్తుచేశారు.ఆమె రచించిన పద్యాలను,స్వతంత్ర భారతదేశంలో మొట్టమొదటి మహిళ గవర్నర్గా కూడా పనిచేశారని ప్రత్యేకంగా గుర్తుచేశారు.అలాగే,వారి తల్లి కూడా సరోజిని లాగే గొప్ప కవయిత్రి అని పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా ఆమె జయంతినీ జాతీయ మహిళా దినోత్సవంగా జరుపుకుంటున్నది కూడా తెలియజేశారు.కార్యక్రమంలో విద్యార్థుల కోసం డ్రాయింగ్,ఉపన్యాస,వ్యాసరచన,పోస్టర్ రూపకల్పన వంటి వివిధ పోటీలు నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా పాఠశాలలో ఇంగ్లీష్ బోధన చెప్పే కవిత టీచర్ ను శాలువాతో సన్మానించి,టీచర్ బోధన వల్లే విద్యార్థులు ఇంగ్లీషులో మండల,జిల్లా స్థాయిలలో ఎన్నో ప్రథమ స్థానాలను సాధించి పాఠశాలకు,తల్లిదండ్రులకు,గ్రామానికి ఎంతో గర్వాన్ని ఇచ్చాయని తెలిపారు.అనంతరం కవిత మాట్లాడుతూ,విద్యార్థులు ఇంగ్లీష్ భాషలో తమ నైపుణ్యాలను మెరుగుపరచడం,సృజనాత్మకతను ప్రదర్శించడం ఎంతో సంతోషాన్ని ఇస్తుంది.పోటీల్లో సాధించిన విజయం వారి శ్రద్ధ,సాధన ఫలితం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పి.ఎస్ హెచ్ఎం సత్యనారాయణరెడ్డి,ఉపాధ్యాయులు పాఠశాల సహాయకులు జమున,ఖుద్దుస్,ప్రవీణ్,శ్రీదేవి,నర్సయ్య,పద్మ తో పాటు విద్యార్థిని,విద్యార్థులు, పాల్గొన్నారు.

## విజయవంతంగా సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడా పోటీలు





**విజేత, గణపురం :** గణపురం మండలం చెల్పూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన సీఎం కప్ 2026 జిల్లా స్థాయి క్రీడా పోటీలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ క్రీడా పోటీలకు ముఖ్యఅతిథిగా ఎక్సైజ్ సూపరింటెంట్ శ్రీనివాస్, పలిమెల ఎంపీడీవో, మహా ముత్తారం ఎంఈఓ రవీందర్ రెడ్డి,పాల్గొని క్రీడాకారులకు బహుమతుల ప్రధానం చేశారు.ఈ క్రీడా పోటీల్లోకబడ్డీ,ఖోఖో,వాలీబాల్,బాక్సింగ్, వివిధ క్రీడలను రెండు రోజులుగా నిర్వహించడం జరిగిందని డివైస్ ఓ చిర్ర రఘు తెలిపారు. ఖో ఖో బాయ్స్ కాటారం మండలం మొదటి బహుమతి, ఖోఖో గర్ల్స్ మొదటి బహుమతి కాటారం టీం, కబడ్డీ మెన్స్ గణపురం మండలం టీం, కబడ్డీ ఉమెన్స్ టీం కాటారం మండలం, వాలీబాల్ బాయ్స్ కాటారం మండలం, వాలీబాల్ గర్ల్స్ భూపాల్ పల్లి మండలం, గెలుపొందారు.ఈ క్రీడా పోటీలలో ఉత్తమ ప్రదర్శన కనబరిచి గెలిచిన జట్టులోని క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో పాల్గొంటారని తెలిపారు. ఈ క్రీడలు గ్రామీణ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయికి క్రీడాకారులను తీర్చిదిద్దడానికి సీఎం కప్ ఎంతో ఉపయోగపడుతుందని ఈ క్రీడలు లలో నైపుణ్యం కనబరిచిన క్రీడాకారులు మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చేల్పూర్ గ్రామ సర్పంచ్ రజిత రవీందర్, ఉప సర్పంచ్ మలాల్ రావు, పాఠశాల హెచ్ఎం అశోక్, పేట సెక్రెటరీ సిరంగి రమేష్, ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ జైపాల్, ఆర్గనైజర్ సెక్రెటరీ సాంబరాజు, సంపత్ రావు, కొత్త వెంకన్న, పాఠశాలలోని ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు, వ్యాయామ పీడీలు, పీటీలు విద్యార్థులు పాల్గొన్నారు.

## నాలా బఫర్ జోన్ లో ముచ్చటగా మూడో స్లాబ్ కి రంగం సిద్ధం

**విజేత, మేడ్చల్ మల్కాజ్గిరి ప్రతినిధి :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా మండలం పరిధిలోని కాప్రా ఊరా చెరువు నుండి ప్రాయానిస్తున్న నాలా సంబంధించి కాప్రా-సాకేత్ ప్రధాన దారి ప్రక్కన నిర్మిస్తున్న జి+4 భవన నిర్మాణం ముచ్చటగా మూడో స్లాబ్ వెయ్యడానికి సిద్ధంగా ఉంది. ఇట్టి నిర్మాణం నాలా బఫర్ జోన్ లో ఉందని ఇరిగేషన్ శాఖ వారు కాప్రా రెవెన్యూ అధికారుల ఫిసికల్ ఎంక్వయిరీ తరువాత ఇచ్చిన సమాచారం ప్రకారం పూర్తి నిర్మాణమే బఫర్ జోన్ లో ఉందని హైడ్రా కు తేది 09/01/2026 నాడే లేఖ పంపినా విషయం మరియు బిల్డింగ్ సంబంధిత వారు హైకోర్ట్ కు వెళ్లిన విషయం కూడా తెల్సిందే. కోర్ట్ లో ఎవ్వరికి ఎలాంటి ఆర్డర్స్ లేవు ముఖ్యంగా కోర్ట్ కు వెళ్లిన బిల్డింగ్ ఓనర్ కు ఈ క్రమంలో భవన నిర్మాణం పనులు మాత్రం ఆగడం లేదు ఇక్కడ ముఖ్యమైన విషయం ఏమేమిటంటే తేది 03/02/2026 నాడు ఇరిగేషన్ శాఖ ఉప్పల్ జోనల్ మరియు కాప్రా డిప్యూటీ కమీషనర్ లకు పంపిన లేఖ సారాంశం ఇట్టి నిర్మాణం బఫర్ జోన్ లో వస్తుందని కావున అవసరమైన చర్యలు తీసుకోవాలని ఉన్నపటికీ నేటి వరకు స్పందించని ఉప్పల్ జోన్ మరియు కాప్రా సర్కిల్ జి హెచ్ ఎం సి అధికార సిబ్బంది. జోనల్ అధికారులకు సంప్రదించగా సర్కిల్ అధికారులపై నెట్టడం సర్కిల్ అధికారులను సంప్రదించగా అదే పనిలో ఉన్నాం త్వరలో సందర్శిస్తాం స్పందిస్తాం అన్ని తెలపడం కేవలం కాలయాపనే అన్ని అర్థం అవుతున్న సందర్భం. ఈ జి+4 భవన నిర్మాణం మాత్రం ఆగకపోవడం జి హెచ్ ఎం సి అధికారుల పనితీరుకు నిదర్శనం. అసలు ప్రజా ప్రభుత్వం లో ఈ నాలా బఫర్ జోన్ కాపాడబడుతుందా? అనే సందేహం నాలో మొదలైనది అనుమానం.రానున్న రోజుల్లో పూర్తి విషయాలు హై కోర్ట్ కు (ఫ్రా 168/2026) దృష్టికి తీసుకు వెళ్ళాలి.






## ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్












కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ కొనసాగిన ఓట్ల లెక్కింపు

**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** మున్సిపల్ ఎన్నికలలో కీలకమైన ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిజామాబాద్ జిల్లాలో ప్రశాంతంగా కొనసాగింది. జిల్లాలోని నిజామాబాద్ నగర పాలక సంస్థతో పాటు ఆర్మూర్, బోధన్, భీంగల్ మున్సిపాలిటీల పరిధిలో పోలైన ఓట్లను సంబంధిత కౌంటింగ్ కేంద్రాల్లో కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ శుక్రవారం లెక్కింపు జరిపారు. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కౌంటింగ్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో కొనసాగగా, బోధన్ మున్సిపల్ కౌంటింగ్ విజయ మేరీ హైస్కూల్ లో, ఆర్మూర్ మున్సిపల్ ఓట్ల లెక్కింపు ఆర్మూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, భీంగల్ మున్సిపాలిటీ ఓట్లను భీంగల్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో కొనసాగింది. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి నేతృత్వంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, ఎన్నికల అబ్జర్వర్ సీహెచ్. సత్యనారాయణ రెడ్డి, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఇతర జిల్లా అధికారులు కౌంటింగ్ ప్రక్రియను నిశిత పర్యవేక్షణ జరిపారు. ఉదయం 7.00 గంటల నుండే కౌంటింగ్ కోసం సన్నాహాలు చేపట్టారు. ఎన్నికల పరిశీలకులు, అభ్యర్థులు, వారి ఏజెంట్ల సమక్షంలో కలెక్టర్ నేతృత్వంలో కౌంటింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ నిర్వహించి, ఆ జాబితా ప్రకారంగా సిబ్బందిని ఆయా టేబుళ్ల వద్ద ఓట్ల లెక్కింపు బాధ్యతలు కేటాయించారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించిన మీదట, స్ట్రాంగ్ రూమ్ ల నుంచి క్రమ సంఖ్యలో బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ హాళ్లకు తరలించి, ఓట్లను లెక్కిస్తూ రౌండ్ల వారీగా ఫలితాలను వెల్లడించారు. ముందస్తుగానే టేబుళ్ల వారీగా కౌంటింగ్ సూపర్వైజర్లు, సహాయకులు, సూక్ష్మ పరిశీలకులతో పాటు స్ట్రాంగ్ రూంల నుండి వెంటదివెంట బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ హాళ్లకు తరలించేలా అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేశారు. ఎన్నికల సంఘం నిబంధనలను తు.చ తప్పకుండా పాటిస్తూ, జాగ్రత్తగా ఓట్ల లెక్కింపు జరుపుతూ ఫలితాలు వెల్లడించారు. మధ్యాహ్నం సమయానికే జిల్లాలోని బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీల ఓట్ల లెక్కింపు పూర్తవగా, అత్యధికంగా 60 డివిజన్లు కలిగి ఉండడం వల్ల నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కౌంటింగ్ ప్రక్రియ సాయంత్రం వరకు కూడా కొనసాగింది. అన్ని అంశాలను సరిచూసుకున్న మీదట రిటర్నింగ్ అధికారులు ఒక్కో రౌండ్ వారీగా ఫలితాలను వెల్లడించారు. గెలుపొందిన అభ్యర్థులకు రిటర్నింగ్ అధికారులు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. కాగా, కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, ఇతర ఉన్నతాధికారులు కౌంటింగ్ కేంద్రాలను సందర్శిస్తూ, ఓట్ల లెక్కింపు ప్రక్రియను పర్యవేక్షించారు. కౌంటింగ్ కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాలలో గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసి, నిషేధాజ్ఞలు అమలు చేశారు. కౌంటింగ్ కేంద్రం లోనికి ఇతరులెవరిని అనుమతించలేదు. కౌంటింగ్ సిబ్బందితో పాటు వివిధ బాధ్యతలు నిర్వర్తించిన సిబ్బందికి ఎంట్రీ పాసులు జారీ చేసినప్పటికీ, వారిని సైతం క్షుణ్ణంగా తనిఖీలు చేసి కౌంటింగ్ విధులకు పంపించారు. సెల్ ఫోన్ లు, వీడియోలు, కెమెరాలను నిషేధించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు కౌంటింగ్ ప్రక్రియ సందర్భంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా ట్రాన్స్కో సిబ్బంది చర్యలు తీసుకున్నారు. పకడ్బందీ ఏర్పాట్ల నడుమ అభ్యర్థులు, వారి ఏజెంట్ల సమక్షంలో పూర్తి పారదర్శకంగా, ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియను జరిపించారు.

## చొప్పదండి మున్సిపాలిటీ 11వ వార్డులో ఘన విజయం సాధించిన పిట్టల వెంకటేష్



**విజేత చొప్పదండి:** చొప్పదండి మున్సిపాలిటీ 11వ వార్డు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిపిట్టల వెంకటేష్ 576ఓట్ల సాధించి ఘన విజయం సాధించారు. ఈ విజయంతో వార్డు ప్రజల్లో ఆనందోత్సాహాలు వ్యక్తమయ్యాయి. ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున చేరుకొని అభినందనలు తెలిపారు. మిఠాయిలు పంచుకుంటూ, నినాదాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. వార్డు ప్రజలు ఈ విజయాన్ని తమ విజయంగా భావించారు.అలాగే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లొ మేడిపల్లి సత్యం ఘనంగా సన్మానం చేసారు ఈ సందర్భంగా మాట్లాడిన పిట్టల వెంకటేష్ తనను నమ్మి గెలిపించిన ప్రతి ఒక్క కార్యకర్తకు, ప్రతి ఓటరుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంట వార్డు అభివృద్ధి కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాల రాణించాలి

కరస్పాండెంట్ నిరంజన్ రెడ్డి.



**విజేత దేవరకద్ర :** దేవరకద్ర మండల పరిధిలోని డొక్కుర్ సమీపం దగ్గర ఉన్న తపవాన్ హైస్కూల్ శుక్రవారం పాఠశాల వార్షికోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటుఅన్ని రంగాలలో రాణించాలన్నారు. అనంతరం వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులు వివిధ వేషధారణలతో ఆటపాటలతో ముత్యాలు చేస్తూ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల సంబరాలు..

**విజేత దేవరకద్ర :** దేవరకద్ర మున్సిపాలిటీ పరిధిలోని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డులకు కాంగ్రెస్ పార్టీ ఆరు కౌన్సిలర్లు. గెలుపొందడంతో దేవరకద్ర పాత బస్టాండ్ దగ్గర బాణాసంచా కాల్చి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపాలిటీ కేంద్రంలో కాంగ్రెస్ జెండా విజయకేతనం ఎగరవేసింది









**విజేత,ఆర్మూర్ :** ఆర్మూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్కు 19, బిజెపికి 8,ఎంఐఎం 1, బిఆర్ఎస్ 5 ఆర్మూర్ మున్సిపాలిటీ కేంద్రంలో వచ్చాయి మొత్తం కౌన్సిలర్ సీట్లు 36 వీటిలో కాంగ్రెస్కు అత్యధిక మెజార్టీ రావడంతో ఆర్మూర్ మున్సిపాలిటీ కేంద్రంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం జరిగింది. చైర్మన్ వైస్ చైర్మన్ లను ఎన్నుకోవడం జరుగుతుందని ఆర్మూర్ కాంగ్రెస్ ఇంచార్జ్ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి తెలిపారు.

## భీంగల్ మున్సిపాలిటీ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగిరింది



**విజేత, బాల్కొండ :** బాల్కొండ నియోజకవర్గ కేంద్రంలోని భీమ్గల్ మున్సిపాలిటీ కేంద్రంలో ప్రజల ఆశీర్వాదంతో కార్యకర్తల కష్టంతో నిజాయితీ రాజకీయానికి వచ్చిన ఘన విజయం ఇది బాల్కొండ మండల కేంద్రంలో బాల్కొండ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ సంబరాలు నిర్వహించడం జరిగింది.భీంగల్ ప్రజలకు కృతజ్ఞతలు గెలిచిన అభ్యర్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు ప్రజలు తెలిపారు.చివరిదాకా పోరాడిన ప్రతి కార్యకర్తకు సెల్యూట్ భీంగల్ గెలుపు బాల్కొండ గర్వం గర్వమని భీమ్గల్ మున్సిపాలిటీ ప్రజలు పేర్కొన్నాను ఇందులో కాంగ్రెస్కు ఎనిమిది స్థానాలు బిఆర్ఎస్కు నాలుగు స్థానాలు వచ్చినవి.ఈ ప్రజల అంతిమ తీర్పులో ఇది ప్రజావ్యమాన్ని బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి తెలిపారు.

## శివార్ వెంకటాపూర్ లో జీపీడీపీ గ్రామ సభ



**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం శివార్ వెంకటాపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక జీపీడీపీ పైగ్రామ సర్పంచ్ మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షులు తుమ్మల కనకయ్య ముదిరాజ్అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు.ఈ గ్రామ సభలో వాటర్ విద్యుత్ వీధి దీపాలు డ్రైనేజీ సీసీ రోడ్లు వంటి వివిధ సమస్యల గురించి చర్చించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తుమ్మల కనకయ్య మాట్లాడుతూ గ్రామంలో ఏ సమస్య ఉన్న గ్రామంలోని సమస్యలను దశల వారీగాతీరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ పుట్ట మానస ప్రకాష్, వార్డు సభ్యులు బచ్చల శ్రీనివాస్ పుట్ట యాదమ్మ సత్యనారాయణ, బొక్కి పర్వతలు, పుట్ట మహిపాల్, గడ్డం జీవన్,దర్శనాల అనిల్,కార్యదర్శి నవ్య నాయకులు సత్తయ్య, కిష్టయ్య, యాదగిరి,ముత్యాలు,సతీష్ జహంగీర్, దయానంద్,బాబు సత్తయ్య, నర్సింగరావు, ప్రసాద్ శంకర్,నర్సింలు కుమార్,పోచయ్య వెంకటేష్ గ్రామ ప్రజలుతదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రానికి దాతలు సహకారం ఉండాలి





**విజేత,రాయికల్ :** రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలోని 3వ అంగన్వాడీ కేంద్రానికి 'క్రెడిట్ యాక్సిస్ గ్రామీణ్ లిమిటెడ్' సంస్థ అధికారులు ఫ్రీ స్కూల్ చిన్నారులకు 20 చిన్న ప్లాస్టిక్ కుర్చీలు,బాలింతలకు 4 పెద్ద ప్లాస్టిక్ కుర్చీలు,చిన్నారులకు 2 పెద్ద కార్పెట్లు శుక్రవారం వితరణ చేసినట్లు జగిత్యాల జిల్లా ఐసిడిఎస్ సిడిపిఓ మమత తెలిపారు. ఈ సందర్భంగా రీజినల్ మేనేజర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రానికి సహకారం అందించడం సంతోషంగా ఉందన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు ప్రభుత్వ సహకారంతోపాటు దాతల సహకారం తప్పనిసరి అన్నారు.అంగన్వాడీ కేంద్రాలకు దాతలు ప్రోత్సాహకాలు అందించడం వల్ల మరింత ముందుకెళ్తాయని పేర్కొన్నారు.కాగా చిన్నారులు,తల్లులు, అంగన్వాడీ సిబ్బంది వారు అందించిన చేయూతకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా మేనేజర్ నరసింహ, ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధా,అంగన్వాడి టీచర్ గంగు,ఆయా, చిన్నారులు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## ఫారెస్ట్ అధికారుల తనిఖీల్లో పట్టుబడిన కట్టెల లోడు







**విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలం సిరిగిరిపురంలో ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 61అక్రమంగా చెట్లను నరికివేయించి డీసీఎం లో తరలిస్తుండగా మహేశ్వరం గేట్ వద్ద తనిఖీల్లో భాగంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఫ్ఆర్ఓ తనిఖీ చేసి ఫారెస్ట్ ఆఫీసర్ కట్టెల రోడ్డుతో వెళ్తున్న డీసీఎం ను అదుపులోకి తీసుకున్నారు, వాటిలో వేప, తుమ్మ ,టేకు ,వంటి వివిధ రకాల 15 నుండి 20 సంవత్సరాల చెట్లను గుర్తించి 30 నుంచి 40 పెద్ద పెద్ద చెట్లను గుర్తించడం జరిగింది. ఒక డీసీఎం పట్టుకోగా ఇంకొక డీసీఎం మొక్కలను నరికిన స్థలములనే గుర్తించిన ఫారెస్ట్ అధికారులు.

## అభివృద్ధి ఓడింది, అరాచకం గెలిచింది



**విజేత, ఆర్మూర్ :** అడుగడుగునా అధికార దుర్వినియోగం ఎక్కడ చూసినా డబ్బు, మద్యం,బెదిరింపులు రాజకీయాలు వీటన్నింటినీ తట్టుకుని పోరాడిన బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలకు ధన్యవాదాలు బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అడుగడుగునా అధికారదుర్విని యోగం, డబ్బు రాజకీయాలు, బెదిరింపులను తట్టుకుని బీఆర్ఎస్ పోరాడిందని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అప్రజాస్వామిక చర్యల వల్ల అభివృద్ధి ఓడింది, అరాచకం గెలిచింది అని ఆయన శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మంత్రులు సహా యావత్ ప్రభుత్వ యంత్రాంగం ఒక్కటై కొట్లాడినా మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ను నిలవరించలేకపోయారని ఆయన అన్నారు. కాంగ్రెస్ సాధించిన దొడ్డిదారి విజయం అప్రజాస్వామిక పాలనకు చెంపపెట్టు అని ఆయన అభివర్ణించారు. ఎక్కడ చూసినా డబ్బు, మద్యం బెదిరింపులతో కాంగ్రెస్ విలువలను మంటగల్పిందని, పోలీసులు పూర్తిగా కాంగ్రెస్ కార్యకర్తల మాదిరిగా వ్యవహరించి ఆకృత్యాలకు పాల్పడ్డారని ఆయన మండిపడ్డారు. వీటన్నింటినీ తట్టుకుని పోరాడిన బీఆర్ఎస్ కాంగ్రెస్, బీజేపీ లకు వణుకు పుట్టించిందన్నారు. అరాచకాలు, అక్రమాలకు భయపడకుండా మున్సిపల్ ఎన్నికల్లో వీరోచితంగా పోరాడిన పార్టీ నేతలు, కార్యకర్తలకు ధన్యవాదాలు అని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. దాదాపు 720కి పైగా వార్డుల్లో బీఆర్ఎస్ గెలుపు సాధించడం యాదృచ్ఛికం కాదన్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వంపై రోజురోజుకూ పెరుగుతున్న ప్రజావ్యతిరేకతకు నిలువెత్తు నిదర్శనం అని ఆయన పేర్కొన్నారు.పల్లెలు, పట్టణం తేడా లేకుండా రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి మందగించిందని జీవన్ రెడ్డి విమర్శించారు. ఎన్నికల హామీలు గాలిలో కలిపి, సంక్షేమ పథకాలను అటకెక్కించిన పాపం ఊరికే పోదన్నారు. అందుకే పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో అధికార పార్టీకి ఓటు అనే ఆయుధంతో ప్రజలు బుద్ధి చెప్పారని ఆయనచెప్పారు.కాంగ్రెస్‌ను గద్దె దించే శక్తి ఒక్క బీఆర్ఎస్ కు మాత్రమే ఉందని, భవిష్యత్తులో అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే అని మొన్న పంచాయితీ ఫలితాలు, నేడు మున్సిపల్ ఫలితాలు కుండబద్దలు కొట్టినట్టు రుజువు చేశాయని జీవన్ రెడ్డి స్పష్టం చేశారు.

## పురపాలక సంఘంఎన్నికలలో పట్టణ ప్రజల తీర్పు

రాయికల్‌లో "బీజేపీ" కి అధిక స్థానాలు

12 వార్డుల్లో ' 5స్థానాలు బిజెపి కైవసం'



**విజేత రాయికల్ :** రాయికల్ మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీగట్టిపోటీనిచ్చి విజయ్ దుందుభి మోగించింది. మొత్తం 12 వార్డుల్లో 5 స్థానాలను బిజెపి గెలుచుకుని ఆధిక్యం సాధించింది. బీఆర్ఎస్ 3, కాంగ్రెస్ 3 స్థానాల్లో విజయం సాధించగా, ఒక స్థానంలో స్వతంత్ర అభ్యర్థి గెలుపొందారు.1వ వార్డులో తోపారపు ప్రశాంతి (బీజేపీ), 2వ వార్డులో కటకం రవి (బీఆర్ఎస్), 3వవార్డులో రాకేశ్‌నాయక్ (కాంగ్రెస్), 4వ వార్డులో తురగ సౌజన్య (బీఆర్ఎస్),5వ వార్డులో కునారపు మానస (బీజేపీ), 6వ వార్డులో వేముల మానిక (బీజేపీ), 7వ వార్డులో ఎలిగేటి లతిక (బీఆర్ఎస్), 8వ వార్డులో పల్లికొండ గంగాధర్ (కాంగ్రెస్), 9వ వార్డులో బత్తిని మహేశ్వరి (స్వతంత్ర),10వ వార్డులో మచ్చ గంగాలక్ష్మి (కాంగ్రెస్), 11వ వార్డులో పుర్రె శ్రీధర్ (బీజేపీ),12వ వార్డులో కల్లెడ ధర్మపురి (బీజేపీ) ఘనవిజయం సాధించారు.పట్టణంలో బీజేపీకి లభించిన అధిక స్థానాలు రాయికల్ పురపోరు రాజకీయాల్లో మార్పుకు నాంది పలికాయి.

## నందు పల్లి గ్రామ ముస్లిం వెల్ఫేర్ సొసైటీ ఎకిగ్రీవంగా ఎన్నిక

షేక్ హాజీ బాబా మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షుడు



**విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలం నందు పల్లి గ్రామంలో ముస్లిం వెల్ఫేర్ సొసైటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా, ముఖ్యఅతిథిగా పాల్గొని నందు పల్లి గ్రామ ముస్లిం వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షునిగా షేక్ ఎజాస్, ఉపాధ్యక్షునిగా మహమ్మద్ సాదిక్, ప్రధాన కార్యదర్శిగా షేక్ ఖాజ పాషా, కార్యదర్శిగా షేక్ హబీబ్, కోశాధికారిగా మమ్మద్ ఖయ్యూం ఖాన్, కార్యవర్గ సభ్యులుగా మహమ్మద్ షాబు, మహమ్మద్ ఖాజాపాషా, సలహాదారులుగా మహమ్మద్ సాబీర్, మొహమ్మద్ సలీమ్ మియా, మొహమ్మద్ అబ్దుల్ కరీం, మహమ్మద్ గౌస్ ఖాన్, మహమ్మద్ ఖాజా మియా, సయ్యద్ అలీ. మహమ్మద్ రియాసత్ ఖాన్, మహమ్మద్ ఉస్మాన్ మియా, షేక్ ఉస్మాన్, మహమ్మద్ అజీజ్, మొహమ్మద్ ఖలీల్ అహ్మద్, మహమ్మద్ అన్ను బాబా, మహమ్మద్ ఇస్మాయిల్, మహమ్మద్ ఫకీర్ పాషా, తదితరులను ఎన్నుకున్నామని మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా అన్నారు, ఈ కార్యక్రమంలో మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల ఉపాధ్యక్షులు మొహమ్మద్ సాబీర్,ప్రధాన కార్యదర్శి మహమ్మద్ జలాలుద్దీన్, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల్ నాయకులు మహ్మద్ ఆరిఫ్, మొహమ్మద్ యూసుఫ్, మహమ్మద్ హబీవద్దీన్. మహమ్మద్ వాజిద్. నందు పల్లి గ్రామ మజీద్ ఇమామ్ మహమ్మద్ ఫుల్ ఖాన్ . గ్రామ పెద్దలు మహమ్మద్ అజర్. షేక్ గౌస్. షేక్ ఆరిఫ్ పాషా. షేక్ ఆసిఫ్. షేక్ అమ్జాద్. సయ్యద్ ఆసిఫ్. మొహమ్మద్ అన్వర్. మహ్మద్ అయుబ్ ఖాన్. షేక్ ఖాజా పాషా. తదితరులు పాల్గొన్నారు,

## పాములపర్తిలో అభివృద్ధి ప్రణాళికపై గ్రామ సభ




**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక పై శుక్రవారం రోజు గ్రామ సర్పంచ్ దుబ్బాసి భవాని బాలకిషన్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు.ఈ గ్రామ సభలో ఉప సర్పంచ్ జట్టు సుధాకర్ వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ సభలో వాటర్,విద్యుత్ వీధి దీపాలు,డ్రైనేజీ,సీసీ రోడ్లు వంటి వివిధ సమస్యల గురించి చర్చించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దుబ్బాసి భవాని బాలకిషన్,ఉపసర్పంచ్ జుట్టు సుధాకర్ మాట్లాడుతూ గ్రామంలో ఏ సమస్య ఉన్న గ్రామంలోని సమస్యలను దశల వారీగా తీరుస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ప్రవీణ్, జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు లాతీసైదా,ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు నర్సింలు,వార్డు సభ్యులు చిన్న బోయిన మల్లేశం,మ్యాకాల శ్రీనివాస్,దండు కరుణాకర్,దేగల ప్రభాకర్,నిరుడి రాజు,చెక్కల వరలక్ష్మి స్వామి,తాడూరి నవనీతలక్ష్మణ్,కొండనోళ్ళ లక్ష్మి,ఊళ్లే లావణ్య,కొండనోళ్ళ లక్ష్మి వారితో పాటు పాములపర్తి కరుణాకర్,కుమ్మరి రాజు బాలస్వామి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సరోజినీ నాయుడు జయంతి వేడుకలు



**విజేత,రాయికల్ :** రాయికల్ మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో సరోజినీ నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని ఆంగ్లభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస,పోస్టర్ మేకింగ్ క్విజ్ పోటీలను నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ సందర్భంగా మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు మాట్లాడుతూ స్వర్గీయ సరోజినీ నాయుడు మనకు స్వాతంత్రం రావడానికి పోరాటం చేసిన గొప్ప మహిళ అని అన్నారు. జాతివేరని దేశం వేరని నువ్వు వేరని విడిగా ఉండకు నీకు జరిగితే దేశానికి జరిగినట్టే దేశం అనుభవించే బానిసత్వం నీవు అనుభవించవలసినదే అంటూ దేశమంతా తిరిగి దేశభక్తి నూరిపోసిన గొప్ప మహిళా అని అన్నారు సరోజినీ నాయుడు మంచి సాహిత్యరచనలు చేసి కవిగా గుర్తింపు తెచ్చుకుంది. ఆమె చేసిన సాహిత్య కృషికి గాంధీజీ నైటింగేల్ ఆఫ్ ఇండియా గా గుర్తింపు ఇచ్చారు. ఆంగ్లంపై మక్కువ ఎక్కువగా ఉండడం వల్ల భారతీయ సంస్కృతిని ప్రపంచవ్యాప్తంగా తన ఆంగ్ల భాష ద్వారా వ్యాపింపజేసింది. ఫిబ్రవరి13 జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశమంతా ఆంగ్లభాష దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంగ్లభాష ఉపాధ్యాయులైన మండలోజు రవీందర్,సామల్ల గంగాధర్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పొన్నం రమేష్,సత్యనారాయణ, గంగాజమున,అలీ రాజా, తిరుమల,వనిత,పద్మజ, నాగరాజు,శ్రీకాంత్,యాస్మిన్, ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర హైస్కూల్లో ఘనంగా సరస్వతి వార్షికోత్సవం





**విజేత,బాల్కొండ :** బాల్కొండ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర హైస్కూల్లో సరస్వతీ విగ్రహ ప్రతిష్టాపన వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా యజ్ఞము నిర్వహించి గణేష్ విగ్రహాన్ని పున ప్రతిష్టించారు. పాఠశాలలో అమ్మవారి వార్షికోత్సవం ఘనంగా నిర్వహించి పాఠశాల విద్యార్థులకు అన్న ప్రసాదం అందించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ కే రామలక్ష్మి, వెంకటేశ్వర హై స్కూల్ హెడ్ మాస్టర్ కే సుబ్బారెడ్డి, మదర్ థెరిసా హైస్కూల్ హెడ్ మాస్టర్ నర్సింహారెడ్డి లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు
# పరిక్ష ప్యాడ్లు, పెన్నుల పంపిణీ




**విజేత మరిపెడ :** మరిపెడ మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్న కొమ్ము లోకేష్ జన్మదినం సందర్భంగా శుక్రవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులు, పదోవ తరగతి విద్యార్థులకు జామెట్రీ బాక్సులు అందజేశారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ విద్యతోనే బంగారు భవిష్యత్తు సాధ్యమవుతుందని, విద్యార్థి దశనుంచే లక్ష్యాన్ని ఎంచుకొని ఆ దిశగా పట్టుదలతో కృషి చేయాలన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు తరగతిగదుల్లోనే నిర్మాణమవుతుందన్నారు. ప్రతి విద్యార్థి శ్రద్ధగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదుగాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శశిధర్, ఉపాధ్యాయులు, స్నేహితులు చింతపల్లి లింగన్న, బోర సతీష్, కోడి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# వేదాంతపురంలో 'డ్రై డే ఫ్రైడే' పై అవగాహన కార్యక్రమం



**విజేత, పినపాక :** పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వేదాంతపురం గ్రామంలో 'డ్రై డే ఫ్రైడే' కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించేందుకు ప్రజల్లో చైతన్యం కల్పించారు. పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ వేణు ఆదేశాల మేరకు హెచ్ఈఓ హనుమంతు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. గ్రామంలోని ఇళ్ల వద్ద నీరు నిల్వ ఉండే ప్రదేశాలను పరిశీలించి, ప్రతి శుక్రవారం ఇంటి పరిసరాలను శుభ్రపరచాలని సూచించారు. కూలింగ్ బాక్సులు, పాత టైర్లు, గ్లాసులు, ట్యాంకులు వంటి చోట్ల నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు వివరించారు. దోమల పెరుగుదలను అరికట్టేందుకు ప్రతి కుటుంబం 'డ్రై డే' పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పార్వతి, ఆశ వర్కర్ సంధ్యతో పాటు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు గడ్డపారలు, తట్టల పంపిణీ



**విజేత, పినపాక :** పినపాక మండలం ఉప్పాక గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకం కూలీలకు అవసరమైన గడ్డపారలు, తట్టలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కూలీలకు పనిముట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఉప్పాక సర్పంచ్ మట్ట బాబురావు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ కూలీలకు నిరంతర ఉపాధి కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. కూలీలు పనిలో నాణ్యతతో పాటు సమయపాలన పాటించాలని సూచించారు. గ్రామాభివృద్ధిలో ఉపాధి హామీ పనులు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ఉప సర్పంచ్ కోడం రామ్మోహన్ రావు మాట్లాడుతూ కూలీలకు అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు గ్రామపంచాయతీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఏ సురేష్, కార్యదర్శి అరుణశ్రీ, గ్రామ పెద్దలు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల ఫలితాలలో చొప్పదండి మున్సిపల్ పీఠాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకుంది




**విజేత చొప్పదండి :** చొప్పదండి మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మున్సిపల్ కమిషనర్ మనోహర్ ఆధ్వర్యంలో ఎన్నికల ఫలితాలను అధికారులు కౌంటింగ్ నిర్వహించారు. ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభమైన కౌంటింగ్ లో మొదట పోస్టల్ బ్యాలెట్ ను లెక్కించారు. పోస్టల్ బ్యాలెట్ ఫలితాలను అధికారులు వెల్లడించారు. పోస్టల్ బ్యాలెట్ లలో 14 వార్డులలో వచ్చిన మొత్తం ఓట్లు 84, బిఆర్ఎస్ కు 15, కాంగ్రెస్ కు 40, బిజెపికి 28 వచ్చాయి. అనంతరం ఎన్నికలలో పోటీచేసిన పార్టీల వారీగా అధికారులు లెక్కింపు మొదలుపెట్టగా అభ్యర్థులు ఉత్కంఠ భరితంగా దడ పుట్టింది. 1 వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి అయిన వడ్లూరి సరితకు409 ఓటు రాగా సమీప బిజెపిఅభ్యర్థి అయిన పెంచికల రమాదేవి కి 178 ఓట్లు రాగా, 231 ఓట్ల తేడాతో కాంగ్రెస్ అభ్యర్థి వడ్లూరి సరిత గెలుపొందింది. 2వ వార్డ్ లో కాంగ్రెస్, బిజెపిల మధ్య ఓట్ల హోరాహోరీగా లెక్కింపు సాగగా, కాంగ్రెస్ అభ్యర్థి అయిన కొట్టే సునీతకు 367 ఓట్లు రాగా, సమీప బిజెపి అభ్యర్థి అయిన చేపూరి హేమకు 335 ఓట్లు వచ్చాయి. 32 ఓట్ల తేడాతో కాంగ్రెస్ అభ్యర్థి కొట్టే సునీత గెలుపొందగా, 3 వవార్డులో బిజెపి అభ్యర్థి అయిన చిల్ల అర్చనకు 483 ఓట్లు రాగా, కాంగ్రెస్ అభ్యర్థి అయిన మహేశుని సంధ్య కు 243 ఓట్లు రాగ, బిజెపి అభ్యర్థి 240 ఓట్లతో గెలిచింది. 4వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి అయిన కనుమల్ల రాజశేఖర్ కు 374 ఓట్లు రాగా, సమీప బీఆర్ఎస్ అభ్యర్థి అయిన కొత్తూరి మహేష్ కు 304 ఓట్లు వచ్చాయి. 70 ఓట్ల తేడాతో కాంగ్రెస్ అభ్యర్థి కనుమల్ల రాజశేఖర్ గెలుపొందారు. 5 వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి అయిన వడ్లూరి అనూష కు 543 ఓట్లు రాగా, సమీప బీజేపీ అభ్యర్థి అయిన పెద్దెల్లి గీతాంజలి కి 246 ఓట్లు వచ్చాయి. 297 ఓట్ల మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థి వడ్లూరి అనూష గెలుపొందగా, 6వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి అయిన ఓలు గత్తుల సురేష్ కు 473 ఓట్లు వచ్చాయి. సమీప బిజెపి అభ్యర్థి అయిన సార్ల కనకయ్యకు 353 రాగ 120 ఓట్ల తేడాతో కాంగ్రెస్ అభ్యర్థి ఓలుగత్తుల సురేష్ గెలుపొందారు. 7వ వార్డులో బి ఆర్ఎస్ అభ్యర్థి అయినా కొత్త సుమలతకు 562 ఓట్లు రాగా, సమీప కాంగ్రెస్ అభ్యర్థి అయిన గోస్కుల నిర్మలకు 158 ఓట్లు వచ్చాయి. దీంతో బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అయిన కొత్త సుమలత 404 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 8 వ వార్డులో బిజెపి అభ్యర్థి అయిన రాజన్నల రాజుకు 355 ఓట్లు రాగా, సమీప కాంగ్రెస్ అభ్యర్థి రాజన్నల విజయకు 241 ఓట్లు వచ్చాయి. 114 ఓట్ల తేడాతో బిజెపి అభ్యర్థి రాజన్నల రాజు గెలుపొందారు. 9వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి గుర్రం రాజేందర్ రెడ్డి కి 2 85 ఓట్లు రాగా, సమీప బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పెద్దెల్లి అనిల్ కుమార్ కు 266 ఓట్లు వచ్చాయి. ఉత్కంఠ భరితంగా సాగిన లెక్కింపులో కాంగ్రెస్ అభ్యర్థి గుర్రం రాజేందర్ రెడ్డి 19 ఓట్ల తేడాతో గెలుపొందారు. 10 వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి అయిన గుర్రం సుజిత్ రెడ్డి కి 454 ఓట్లు రాగా, సమీప బీజేపీ అభ్యర్థి అయిన గుర్రం రాజశేఖర్ రెడ్డి కి 175 ఓట్లు వచ్చాయి. దీంతో 279 ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి గుర్రం సుజిత్ రెడ్డి గెలుపొందారు. 11వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి అయిన పిట్టల వెంకటేష్ కు 576 ఓట్లు రాగా, సమీప బిజెపి అభ్యర్థి అయిన అనుకారి సాయి కృష్ణకు 110 ఓట్లు వచ్చాయి. 466 భారీ మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి పిట్టల వెంకటేష్ గెలుపొందారు. 12వ వార్డులో కాంగ్రెస్,బిజెపి మధ్య ఉత్కంఠ పోరులో కాంగ్రెస్ అభ్యర్థి ముద్దం రాజేశ్వర్ కి 399 ఓట్లు రాగా, సమీప బిజెపి అభ్యర్థి అయిన బత్తిని కవితకు 370 ఓట్లు వచ్చాయి. 29 స్వల్ప ఓట్లతో కాంగ్రెస్ అభ్యర్థి ముద్దం రాజేశ్వరి గెలుపొందారు. 13వ వార్డులో బిజెపి, కాంగ్రెస్ మధ్య హోరాహోరీగా లెక్కింపు సాగగా, బిజెపి అభ్యర్థి అయిన జిట్ట మంగకు 309 ఓట్లు రాగా, సమీప కాంగ్రెస్ అభ్యర్థి అయిన సింహాచలం తులసికి291 ఓట్లు వచ్చాయి. 18 ఓట్ల స్వల్ప మెజార్టీతో బిజెపి అభ్యర్థి జిట్ట మంగ గెలుపొందగా, 14వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి అయిన పెరుమండ్ల మానసకు 587 ఓట్లు రాగ, సమీప బిజెపి అభ్యర్థి అయిన సంఘ లహరికి 198 ఓట్లు వచ్చాయి. 389 మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి పెరుమండ్ల మానస గెలుపొందారు. చొప్పదండిలో కాంగ్రెస్ బిజెపి మధ్యనే పోటీ నెలకొంది. 14 వార్డులలో 10 కాంగ్రెస్, బిజెపి 3, బి ఆర్ఎస్ 1 చొప్పదండి మున్సిపల్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం

# విద్యార్థులకు క్రీడా దుస్తులను పంపిణీ చేసిన తెలుగు సొసైటీ ఆఫ్ అమెరికా






**విజేత, పినపాక :** తెలుగు సొసైటీ ఆఫ్ అమెరికా (టి ఈ ఎల్ ఎస్ ఏ) వారి ఆర్థిక సహకారంతో జడ్పీహెచ్ఎస్ పినపాక పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు క్రీడా దుస్తులను శుక్రవారం పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు చేయూతనందించే విధంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలుగు సొసైటీ ఆఫ్ అమెరికా సభ్యులైన మల్లికార్జున కేశవరాజు ప్రోత్సాహంతో తన బాల్య మిత్రులు అయినటువంటి కె వి రమణమూర్తి ద్వారా క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొనాలని అన్నారు.దాతలు అందించిన ఈ సహకారాన్ని స్వీకరించి సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కొమరం నాగయ్య, పినపాక సర్పంచ్ అలివేలు, ఏఐపిసి చైర్ పర్సన్ కౌసల్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇంగ్లీష్ ఈజ్ ఆన్ ఇంటర్నేషనల్ లాంగ్వేజ్

## డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి

**విజేత చొప్పదండి :** చొప్పదండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో శుక్రవారం జాతీయ ఆంగ్లభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి మాట్లాడుతూ ఆంగ్ల భాష అంతర్జాతీయ భాషగా పరిగణించబడుతున్నందున విద్యార్థులందరూ ఆంగ్ల భాష పై పట్టు సాధించాలని తద్వారా ప్రపంచంతో కమ్యూనికేట్ చేయవచ్చున్నారు. భాషను భయంగా కాకుండా భవిష్యత్తుగా చూడాలనీ, విద్యార్థులు ఇంగ్లీష్ నేర్చుకొని ప్రపంచ వేదికలపై మేరవాలన్నారు. విద్య ఉపాధి శాస్త్ర సాంకేతిక అంతర్జాతీయ సంబంధాలలో ఆంగ్ల భాష సేతువుగా నిలుస్తుందనీ, ఉన్నత విద్య ముఖ్యంగా సైన్స్, టెక్నాలజీ, మెడిసిన్, ఇంజినీరింగ్ వంటి రంగాల్లో ఎక్కువ పాఠ్యాంశాలు ఇంగ్లీషులోనే లభిస్తాయని, యూనివర్సిటీ ఆఫ్ ఆక్స్ఫర్డ్ హార్వార్డ్ యూనివర్సిటీ వంటి ప్రపంచ ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలలో బోధన ప్రధానంగా ఇంగ్లీషులోనే జరుగుతుందన్నారు. ఈ రోజుల్లో మంచి ఉద్యోగం పొందాలంటే ముఖ్యంగా ఐటీ, కార్పొరేట్, బ్యాంకింగ్, ఎయిర్లైన్స్ వంటి రంగాల్లో ఇంగ్లీష్ మాట్లాడే సామర్థ్యం ఒక అదనపు అర్హతగా ఉపయోగపడుతుందన్నారు. ఇంగ్లీషు భాష మన మాతృభాషకు ప్రత్యామ్నాయం కాదని అది మనకు అదనపు శక్తనీ, మాతృభాష మనకు మూలం అయితే, ఇంగ్లీషు మనకు ప్రపంచానికి వెళ్లే మార్గమన్నారు. కాబట్టి విద్యార్థులు ఇంగ్లీషును భయపడకుండా, ప్రేమతో నేర్చుకుంటే భవిష్యత్తు అవకాశాలు మరింత విస్తరిస్తాయన్నారు. కార్యక్రమంలో ఇంగ్లీష్ ఉపాధ్యాయులు సుధారాణి శారద ఆంగ్ల భాషలో పలు నాటికలను విద్యార్థులచే ప్రదర్శింపజేశారు.




# రూపాయి గింగిరాలు.. మరో ఆల్‌టైమ్ కనిష్ఠానికి పతనం

## 12 పైసలు దిగజారి 84.72 వద్దకు క్షీణత

ఫారెక్స్ మార్కెట్‌లో రూపాయి గింగిరాలు తిరుగుతున్నది. డాలర్ ముందు ఏమాత్రం నిలువలేక భారతీయ కరెన్సీ అంతకంతకూ చతికిలపడిపోతున్నది మరి. సోమవారం మరో 12 పైసలు క్షీణించి మునుపెన్నడూ లేనివిధంగా 84.72 వద్దకు పతనమైంది. అంతర్జాతీయంగా అమెరికా కరెన్సీ డాలర్‌కు డిమాండ్ పెరిగి బలపడటం, దేశీయంగా ఆర్థిక వ్యవస్థ మందగిస్తున్న సంకేతాలు జీడీపీ గణాంకాలతో రావడం దెబ్బతీసింది. నిజానికి ఉదయం ఆరంభంలో రూపాయి పెరుగుతున్నట్టు కనిపించినా.. ఆఖరుకు నిరాశే మిగిలింది.



### ట్రంప్ సెగ...

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించిన దగ్గర్నుంచి కరెన్సీ మార్కెట్‌లో డాలర్ పరుగులు మొదలయ్యాయి. ఇదే సమయంలో ఇతర దేశాల కరెన్సీల పతనం కూడా ఆరంభమైంది. ముఖ్యంగా ఆసియా దేశాల్లోని అన్ని కరెన్సీల విలువ క్రమేణా పడిపోతున్నదని ఫారెక్స్ ట్రేడర్లు గుర్తుచేస్తున్నారు. ఇక బ్రిక్ (బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా) దేశాల కరెన్సీలూ తీవ్ర ఒడిదొడుకులకు లోనవుతున్నాయని చెప్తున్నారు. బ్రిక్ సభ్య దేశాలపై 100 శాతం సుంకాల పెంపు ఉంటుందని ట్రంప్ హెచ్చరించడమే కారణం.

### 4 రోజుల్లో...

వరుసగా గత 4 రోజుల్లో జరిగిన ట్రేడింగ్‌లో డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ ఏకంగా 43 పైసలు కోల్పోవడం గమనార్హం. శుక్రవారం 13 పైసలు పడిపోగా, అంతకుముందు రెండు రోజులు 7 పైసలు, 11 పైసలు చొప్పున నష్టపోయింది. దేశీయ క్యాపిటల్ మార్కెట్ల నుంచి తరలిపోతున్న విదేశీ పెట్టుబడులు సైతం మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీస్తున్నట్టు ఫారెక్స్ ట్రేడర్లు తాజా సరళిని విశ్లేషిస్తున్నారు. దాదాపు గత రెండు నెలల్లో దేశంలోని ఫారెక్స్ నిల్వలు సుమారు 50 బిలియన్ డాలర్ల మేర హరించుకుపోయాయి.

### ప్రమాద ఘంటికలు...

ఓవైపు దేశ జీడీపీ పతనం.. మరోవైపు రూపాయి విలువ క్షీణత.. ఇంకోవైపు పెట్టుబడుల ఉపసంహరణలు.. కలిసి ప్రమాద ఘంటికల్నే మోగిస్తున్నాయి. నానాటికీ పడిపోతున్న రూపాయి విలువ.. దేశీయ దిగుమతుల్ని భారం చేస్తుండగా.. ద్రవ్యోల్బణాన్ని ఎగదోస్తున్నది. ఇప్పటికే రిజర్వ్ బ్యాంక్ వడ్డీరేట్లను గరిష్ఠ స్థాయిల్లో ఉంచుతున్నది. ఇప్పుడు రూపీ తీరు.. ఇకపైనా వడ్డీరేట్ల కోతలకు వీల్లేకుండా చేస్తున్నది. ఇదే జరిగితే కీలక రంగాల్లో వృద్ధి పడిపోవడం ఖాయం.

# కలిసొచ్చిన పెళ్లిళ్ల సీజన్..
# సుజుకీ మోటార్ సైకిళ్ల విక్రయాల జోరు..!

పెళ్లిళ్ల సీసన్ కావడంతో సుజుకీ మోటార్ సైకిల్ విక్రయాలు నవంబర్ మాసంలో జోరందుకున్నాయి. 2024 నవంబర్ మాసంలో 94,370 యూనిట్లు అమ్ముడుపోయాయి. 2023 నవంబర్ మాసం (87,096 యూనిట్ల విక్రయాలు)తో పోల్చితే 2024 నవంబర్ మాసంలో సుజుకీ మోటార్ సైకిళ్ల విక్రయాల్లో 8 శాతం వృద్ధి నమోదయ్యింది. ఆ మేరకు జపాన్ ద్విచక్ర వాహన తయారీ సంస్థ సుజుకీ మోటార్ సైకిల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపింది. ఇందులో గత నెల నవంబర్‌లో దేశీయ వాహన విక్రయాలు 78,333 యూనిట్లుగా నమోదయ్యింది. గత ఏడాది ఇదే నెలలో జరిగిన 73,135 యూనిట్ల విక్రయాలతో పోల్చితే 7 శాతం వృద్ధి నమోదయ్యింది.

**నవంబర్‌లో పెరిగిన ఎగుమతులు..**

అలాగే నవంబర్ మాసంలో 16,037 యూనిట్ల సుజుకీ మోటార్ సైకిళ్లు ఇతర దేశాలకు ఎగుమతి అయ్యాయి. 2023 నవంబర్ మాసంలో 13,961 యూనిట్లు ఎగుమతితో పోలిస్తే.. ఈ ఏడాది నవంబరు మాసంలో ఎగుమతుల్లో 15 శాతం వృద్ధి నమోదయ్యింది. పెళ్లిళ్ల సీజన్‌తో పాటు గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న గిరాకీ కారణంగా మోటార్ సైకిళ్ల విక్రయాలు నవంబర్ మాసంలో వృద్ధిని నమోదు చేసుకున్నట్లు ఆ సంస్థ వర్గాలు తెలిపాయి. మోటార్ సైకిళ్ల విక్రయాలు పెరగడం దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందనడానికి సంకేతమని మార్కెట్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. పెళ్లిళ్ల సీజన్ నేపథ్యంలో




డిసెంబర్‌లోనూ విక్రయాల జోరు కొనసాగే అవకాశముందని అంచనావేస్తున్నారు.

# రమాయణం కోతి మూక



మా బడిలో ఓ కోతి మూక ఉండేది. టీచర్లంటే భయం ఉన్నా.. వాళ్లనుకూడా అప్పుడప్పుడూ ఆట పట్టించేది. అలా.. మా లడ్డు సారును కుర్చీలో ఇరుక్కునేలా చేశారు. దూర్వాసుడనే పేరున్న సింహాచారి సారును కూడా ఇలాగే ఇబ్బంది పెట్టారు. సింహాచారి సారు ధోతి కట్టుకునేవాడు. సన్నగా, పొడుగ్గా పొగచూరిన కర్రకు బట్టలు తొడిగినట్టు ఉండేవాడు. మా ఎనిమిదో తరగతి గది ఓ పెద్ద పొడవాటి గుడిసె. దాంట్లో ఒకపక్క ఎయిత్ ఏ, మరోపక్కన ఎయిత్ బీ క్లాసులు ఉండేవి. మధ్యలో అబ్బాయిలు సైకిల్స్ పెట్టేవాళ్లు. సింహాచారి సారు పాఠం చదువుతూ పోయేవాడు తప్ప అర్థమయ్యేలా, సొగసుగా తెలుగు పాఠం చెప్పడం ఆయనకు వచ్చేది కాదు. ముఖ్యంగా పద్యభాగం బోధించేటప్పుడు పద్యం రాగయుక్తంగా కాకుండా గడగడా చదివి ప్రతిపదార్థం చెప్పి.. "ఆc.. ఇగ చదువుకోండి" అనేవాడు. తొమ్మిది, పదో తరగతుల వారికి నరసింహమూర్తి సారు రసరమ్యంగా పద్యాలు పాడుతూ, కథలు చెబుతూ ఎంతో ఆసక్తిగా పాఠం చెబితే.. ఈయనేమో తెలుగు భాషంటేనే ఉత్సాహం పోయేలా చెప్పేవాడు. ఓరోజు సింహాచారి సారు మా క్లాసుకు వచ్చాడు. "ఆc.. పుస్తకాలు తియ్యండి" అంటూనే కుర్చీలో కూర్చున్నాడు. అంతే.. దభాల్న వెనక్కు పడిపోయాడు. "అయ్యో.. సారు పడ్డడు" అంటూ ఒకళ్లిద్దరు మగపిల్లలు పరిగెత్తి లేవదీశారు. ఆయన దిగ్భ్రాంతి నుండి తేరుకుని విపరీతమైన కోపంతో ఊగిపోయాడు. ముక్కుపుటాలు అదురుతున్నాయి. "ఎవడ్రవాడు?! తన్నేను గాడిదను! బయిటికి రా!" అని అరిచాడు.. బుస్సుబుస్సుమని గాలి వదులుతూ. అంతా నిశ్శబ్దం.. ఎవ్వరూ ఏమీ మాట్లాడలేదు. కుర్చీకి మూడే కాళ్లున్నాయి. నాలుగో కాలుండే చోట పైకి తెలియకుండా ఉండేలా టెంపరరీగా ఓ వెదురు కర్ర ఆనించినట్టు ఉన్నారు. ఆయన కూచోగానే కుర్చీ బ్యాలెన్స్ లేక పడిపోయింది. "సరే! మీకందరికీ తెలుసు గానీ చెప్పరు గద! మంచిది.. నేనే తెలుసుకుంట! ఎవ్వరు జేసిన్రో తెలుసుకొని, వాణ్ని ప్రేయర్ల అందరు జూడంగ తన్నియ్యకుంటే జూడండి! నేను మాటంటె మాటే!" అన్నాడు. అయినా.. ఒక్కలు కూడా లేచి నిలబడలేదు. ! ఎవ్వడో తెలిసి వాణికి శిక్ష పడేదాకా నేను మీ క్లాసుకు రాను. మీకు పాఠం చెప్పను" అని పంచభూతాల సాక్షిగా భీషణ ప్రతిజ్ఞ చేశాడు. ఆ తరువాత విసవిసా నడుచుకుంటూ వెళ్లిపోయాడు. సరాసరి హెడ్‌మాస్టర్‌కు ఫిర్యాదు చేశాడు. ఆయన మాటలు మాకేమీ షాక్ కలిగించలేదు. మామూలుగానే విన్నాం. 'ఇస్కా అంజామ్ దేఖ్‌తే రహెూ' అన్నా కూడా.. మాకు భయం కలుగలేదు. వెనుకనుంచి ఓ అబ్బాయి మాత్రం.. "ఆc.. మంచిగయింది. ఇగ ఈయినె మన క్లాసుకు రాకుంటె మనకే మంచిది" అన్నాడు గట్టిగా. అందరం నవ్వాం. కానీ, ఐదు నిమిషాల్లో నాకు హెడ్‌మాస్టర్ నుండి పిలుపు వచ్చింది. వెళ్లాను. హెచ్‌ఎం సార్, వరదా రెడ్డి సారు, ఇంకా బుసలు కొడుతూనే సింహాచారి సారూ ఉన్నారు. "రమా! నువ్వు నిజం చెప్తవ్! నీకు అబద్ధమాడుడు రాదు. కుర్చీ కర్ర ఇరగ్గొట్టి ఎదటి పుల్ల ఆనిచ్చి పెట్టింది ఎవరమ్మా?!" అని నిజనిర్ధారణ కమిటీ తరఫున వరదారెడ్డి సారు అడిగాడు. నేను సత్య హరిశ్చంద్రుడి చెల్లెల్ని మరి! "నాకు తెల్వదు సార్! కుర్చీ అట్లనే ఉన్నదనుకున్న! అసల్కు ఎవరైనా కుర్చీ కాలెట్ల తీస్తరు సార్?!" అని అడిగాను. సింహాచారి సారు మరొక్కసారి బుస్సుమన్నాడు. నన్ను రెండుమూడు సార్లు అడిగి.. నాకు తెలియదన్నాక.. "ఈ అమ్మాయికి తెల్వదు సార్! తను చూస్తె చెప్పేదే! అయినా ఏదో కోతి పోరగాళ్లు! ఒదిలి పెట్టండి సార్! నేను ఆ క్లాసుకు పొయ్యి మగ పోరగాండ్లనందర్ని ఇయ్యర మయ్యర జోపుత.. సరేనా! ఇగ నువ్వు పోమ్మా!" అన్నాడు వరదారెడ్డి సారు. "నేను ఒదుల సార్! వాడెవ్వడో తెలువాలె! అంతదనుక నేను వాండ్ల క్లాసుకు పోను" అన్నాడు భీష్మప్రతిజ్ఞ చేసినాయన. "రమా! నువ్వు నిజం చెప్తవ్! నీకు అబద్ధమాడుడు రాదు. కుర్చీ కర్ర ఇరగ్గొట్టి ఎదటి పుల్ల ఆనిచ్చి పెట్టింది ఎవరమ్మా?!" "ఈ అమ్మాయికి తెల్వదు సార్! తను చూస్తె చెప్పేదే! అయినా ఏదో కోతి పోరగాళ్లు! ఒదిలి పెట్టండి సార్! నేను ఆ క్లాసుకు పొయ్యి మగ పోరగాండ్లనందర్ని ఇయ్యర మయ్యర జోపుత.. సరేనా! ఇగ నువ్వు పోమ్మా!" మొత్తానికి నెల రోజులపాటు మాకు నరసింహమూర్తి సారు వచ్చి వినసొంపుగా పాఠాలు చెప్పాడు. ఇక సింహాచారి సారు రాడని నిర్ధారించుకున్నాక మా ఆనందం ఎక్కువకాలం ఉంచకుండా.. ఏం నచ్చచెప్పారో ఏమో, మళ్లీ మా క్లాసుకు వచ్చాడు. పిల్లలందరూ ఉసూరుమన్నారు. అయితే.. అప్పటికీ, ఇప్పటికీ ఆ కుర్చీ కాలు విరగ్గొట్టిన శూరుడెవరో ఎవరికీ తెలియలేదు.

# రోజుకు గుప్పెడు కాలిఫోర్నియా బాదం పప్పులు.. మెరుగైన ఆరోగ్యం కోసం సహజమైన విధానం



కాలిఫోర్నియాలోని బాదం పప్పు బోర్డు నేడు వివాంటా హెూటల్లో 'రోజుకు ఒక గుప్పెడు బాదం పప్పులు: నేటి వేగవంతమైన జీవనశైలిలో ఆరోగ్యానికి తోడ్పడటానికి సహజ విధానం' అనే శీర్షికతో విశిష్ట పరిజ్ఞానంతో కూడిన సెషన్‌ను నిర్వహించింది. ఈ సెషన్‌లో న్యూట్రిషన్ అండ్ వెల్నెస్ కన్సల్టెంట, షీలా కృష్ణ స్వామి, ప్రముఖ భారతీయ మోడల్, అందాల పోటీ టైటిల్ విజేత, వ్యవస్థాపకురాలు ప్రజ్ఞా అయ్యగారి సహా ప్యానెలిస్టులు పాల్గొన్నారు. వారు ఆహార సమతుల్య ఆహారం ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. భారతదేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన కాలిఫోర్నియా బాదం పప్పులను రోజువారీ ఆహారంలో చేర్చడం, నేటి వేగవంతమైన జీవితంలో మొత్తం ఆరోగ్యానికి ఎలా తోడ్పడుతుందో ప్యానెలిస్టులు వెల్లడించారు. ఈ సెషన్‌కు ఆర్ జె సౌజన్య సంధానకర్త గా వ్యవహరించారు. నేటి వేగవంతమైన ప్రపంచంలో సమతుల్య, ఆరోగ్యకరమైన జీవనశైలిని సాధించడం చాలా కష్టంగా మారింది. దీనివల్ల మధుమేహం, గుండె జబ్బులు, ఊబకాయం వంటి జీవనశైలి వ్యాధులు పెరుగుతున్నాయని తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (%ఔనూ%) అంచనా ప్రకారం ఈ జీవనశైలి వ్యాధులు భారతదేశంలో ఏటా ఆరు మిలియన్ల మంది ప్రాణాలను బలిగొంటున్నాయి. దీర్ఘకాలిక అనారోగ్యాలు 2030 నాటికి దేశానికి %వి%6 ట్రిలియన్ల నష్టం కలిగిస్తాయని అంచనా వేశారు. ఈ ఆరోగ్య సంక్షోభానికి పౌష్టికాహారం తీసుకోవడమేనని ప్రధాన కారణమని తెలిపారు. డ్రై ఫ్రూట్స్‌లో రారాజు అయిన కాలిఫోర్నియా బాదంలు ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు, మెగ్నీషియం, కాల్షియం, డైటరీ ఫైబర్, జింక్ వంటి 15 ముఖ్యమైన పోషకాలతో సమృద్ధిగా ఉన్నాయని, రక్తంలో చక్కెర నియంత్రణ, బరువు నిర్వహణ, రోగనిరోధక శక్తిని పెంచడం, చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడం వంటి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయని వెల్లడించారు. అదనంగా అత్యంత కష్టతరమైన తన షెడ్యూల్‌ను నిర్వహించడానికి ప్రజ్ఞా తాను అనుసరించే విధానాన్ని పంచుకున్నారు. పోషకాలు అధికంగా ఉండే బాదం వంటి ఆహారాలకు ప్రాధాన్యత ఇవ్వడం, భోజన ప్రణాళిక, క్రమం తప్పకుండా యోగా, వ్యాయామం, ధ్యానం వంటివి చేస్తానని వెల్లడించారు. కాలిఫోర్నియాలోని ఆల్మండ్ బోర్డ్‌తో కలిసి ఇటీవల నిర్వహించిన యు గవ్ సర్వేను కూడా ఈ చర్చలో ప్రస్తావించారు, భారతదేశంలోని అగ్రగామి 5 శాఖాహార ప్రోటీన్ వనరులలో బాదం స్థానం పొందిందని వెల్లడించింది. ఈ సర్వే ప్రకారం అన్ని ప్రాంతాలలో 10 మందిలో 6 గురు కంటే ఎక్కువ మంది బాదంను అధిక ప్రోటీన్ వనరుగా గుర్తిస్తున్నారు. అలాగే 10 మందిలో 8 మంది తాము ప్రతిరోజూ బాదంను తీసుకుంటామని చెప్పారు, ఇది భారతదేశంలో పోషకమైన చిరుతిండిగా ప్రజాదరణను బలోపేతం వెల్లడిస్తుంది. న్యూట్రిషన్ వెల్నెస్ కన్సల్టెంట్ షీలా కృష్ణస్వామి మాట్లాడుతూ "మన బిజీ జీవనశైలి తరచుగా అనారోగ్యకరమైన ఆహార ఎంపికలకు దారితీస్తుంది. చిన్న మార్పులు పెద్ద తేడాను కలిగిస్తాయని నేను నమ్ముతున్నాను. అల్ట్రా-ప్రాసెస్డ్ స్నాక్స్ కు బదులుగా బాదం వంటి సహజ ఎంపికలను చేసుకోవటం వంటివి దీనిలో ఉన్నాయని తెలిపారు. ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్‌తో సహా 15 ముఖ్యమైన పోషకాలతో నిండిన బాదం మీరు సంతృప్తి చెందడానికి, ఆరోగ్యకరమైన బరువును నిర్వహించడానికి , గుండె ఆరోగ్యం, రక్తంలో చక్కెర నిర్వహణ , మెరుగైన చర్మానికి మద్దతు ఇస్తుందని పేర్కొన్నారు. వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితంలో బహుళ బాధ్యతలను నిర్వహించేటప్పుడు వీటిని తీసుకుంటే ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో శక్తివంతమైన మిత్రులుగా మారతాయి" అని అన్నారు. భారతీయ మోడల్, అందాల పోటీ టైటిల్ విజేత మరియు వ్యవస్థాపకురాలు, ప్రజ్ఞ అయ్యగారి మాట్లాడుతూ "మోడలింగ్ పరిశ్రమలో ఉండటం వల్ల, ఆరోగ్యకరమైన జీవనశైలిని కొనసాగించడానికి ప్రయత్నిస్తూనే నేను తరచుగా షూట్‌లలో పాల్గొంటుంటాను. నా బిజీ షెడ్యూల్‌కు సరిపోయే పోషకమైన, సహజమైన , అనుకూలమైన స్నాక్స్ కోసం నేను ఎల్లప్పుడూ వెతుకుతుంటాను. బాదం పప్పులు చిన్నప్పటి నుండి నాకు ఇష్టమైనవని తెలిపారు. అవి ఎక్కువసేపు కడుపు నిండుగా ఉందనే భావన కలిగిస్తాయి. అనారోగ్యకరమైన చిరుతిండిని నివారించడానికి నాకు సహాయపడతాయి. నా దినచర్యలో బాదం పప్పును చేర్చుకోవడం వల్ల నా చర్మంతో సహా నా మొత్తం ఆరోగ్యంలో స్పష్టమైన తేడా వచ్చిందన్నారు. నేను వాటిని వాటి సహజ రూపంలో తినడానికి ఇష్టపడతాను. నేను ఎక్కడికి వెళ్లినా ఎల్లప్పుడూ నాతో ఒక పెట్టెను తీసుకెళ్లడం మాత్రం మరువను " అని అన్నారు. మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి బాదం వంటి పోషకాలు అధికంగా ఉండే ఆహారాన్ని రోజువారీ దినచర్యలలో చేర్చడం ఈ కార్యక్రమం ఉద్దేశమన్నారు. నేటి వేగవంతమైన ప్రపంచంలో ఆరోగ్యకరమైన జీవనానికి బాదం ఎంతో ఉపయోగపడుతుందని ప్యానెలిస్టులు తెలిపారు.

# అంతగా ఆశించడం కూడా అత్యాశే!



రాష్ట్రంలో ఇటీవల జరుగుతున్న కొన్ని ఘటనలను చూస్తుంటే మహాకవి వేమన శతకంలోని 'అల్పుడెపుడు పల్కు నాడంబరముగాను..' అనే పద్యం పదే పదే గుర్తుకువస్తున్నది. అటు అల్పుడు ఇటు శాంతమూర్తి బుద్ధిని పోల్చిన తీరును బేరీజు వేసుకోవాలి. ఇదే పద్యంలో 'కంచుమ్రోగునట్లు కనకంబు' అనే వ్యాఖ్యానాలను కూడా గుర్తుచేసుకోవాలి. కంచు శబ్దం చేసినట్టుగా, బంగారం శబ్దం చేయదు! అలాగే అల్పబుద్ధి కలిగినవాడిని కంచుతోనూ, శాంతమూర్తిని బంగారంతో పోల్చాడు వేమన. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అల్పబుద్ధి కలిగినవాడు కాబట్టే ఎప్పుడూ.. డాంబికాలు పోతూ, ఆడంబరంగా, తుపాకీ రాముడి వలె మాటలు చెప్తుంటడు. శాంతమూర్తి అయిన కేసీఆర్ ఎల్లప్పుడూ శాంతంగా ఉంటాడు. ఓటుకు నోటు కేసు లో నిందితుడైన రేవంత్‌ను, ఒంటి చేత్తో రాష్ట్రాన్ని సాధించి తెచ్చుకొని తెలంగాణను అన్నిరంగాల్లో నంబర్ వన్‌గా నిలిపిన కేసీఆర్‌తో పోల్చడమే సరికాదు. సీఎం రేవంత్ వ్యవహారశైలిపై కాంగ్రెస్ పార్టీలో నే విపరీతమైన చర్చ జరుగుతున్నది. ఓ మరుగుజ్జుకు కాంగ్రెస్ అవకాశం ఇచ్చినందుకు ఆ పార్టీ హైకమాండ్ సిగ్గుతో తలదించుకుంటున్నట్టుగా జరుగుతున్న రాజకీయ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. పద్నాలుగేండ్ల ఉద్యమ పార్టీ, పదేండ్ల అధికార పార్టీ అయిన బీఆర్ఎస్‌ను కాదని, అబద్ధపు ప్రచారాలు నమ్మి ప్రజ లు కాంగ్రెస్ పారీకి ఓ అవకాశం ఇచ్చారు. బీఆర్ఎస్ కంటే, కేసీఆర్ పాలనను మరిపించే విధంగా రేవంత్ పాలన ఉంటుందని తెలంగాణ ప్రజలు ఆశించారు. అందుకనుగుణంగా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఐదేండ్లు సుభిక్ష పాలన అందించాలని, బీఆర్ఎస్ కంటే రెట్టిం పు పాలన సాగించాలని నిండైన ఆశీర్వచనం ఇచ్చారు. గాడి తప్పుతున్న పాలన పట్ల విమర్శలు గుప్పించరాదని, ఏడాది సమయం ఇవ్వాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు హితవు పలికారు. తెచ్చుకున్న తెలంగాణ తెర్లవుతున్నా, తన పథకాలన్నింటినీ రద్దు చేస్తున్నా, కార్యకర్తలు, నేతలపై కేసులు పెడుతున్నా మౌనంగా ఉన్నారే తప్ప, రేవంత్‌ను విమర్శించలేదు. కానీ, సీఎం రేవంత్ రెడ్డి పాలన గాలికివొదిలి పదే పదే కేసీఆర్‌ను, ఆయన కుటుంబాన్ని తిట్ల దండకం తో మాట్లాడుతున్నారు. రేవంత్ వ్యాఖ్యల పట్ల మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ కేసీఆర్ అసెంబ్లీకి రావాలన్నా, మాట్లాడాలన్నా ఆయన స్థాయికి తగ్గవారెవరున్నారని ప్రశ్నించడం తప్పా? కేసీఆర్ అసెంబ్లీకి రాకపోవడమే మంచిదని ఓ కొడుకుగా ఆయన తలపోయడంలో తప్పేమిటి? నిజంగా కూడా కేసీఆర్ అసెంబ్లీకి ఎందుకు రావాలి? ఎవరితో చర్చించాలి? ఓ పక్క ఏడాదిన్నర ఏడుపుగొట్టు పాలన చూసి ప్రజల పక్షాన అసెంబ్లీకి కేసీఆర్ రావాలని, ఆయన సలహాలు కావాలని ఓ పక్క కాంగ్రెస్ సీనియర్లు అంటుంటే సారొస్తే ఏం జరుగుతుందో ముందే ఊహించి ఆయన్ను కట్టడి చేసే చర్యలకు సీఎం రేవంత్ రెడ్డి ఒడిగట్టినట్టు స్పష్టమవుతున్నది. అంటే అన్నంపెట్టిన వాడికి సున్నం పెట్టేవిధంగా ఆశీర్వచనాలందించిన కేసీఆర్‌నే తరచూ తూలనాడటం, ఆయన కుటుంబాన్ని లక్ష్యం చేయ డం ఓ అడుగు ముందుకేసి ఆయన మరణాన్ని కోరుకోవడం అంటే ముఖ్యమంత్రి తన స్థాయిని తానే దిగజార్చుకోవడం. ఆరోగ్యంగా , ఆపద్బాంధవుడిలా ఉం డే కేసీఆర్ మార్చురీకి పోవాలని నీచ బుద్ధితో సీఎం రేవంత్ ఎందుకు కోరుకుంటున్నరు? ఎంత శత్రువై నా, పగ, ప్రతీకారం ఉన్నా ఎదుటి వ్యక్తి మరణాన్ని ఎలా కోరుకుంటారు? అసలు రేవంత్ ఉద్దేశమేమిటన్న చర్చ జోరుగా సాగుతున్నది. ఓ పక్క కేసీఆర్ అసెంబ్లీకి రావాలని, ఆయన విలువైన సూచనలు పాలన అనుభవాలు తెలంగాణ కు అనివార్యమని స్పీకర్, మంత్రులు సహా కాంగ్రెస్ పార్టీ సీనియర్లు నేరుగా వెళ్లి బతిమిలాడుతుంటే ఇం కోపక్క సీఎం రేవంత్ కేసీఆర్‌ను కేంద్రంగా చేసుకుని 15 నెలల నుంచి చేస్తున్న విమర్శలను చూస్తుంటే నోటితో నవ్వుతూ నొసటితో వెక్కిరిస్తూ కడుపులో విషపు కత్తులు పెట్టుకు తిరుగుతున్నట్టుగానే కనిపిస్తున్నాయి. రాష్ట్రాన్ని తెచ్చిన పెద్దాయన మరణశాసనా న్ని స్వయంగా సీఎం లిఖించడాన్ని తెలంగాణ సమా జం నిశితంగా గమనిస్తున్నది. కేసీఆర్ స్ట్రెచ్చర్ మీద ఉన్న తెలంగాణ వాదానికి ఊపిరిపోసి రాష్ట్రాన్ని సాధించినవారు. మార్చురీకి మర్లుతున్న రైతుల జీవితాలను మార్చడానికి భగీరథ తపస్సు చేసినవారు. వలస పాలకుల చేతిలో జీవచ్ఛవంలా ఉన్న తెలంగాణకు జీవం పోసినవారు. నీళ్లు లేక నెర్రలు బారిన ఈ నేలకు కృష్ణా, గోదావరి జలాలతో దూప తీర్చినవారు. అన్నం మెతుకు దొరకని తెలంగాణను అన్నపూర్ణగా మార్చినవారు. షాక్‌లు ఇచ్చే కరెంటును సరిచేసి 24 గంటల వెలుగులు విరజిమ్మేలా చేసినవారు. తెర్లయిన తెలంగాణ బతుకుల కు తెరచాపై గమ్యం చూపినవారు కేసీఆర్. బక్క పలుచని మనిషైనా ఉక్కు గుండె గలవాడు కేసీఆర్. గడ్డి పోచ లెక్క పదవులను విసిరేసి తెలంగాణను సాధించి ప్రజల హృదయాలను గెలుచుకున్నవారు కేసీఆర్. అలాంటి ధీశాలిపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అత్యంత జుగుప్సాకరమైన వ్యాఖ్యల పట్ల యావత్తు తెలంగాణ సమాజం తీవ్ర అభ్యంతరం, నిరసన వ్యక్తం చేస్తున్నది. హెూదా, వయస్సు, యశస్సు గుర్తెరుగకుండా ఉచ్ఛం, నీచం తేడా తెలియని సభా నాయకుడి మధ్య కూర్చుంటే సభకే అవమానం. కేసీఆర్ ఇవాళ అధికారంలో లేకపోవడం వల్ల ఆయన లోటు స్పష్టంగా కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నది. నిర్బంధకాండ, అక్రమ కేసులు, అరెస్టులు నిత్యకృత్యమయ్యాయి. కాంగ్రెస్ ఏడాదిన్నర పాలనలో తెలంగాణ ప్రజలు వ్యవసాయానికి జీవనాడిగా నిలిచిన రైతు బంధును కోల్పోయారు. మత్స్యకారులు చేప పిల్లల పంపిణీ కోల్పోయారు. దళితుల జీవితాల్లో వెలుగులు నింపిన దళిత బంధును కోల్పోయారు. బీసీలకు బాసటగా నిలిచిన బీసీ బంధును కోల్పోయా రు. ఇలా ఎన్నో సంక్షేమ పథకాలకు కేవలం వ్యక్తిగత కక్షతోనే చరమగీతం పాడాడు. గుర్రానికి వేగం ఉండాలి. ఏనుగుకు బలం ఉండా లి. రాజుకు పాలనాదక్షత ఉండాలి. మంత్రికి తెలివి ఉండాలి. బంటుకు భక్తి ఉండాలి. సేనాధిపతికి వ్యూహం ఉండాలి. సైనికుడికి తెగింపు ఉండాలి. ఇవన్నీ కలగలిపే రాజ్యం, ఆ రాజ్యం సుభిక్షం. పై లక్షణాల్లో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎవ్వరికీ ఏ ఒక్క లక్ష ణం లేదన్నది సుస్పష్టం. అసమర్థుడి చేతిలో రాష్ట్రాన్ని పెట్టి ఫలితాలు ఆశించడం వృథా ప్రయాస. అబద్ధాలు, మోసాల్లో రాటుదేలిన ముఖ్యమంత్రి రేవంత్ నుంచి తెలంగాణ సమాజం ఇంతకన్న ఎక్కువగా ఆశించడం కూడా దండుగే.

# షాకింగ్ రేటింగ్స్





సినిమా విడుదల కాగానే, రేటింగ్స్ కోసం వెతికేస్తున్నారా? ఐఎండీబీ, బుక్ మై షో, రాటెన్ టొమాటోస్ తదితర సంస్థలు ఇచ్చే రేటింగ్స్ ఆధారంగా సినిమా చూడాలా వద్దా అని నిర్ణయించుకుంటున్నారా? అయితే, మీరు మోసపోవచ్చు! 'బుజ్జితల్లీ వచ్చేత్తన్నానే.. !!' అన్న మాటల్లో ఏమోషన్ చూడాలి గానీ.. రేటింగ్ కాదు! ఎందుకంటే.. సినిమా రేటింగ్స్ వెనుక ఓ పెద్ద మాఫియానే నడుస్తున్నదని మీకు తెలుసా? ఈ మాఫియా ఎలా పనిచేస్తుందో, ప్రేక్షకులను ఎలా మోసం చేస్తున్నారో తెలిస్తే షాక్ అవుతారు. సినిమా విడుదలవుతూనే పలు రేటింగ్ వెబ్‌సైట్లలో పాజిటివ్ లేదా నెగటివ్ రేటింగ్స్ పుంజుకోవడం మీరు గమనించే ఉంటారు. మరైతే, ఈ రేటింగ్స్ నిజమేనా? లేక డబ్బుతో నడిచే గేమా? చాలా సినిమాల రేటింగ్స్ వెనుక పెయిడ్ రివ్యూస్ ఓ పెద్ద బిజినెస్‌గా మారింది. ఓ భారీ బడ్జెట్ మూవీని ప్రమోట్ చేయాలంటే డిజిటల్ మార్కెటింగ్ టీమ్‌లు ముందుగా హై రేటింగ్స్ అందజేస్తాయి. ఈ రేటింగ్స్ చూసి ప్రేక్షకులు థియేటర్‌కి పరుగులు పెడతారు. కానీ, కొన్ని రోజుల్లో అసలు నిజం బయటపడుతుంది! సినిమా విడుదల కాగానే, కొన్ని నిర్మాణ సంస్థలు, పీఆర్ ఏజెన్సీలు డబ్బులు ఇచ్చి మరీ రేటింగ్స్ పెంచేస్తున్నాయి. సినీ జర్నలిస్టులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు, బోట్స్.. ఇలా చాలామంది రేటింగ్ మాఫియాలో భాగస్వాములే అనేది కాదనలేని సత్యం. ఉదాహరణకు, ఒక పెద్ద సినిమా విడుదల కాగానే పేరొందిన సైట్ లో 5/5 రేటింగ్స్‌తో సమీక్షలు వెల్లువెత్తుతాయి. మరోవైపు ప్రత్యర్థి నిర్మాణ సంస్థలు.. ఫ్యాన్ గ్రూపులు నెగటివ్ రేటింగ్స్ ఇచ్చి సినిమాను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తాయి. ఇంకా చెప్పాలంటే.. యూట్యూబర్లు, ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్ లాంటి సోషల్ మీడియా వేదికలపై తప్పుడు ప్రచారం చేస్తారు. బాక్సాఫీస్ కలెక్షన్లు రాకముందే సినిమా ఫ్లాప్ అని కన్‌ఫర్మ్ చేసేస్తున్నారు.

### ప్రేక్షకులు బకరాలు.. ప్రొడ్యూసర్లకు నష్టాలు..

రేటింగ్ మాఫియా వెనుక ఫేక్ నెగెటివ్ క్యాంపెయిన్లు కూడా ఉంటున్నాయి. కొన్ని సినిమాలు విడుదలకు ముందే ఐదు పాయింట్లకుగాను ఒకటో, రెండో రేటింగ్ ఇచ్చి ముంచేస్తున్న ఫేక్ రాయుళ్లు. ఒకే వ్యక్తి వందల అకౌంట్లతో నెగెటివ్ రివ్యూస్ ఇవ్వగలడు. ఇది టికెట్ కొనాలనుకున్న ప్రేక్షకుడిపై చాలా ప్రభావం చూపుతున్నది. దీంతో మంచి సినిమాలు కూడా ప్రేక్షకుల ఆదరణ లేక డిజాస్టర్స్‌గా మిగిలిపోతున్నాయి. ఈ రేటింగ్స్ మాఫియా వల్ల ప్రేక్షకులు బకరాలైతే, నిజాయతీగా సినిమాలు తీసే దర్శకనిర్మాతలూ మునిగిపోతున్నారు. నానాటికీ థియేటర్లకు వచ్చే ప్రేక్షకుల సంఖ్య తగ్గి, డిజిటల్ పైరసీ పెరుగుతున్నది. ఈ రేటింగ్ వెబ్‌సైట్‌లో బోట్ అకౌంట్స్ హవా పెరిగింది. ఇటీవల కొన్ని పెద్ద సినిమాలు విడుదల రోజు 4.5 రేటింగ్‌తో మొదలై, నాలుగు రోజుల్లో 2కి పడిపోయాయి. నిజమైన ప్రేక్షకుల కంటే, బోట్ అకౌంట్స్ ప్రభావం ఎక్కువగా కనిపిస్తున్నది. సైబర్ సెక్యూరిటీ నిపుణుల ప్రకారం.. వీటిని పూర్తిగా నిలువరించడం అసాధ్యమే! అయితే వాస్తవమైన యూజర్ రివ్యూలను గుర్తించేందుకు కొన్ని కొత్త టెక్నిక్స్‌ను వెబ్‌సైట్లు అమలు చేయాల్సిన అవసరమైతే ఉంది.

### అభిమానులేం చె బుతున్నారు?

'ఆన్‌లైన్ రేటింగ్స్ సినిమాలకు చక్కని ప్రామాణికంగా నిలవాలి గానీ, ఆడియెన్స్‌ను తప్పుదోవ పట్టించేలా ఉండకూడదు! ఒకరిపై ఒకరు రివ్యూస్‌తో దాడి చేసుకుంటే, నాణ్యమైన సినిమాలకు నష్టం!! రేటింగ్స్ కాకుండా, ట్రైలర్, మౌత్ టాక్, ఫిల్మ్ క్రిటిక్స్ అభిప్రాయాలకు ప్రాధాన్యం ఇవ్వాలి' అని సూచిస్తున్నారు విశ్లేషకులు. ఫేక్ హైప్, నెగెటివ్ క్యాంపెయిన్ల వల్ల నిజమైన టాలెంట్ వెలుగులోకి రాకుండా పోయే ప్రమాదం ఉంది. ప్రేక్షకులు సినిమా థియేటర్లో చూడాలా? వద్దా? అనేది ఆన్‌లైన్ రేటింగ్స్ మీద ఆధారపడి నిర్ణయించడం కరెక్టు కాదు. థియేటర్‌కు వెళ్లి సినిమా టికెట్ కొనకముందే, ఆన్‌లైన్ రేటింగ్ చూసి సినిమాను అంచనా వేయడం ఎంత వరకు సబబు అని ప్రేక్షకులు వేసుకోవాల్సిన ప్రశ్న! నటీనటులు నచ్చి, సంగీతం మెప్పించి, దర్శకుడి ప్రతిభపై నమ్మకం ఉండి, ట్రైలర్ ఆసక్తికరంగా ఉందనిపిస్తే.. సినిమా చూడాలన్న నిర్ణయానికి రావాలి! అప్పుడు కూడా ఎందుకులే అనిపిస్తే%ొా% చూడకపోవడం మీ ఇష్టం. అంతేకానీ, రేటింగ్స్ ఆధారంగా నిర్ణయానికి రావొద్దు.

### రేటింగ్స్ ఎలా గుర్తించాలి?

రేటింగ్స్ చూసినప్పుడు.. ఎక్కువ శాతం 1 ఇచ్చి, ఆ వెంటనే దానికి విరుద్ధంగా 5 స్టార్ రేటింగ్స్ కనిపిస్తే అది మానిప్యులేట్ బాపతు అని గుర్తించాలి. కొన్ని సమీక్షల్లో సహజత్వం ఉండదు. సన్నివేశాలు, వాటి తాలుకూ భావోద్వేగాల గురించి వీటిలో ప్రస్తావించరు. సాధారణ పదజాలంతో ఏదేదో రాసేస్తారు. ఇలాంటి రివ్యూలను బోట్స్ లేదా డబ్బులు తీసుకుని రాసినవిగా అనుమానించాలి. సినిమా విడుదలైన కొన్ని గంటల్లోనూ రివ్యూ స్కోర్‌లో ఊహించని హెచ్చుతగ్గులు గమనిస్తే కచ్చితంగా ఫేక్ అని నిర్ణయానికి రావాలి. కామెంట్స్ వికృతంగా కనిపిస్తే.. నెగెటివ్ పబ్లిసిటీ చేస్తున్నారని గుర్తించాలి. నకిలీ సమీక్షలు రాసిన వ్యక్తులు, సంబంధిత సంస్థలపై చర్యలు తీసుకోవాలి. రివ్యూలను నమ్మి సినిమా చూడాలా? వద్దా? అనే నిర్ణయానికి రావడం సరైన విధానం కాదని ప్రేక్షకులకు అవగాహన కల్పించాలి. సినిమా విడుదలైన మొదటి మూడు రోజులు రేటింగ్స్‌ను నిషేధించాలి. గతంలో సినిమా విడుదలైన రెండు వారాల తర్వాతే రివ్యూలు ఇచ్చేవారు! అప్పటికి సినిమా భవిష్యత్తును ప్రేక్షకులు తేల్చేసే వారు కూడా!

# ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్‌పై చట్టాల బాధ్యత రాష్ట్రాలదే లోక్‌సభలో కేంద్రమంత్రి ప్రకటన




ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్, గ్యాబ్లింగ్‌కు సంబంధించిన చట్టాలను రూపొందించడం రాష్ట్రాల బాధ్యతని కేంద్రం లోక్‌సభలో స్పష్టం చేసింది. లోక్‌సభలో ఈ అంశంపై డీఎంకే ఎంపీ దయానిధి మారన్ అడిగిన ప్రశ్నలకు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ.. రాజ్యాంగం ప్రకారం.. ఇది రాష్ట్రాలకు సంబంధించిన అంశమని తెలిపారు. లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో డీఎంకే ఎంపీ దయానిధి మారన్ ఆన్‌లైన్ గేమింగ్ సైట్‌లను నిషేధించడానికి ఎందుకు నిర్దిష్ట చర్యలు తీసుకోవడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తమిళనాడు ప్రభుత్వం ఇప్పటికే ఆన్‌లైన్ గేమింగ్‌ను నిషేధించిందని, ఈ విషయంలో కేంద్రం సైతం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనికి ఐటీ మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పందిస్తూ.. రాజ్యాంగం ప్రకారం.. బెట్టింగ్, గ్యాంబ్లింగ్ రాష్ట్రాల జాబితా కిందకు వస్తాయని, ఈ క్రమంలో చట్టాలు చేసే హక్కు రాష్ట్రాలకు ఉందన్నారు. 'రాజ్యాంగాన్ని అధ్యయనం చేసి, దేశ సమాఖ్య నిర్మాణాన్ని గౌరవించండి' కేంద్ర మంత్రి స్పందించారు. ఇప్పటి వరకు 1,410 ఆన్‌లైన్ గేమింగ్ సైట్‌లపై చర్యలు తీసుకున్నామని, వాటిని నిషేధించినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఈ దిశగా చర్యలు తీసుకుంటోందని, అయితే చట్టపరంగా తమ ప్రాంతాల్లో వాటిని నియంత్రించడం రాష్ట్రాల బాధ్యత అని పేర్కొన్నారు. 'ఇండియన్ జస్టిస్ కోడ్' సెక్షన్ 112 కింద ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్‌పై చర్యలు తీసుకోవచ్చని మంత్రి స్పష్టం చేశారు.

# మారిన బ్యాంకింగ్ రూల్స్..

# ఆర్బీఐ సంచలన నిర్ణయం.. 7 గంటల తర్వాత ఇవన్నీ బంద్..

ఆర్బీఐ బ్యాంకుల కస్టమర్లకు ఊరట కలిగించింది. బ్యాంకింగ్ రూల్స్‌లో పలు మార్పులు చేసింది. లోన్ రికవరీ ఏజెంట్ల వేధింపులు ఇటీవల ఎక్కువైపోతున్నాయి. దీనికి చెక్ పెట్టేందుకు కఠిన నిబంధనలు అమలు చేయాలని ఆర్బీఐ నిర్ణయించింది. అందులో భాగంగా పలు నియమాలను తీసుకురానుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. పలు బ్యాంకింగ్ రూల్స్‌లో మార్పులు చేసింది. లోన్ రికవరీకి సంబంధించి పలు నిబంధనలను తీసుకొచ్చింది. రికవరి ఏజెంట్ల వేధింపులు, దుష్ప్రవర్తను అడ్డుకుని కస్టమర్లను రక్షించేందుకు కొత్త గైడ్‌లైన్స్‌ను రూపొందించింది. ఏజెంట్లకు స్పష్టమైన మార్గదర్శకాలు బ్యాంకులు తయారు చేయడం, పారదర్శకతను నిర్ధారించడం, ఇబ్బందుల్లో ఉన్న రుణదారులకు పరిష్కారాన్ని అందించడం వంటివి ఈ నియమాల్లో ఉన్నాయి. కస్టమర్లను సంప్రదించే సమయం, కాల్స్‌ను రికార్డ్ చేయడం, దుర్వినియోగ పద్దతులను నిషేధించడం, బాధ్యతాయుతమైన రుణ వసూలును నిర్ధారించడం వంటి వాటిపై కొత్త నిబంధనలను తీసుకురానుంది.




### 7 గంటల తర్వాత కాల్స్ బంద్

రుణగ్రహీతలకు భారీ ఉపశమనం కలిగించే విధంగా ఆర్బీఐ కీలక నిర్ణయాలు తీసుకుంది. రికవరీ ఏజెంట్ల వేధింపులను నివారించేలా నియమాలను కఠినతరం చేసింది. కేంద్ర బ్యాంకింగ్ అధికారం =దీ× రెండవ సవరణ ఆదేశాలు, 2026 అనే ముసాయిదాను విడుదల చేసింది. రికవరీ ఏజెంట్లు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు మాత్రమే కస్టమర్లను సంప్రదించాల్సి ఉంటుంది. ఫోన్ ద్వారా అయినా ఇదే సమయంలో కాంటాక్ట్ అవ్వాలి. ఇక కస్టమర్ల బంధువులు, స్నేహితులు, సహోద్యోగులకు ఫోన్ చేయడం లేదా వేధించడం పూర్తిగా నిషేధం. వివాహాలు, సంతాప కార్యక్రమాలు లేదా పండుగలు వంటి సున్నితమైన సందర్భాలలో సంప్రదించకూడదు. రుణగ్రహీత చెల్లింపు చేయనప్పుడు ముందు బ్యాంకు రసీదు జారీ చేయాలి. అలాగే ఏజెంట్లు కస్టమర్లకు చేసిన కాల్స్ రికార్డులను భద్రపర్చాల్సి ఉంటుంది. సంభాషణలను రికార్డ్ చేయడంతో పాటు కస్టమర్‌కు దీని గురించి ముందుగానే చెప్పాల్సి ఉంటుందని ఆర్బీఐ స్పష్టం చేసింది.

### గూండాయిజం చేయకూడదు

ఇక లోన్ చెల్లించని కస్టమర్‌ను దుర్భాషలాడడం, రుణగ్రహీతలను కించపరచడం, సోషల్ మీడియా ద్వారా ఒత్తిడి తీసుకురాడం లేదా తప్పుడు సమాచారం ఇవ్వడం వంటివి సహించేది లేదని ఆర్‌బీఐ మసాయిదా మార్గదర్శకాల్లో స్పష్టంగా తెలిపింది. రికవరీ పేరుతో ఎలాంటి గూండాయిజం అంగీకరించబడదని హెచ్చరించింది. ××దీఖీ అందించే డెట్ రికవరీ ఏజెంట్ల ట్రైనింగ్ ప్రోగ్రాం లేదా ××దీఖీతో టై-అప్ ఏర్పాటై ఉన్న ఏదైనా ఇతర సంస్థ ద్వారా శిక్షణ తప్పనిసరిగా పూర్తి చేయాలి. బ్యాంకు ద్వారా నియమించబడిన రికవరీ ఏజెంట్లు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ (IIBF) నుండి సర్టిఫికేట్ పొందారని ఆర్బీఐ పేర్కొంది. ఈ మార్గదర్శకాలు ఆమోదం పొందిన తర్వాత జులై 1 నుంచి అందుబాటులోకి రానున్నాయి. అయిలే లోన్ ఎంత రికవరీ చేస్తే ఏజెంట్‌కు అంత కమిషన్ వస్తుంది. దీంతో కస్టమర్ల పట్ల రికవరీ ఏజెంట్లు దురుసుగా ప్రవర్తిస్తున్నారు. హింసకు పాల్పడుతూ వేధిస్తున్నారు.

# వాహనదారులకు కేంద్రం భారీ ఊరట..

# టోల్ ఫీజు 25 శాతం తగ్గింపు.. ఫిబ్రవరి 15 నుంచే..




కేంద్ర ప్రభుత్వం వాహనదారులకు ఊరట కలిగించింది. ఎక్స్‌ప్రెస్‌వేలపై టోల్ ఫీజును తగ్గించింది. ఫిబ్రవరి 15వ తేదీ నుంచి ఈ నిర్ణయం అమల్లోకి రానుంది. పాక్షికంగా ప్రారంభమైన రోడ్లు, నిర్మాణంలో ఉన్న రోడ్లకు ఇవి వర్తించనుంది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇక్కడ చూద్దాం. కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. టోల్ ఫీజులకు సంబంధించి వాహదారులకు ఊరట కలిగిస్తున్నట్లు ప్రకటించింది. ఎక్స్‌ప్రెస్‌వేలపై వసూలు చేస్తున్న టోల్ ఫీజును తగ్గించనున్నట్లు వెల్లడించింది. ఫిబ్రవరి 15వ తేదీ నుంచి ఈ నిర్ణయం అమల్లోకి రానుందని వెల్లడించింది. టోల్ ఫీజును దాదాపు 25 శాతం తగ్గించాలని నిర్ణయించింది. దీంతో వాహనదారులకు భారీ ఊరట కలగినట్లయిందని చెప్పవచ్చు. ఇప్పటివరకు పనులు పూర్తి కాని ఎక్స్‌ప్రెస్‌వేలపై కూడా ప్రయాణికుల నుంచి అధిక టోల్ ఛార్జీలు నిర్వాహకులు వసూలు చేస్తున్నారు. దీనిలో మార్పులు చేస్తూ తాజాగా కేంద్రం నిర్ణయం తీసుకుంది.

### టోల్ ఫీజు నియమాల్లో మార్పులు

ఎక్స్‌ప్రెస్‌వేలపై టోల్ ఫీజుల విషయంలో నిబంధనలను కేంద్రం సవరించింది. ఇప్పటివరకు ఎక్స్‌ప్రెస్‌వే పూర్తి కాకపోయినా లేదా పాక్షికంగా పూర్తి అయిన వాటిపై కూడా టోల్ ఫీజు వసూలు చేస్తున్నాయి. దీని వల్ల ప్రయాణికులకు నష్టం జరుగుతందనే ఉద్దేశంతో టోల్ ఫీజును తగ్గించాలని కేంద్రం నిర్ణయించింది. ఇక నుంచి ఈ టోల్ ఫీజు తగ్గింపు అనేది శాశ్వతంగా ఉండదని తెలుస్తోంది. రోడ్డు నిర్మాణ పనులు పూర్తైన తర్వాత సాధారణ ఛార్జీలే వసూలు చేయనున్నారు. కొత్తగా నిర్మించే ఎక్స్‌ప్రెస్‌వేలను ప్రజలు వినియోగించుకునేందుకు వీలుగా కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. టోల్ ఫీజు తక్కువగా ఉంటే ఎక్కువమంది రోడ్లను ఉపయోగించుకునే అవకాశం ఉంటుంది. దీని వల్ల జాతీయ రహదారులపై కూడా ట్రాఫిక్ తగ్గుతుందని కేంద్రం భావించింది. అందులో భాగంగానే ఈ తగ్గింపును ప్రకటించినట్లు తెలుస్తోంది.

### 2008లో వచ్చిన నియమాల్లో మార్పులు

టోల్ ఫీజును తగ్గించేందుకు జాతీయ రహదారుల ఫీజు నిబంధనల్లో మార్పులు చేశారు. 2008లో ఈ నియమాలు అందుబాటులోకి వచ్చాయి. ఈ నియమాలను మార్చి ఇప్పుడు టోల్ ఫీజు తగ్గించారు. ఈ టోల్ తగ్గింపు ఏడాది పాటి అమల్లో ఉంటుంది. ఎక్స్‌ప్రెస్‌వేల నిర్మాణం పూర్తయ్యే వరకు ఇది అమలో?కి ఉంటుంది. దీంతో వాహనదారులు ఈ నిర్ణయంతో బెనిఫిట్ జరగనుంది.

# ఐఫోన్ ధరకే లగ్జరీ కార్లు.. అద్దిరిపోయే ఫీచర్లు.. ఎక్కడో కాదు.. మన హైదరాబాద్‌లోనే

సెకండ్ హ్యాండ్ కార్లకు విపరీతమైన డిమాండ్ ఉంటుంది. ఈ మధ్యకాలంలో చాలామంది సొంతంగా కార్లు, బైకులలో తిరిగేందుకే ఇష్టపడుతున్నారు. మరి అలాంటివారి కోసం హైదరాబాద్‌లో కేవలం ఐఫోన్ ధరకే అద్భుతమైన కార్లు అందుబాటులో ఉన్నాయి. అదెక్కడో ఇప్పుడు తెలుసుకుందామా.. ఆ వివరాలు ఇలా.. హైదరాబాద్‌లో షూరూమ్ కార్లకే కాదు.. సెకండ్ హ్యాండ్ కార్లు కూడా ఎక్కువగానే దొరుకుతాయి. ముఖ్యంగా మధ్యతరగతి ప్రజలకు.. బడ్జెట్ ఫ్రెండ్లీ రేట్లలో కార్లు ఇక్కడ దొరుకుతాయి. కేవలం రూ. 1.5 లక్షల నుంచి ప్రారంభమయ్యే ధరలతో మారుతి స్విఫ్ట్ డిజైర్, హ్యుందాయ్ గ్రాండ్ ఐ10, హ్యుందాయ్ ఐ20 మోడళ్లు మీ సొంతం చేసుకోవచ్చు. 2012 మోడల్ మారుతి స్విఫ్ట్ డిజైర్ విషయానికొస్తే.. ఇది కేవలం 44,000 కిలోమీటర్లు మాత్రమే నడిచింది. అలాగే 18-20 కి.మీ.ల మైలేజ్ ఇస్తుంది. పెట్రోల్ వెర్షన్ అయిన దీనికి జచీ+ కిట్‌ను కూడా అమర్చుకోవచ్చు. దీని ధర రూ. 1.5 లక్షల నుంచి రూ. 1.7 లక్షల మధ్య ఉంటుంది. తక్కువ బడ్జెట్‌లో కారు కావాలనుకునేవారికి ఇది బెస్ట్ ఆప్షన్. అలాగే 2014 మోడల్ స్విఫ్ట్ డిజైర్ ఎశ× పెట్రోల్ వెర్షన్ కూడా అందుబాటులో ఉంది. ఇది మాన్యువల్ ట్రాన్స్‌మిషన్‌తో వస్తుంది. దీని మైలేజ్ 16-18 కి.మీ.ల మధ్య ఉంటుంది. ఈ కారు నాలుగు పవర్ విండోలు, ఇన్-బిల్ట్ స్టీరియో, ఎయిర్ కండిషనర్, మిర్రర్ అడ్జస్ట్‌మెంట్ వంటి ఫీచర్లతో వస్తోంది. దీని ధర సుమారు రూ. 3.7 లక్షల నుంచి రూ. 3.8 లక్షల మధ్య ఉంటుంది. డీజిల్ వాహనాల విషయానికొస్తే.. 2016 మోడల్ స్విఫ్ట్ డిజైర్ ఎణ× డీజిల్ వెహికల్ ఉంది. ఇది మాన్యువల్ ట్రాన్స్‌మిషన్‌తో 20 కి.మీ.ల వరకు మైలేజ్ ఇస్తుంది. ఆటోమేటిక్ ఎలక్ట్రిక్ మిర్రర్‌లు, నాలుగు పవర్ విండోలు, ఇన్-బిల్ట్ స్టీరియో, ఏసీ వంటి ఫీచర్లు ఇందులో ఉన్నాయి. దీని సర్వీసింగ్ ఖర్చు రూ. 5 వేల నుంచి రూ. 10 వేల మధ్య ఉంటుంది. బ్రిడ్జ్‌స్టోన్ టైర్స్‌తో సహా టైర్ కండిషన్ 70-80



శాతం వరకు బాగుంది. దీని ధర సుమారు రూ. 4.9 లక్షలు. 2017 మోడల్ స్విఫ్ట్ డిజైర్ డీజిల్ వెహికల్ కూడా అందుబాటులో ఉంది. ఇది 78,000 కిలోమీటర్లు నడిచి, సుమారు 20 కి.మీ. మైలేజ్ ఇస్తుంది. నాలుగు పవర్ విండోలు, పవర్ స్టీరింగ్, ఏసీ లాంటి ఫీచర్లు ఉన్నాయి. దీని ధర దాదాపు రూ. 5 లక్షలు. హ్యుందాయ్ బ్రాండ్‌లో, గ్రాండ్ ఐ10, ఐ20 మోడళ్లు కూడా అందుబాటు ధరల్లో ఉన్నాయి. 2014 మోడల్ గ్రాండ్ ఐ10 ఆస్ట్రా(పెట్రోల్, టాప్ ఎండ్) ఎయిర్‌బ్యాగ్, ఇన్-బిల్ట్ స్టీరియో, అల్లాయ్ వీల్స్, ఏబీఎస్, స్టీరింగ్ మౌంటెడ్ కంట్రోల్స్ లాంటి ఫీచర్లతో వస్తుంది. దీని ధర రూ. 3.5 లక్షల నుంచి రూ. 3.6 లక్షల మధ్య ఉంటుంది. 2017 మోడల్ గ్రాండ్ ఐ10 ఆస్ట్రా(డీజిల్) అయితే ఎయిర్‌బ్యాగ్స్, అల్లాయ్ వీల్స్, టచ్ స్క్రీన్, పుష్ స్టార్ట్ బటన్ లాంటి అధునాతన ఫీచర్లతో వస్తోంది. ఇది 70,000 కిలోమీటర్లు నడిచి, 20-22 కి.మీ. మైలేజ్ ఇస్తుంది, దీని ధర రూ. 4.5 లక్షల నుంచి రూ. 4.6 లక్షల మధ్య ఉంది. కాగా, ఇది హైదరాబాద్ కార్స్ 24 బ్రాంచులు, ఆన్‌లైన్ ద్వారా మీరు

# చెక్ బౌన్స్ అయితే ఎన్నేళ్లు జైలు శిక్ష ఉంటుంది? చట్టం ఏం చెబుతుంది?




చాలా మంది చెక్స్ బౌన్స్ అవుతుంటాయి. అయితే చెక్ బౌన్స్ అయితే ఎలాంటి నియమ నిబంధనలు ఉంటాయో మీకు తెలుసా ఈ విషయంలో చట్టాలు చాలా కఠినంగా ఉన్నాయి. చెక్ బౌన్స్ అయినట్లతే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కొవాల్సి ఉంటుంది.. చెక్కుల ద్వారా ఆర్థిక లావాదేవీలు చేసే వారికి ఈ వార్త ఎంతో ముఖ్యం. తరచుగా వివిధ కారణాల వల్ల చెక్కులు బౌన్స్ అవుతాయి. చాలా మంది దీనిని చిన్న తప్పుగా భావిస్తారు. కానీ దాని పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయి. చట్టం ప్రకారం.. చెక్కు బౌన్స్ అయినప్పుడు అవతలి పక్షం లీగల్ నోటీసు పంపి 15 రోజుల్లోపు చెల్లించకపోతే మీరు నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్స్ చట్టంలోని సెక్షన్ 138 కింద చర్యను ఎదుర్కోవలసి ఉంటుంది. దీని కింద మీకు రెండు సంవత్సరాల జైలు శిక్ష, చెక్కు మొత్తానికి రెట్టింపు జరిమానా లేదా రెండూ విధించవచ్చు. దీని గురించి వివరాలను తెలుసుకుందాం.

**తక్షణ జరిమానా:**

ఒక వ్యక్తి జారీ చేసిన చెక్కు బౌన్స్ అయితే చట్టపరమైన చర్య తీసుకోకముందే బ్యాంక్ ఛార్జీలు ప్రారంభమవుతాయి. చెక్ లేదా చీూజ౹ ఆదేశం విఫలమైతే బ్యాంక్ బౌన్స్‌కు రూ. 250 నుండి రూ. 750 వరకు జరిమానా విధించవచ్చు. ఈఎంఐ, అద్దె లేదా క్రెడిట్ కార్డ్ చెల్లింపు విఫలమైతే అదనపు బౌన్స్ ఛార్జీలు, ఆలస్య ఛార్జీలు, వడ్డీని కూడా జోడించవచ్చు. దీని అర్థం మీరు 3 సార్లు చెల్లించడంలో విఫలమైతే చట్టపరమైన చర్య తీసుకోకముందే మీకు రూ.2 నుండి 3 వేల నష్టం వాటిల్లవచ్చు.

**క్రెడిట్ స్కోర్‌పై చెడు ప్రభావం:**

చెల్లించడంలో వైఫల్యం మాత్రమే జరిమానా కాదు, మీరు మీ లేదా క్రెడిట్ కార్డ్ బిల్లును సకాలంలో చెల్లించకపోతే రుణదాత మిమ్మల్ని డిఫాల్ట్ లేదా డేస్ పాస్ట్ డ్యూ గా గుర్తిస్తుంది. ఇది మీ క్రెడిట్ స్కోర్‌ను 50 నుండి 70 పాయింట్ల వరకు తగ్గించవచ్చు. ఒకే ఒక జువీ×ని కోల్పోవడం మిమ్మల్ని తీవ్రంగా దెబ్బతీస్తుంది.

# ఈ ఒక్క స్టాక్ ఉంటే ఉద్యోగంతో పన్లేదిక.. అప్పుడు రూ. 44.. ఇప్పుడు ఎంతో తెలిస్తే బిత్తరపోతారు







షేర్ 34 ఏళ్లలో 2200 రెట్ల కంటే ఎక్కువ లాభం ఇచ్చిందని చెప్పొచ్చు. ఓ వ్యక్తి 1989లో రూ. 44కు ఈ షేర్ కొనగా.. ఇప్పుడు అది రూ. 1.30 లక్షలు దాటింది. ఇది దీర్ఘకాలిక పెట్టుబడికి ఓ ఎగ్జాంపుల్. ఎంఆర్ఎఫ్ షేర్.. భారత స్టాక్ మార్కెట్ చరిత్రలో ఒక మైలురాయిని సృష్టించిందని చెప్పొచ్చు. రూ. లక్ష మార్క్ తాకిన మొదటి షేర్ ఇదే కావడం విశేషం. ఈ విషయం అందరికి తెలిసిందే. అయితే ఈ షేర్ ద్వారా లాభాల బాట పట్టిన కుటుంబాలు చాలానే ఉన్నాయి. ఆ కోవకు చెందిన ఓ ఫ్యామిలీ గురించి ఇప్పుడు చూసేద్దాం. సిద్ధార్ద్ అనే వ్యక్తి ఒకరు ఎంఆర్ఎఫ్ షేర్లతో తనకున్న అనుభవాన్ని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. 1989లో ఎంఆర్ఎఫ్ షేర్‌ను కేవలం రూ. 44-45 మధ్య కొనుగోలు చేశానన్నారు. అప్పటి నుంచి 36 సంవత్సరాలుగా ఈ షేర్లను నిలకడగా రాణిస్తూ.. తనకు లాభాలు ఇస్తున్నాయని.. అలాగే ఈ షేర్ ఇప్పుడు రూ. 1.30 లక్షల కంటే ఎక్కువకు చేరుకుంది. అంటే.. ఆ వ్యక్తి పెట్టుబడి కంటే 2200 రెట్ల లాభం ఇచ్చిందని చెప్పొచ్చు. దీర్ఘకాలిక పెట్టుబడిదారులకు ఈ బ్లూ-చిప్ కంపెనీ అధిక రాబడిని ఇవ్వడమే కాదు.. డివిడెండ్ ఇచ్చి కూడా మంచి ప్రాఫిట్స్ అందిస్తోంది. ఈ కంపెనీ సంవత్సరాల తరబడి ఇస్తున్న డివిడెండ్‌లతో తన అసలు పెట్టుబడి ఎప్పుడో వచ్చేసిందని.. ప్రస్తుతం ఫ్రీగా ఆ షేర్లు తన దగ్గర ఉన్నట్లేనని చెప్పాడు. భవిష్యత్తులో కూడా కంపెనీ స్ప్లిట్ లేదా బోనస్ లాంటివి ప్రకటిస్తే.. తన లాభం మరింతగా పెరుగుతుందని చెప్పుకొచ్చాడు. దీర్ఘకాలిక పెట్టుబడిదారులకు, స్టాక్ మార్కెట్‌పై ఉన్న భయాలు ఇలాంటి కంపెనీలు మారుస్తాయి. మరి మీరు కూడాస్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టాలనుకుంటే.. కచ్చితంగా కంపెనీల స్థితిగతులను చూడటమే కాకుండా.. బిజినెస్ అడ్వైజర్‌ను కూడా సంప్రదించండి.

# ఫిక్స్‌డ్ డిపాజిట్ల కంటే అధిక రాబడినిచ్చే 4 సురక్షితమైన పెట్టుబడి ఆప్షన్లు!



ఈ నాలుగు పెట్టుబడి మార్గాలు ఫిక్స్‌డ్ డిపాజిట్లకు ఆకర్షణీయమైన ప్రత్యామ్నాయాలను అందిస్తాయి. ఇవి తక్కువ నష్టభయంతో పాటు అధిక రాబడిని పొందడానికి సహాయపడతాయి. మీ ఆర్థిక లక్ష్యాలు, నష్టభయం తట్టుకునే సామర్థ్యాన్ని బట్టి ఈ ఎంపికలను పరిశీలించడం శ్రేయస్కరమని చెబుతున్నారు ఆర్థిక నిపుణులు.. చాలామంది సేవింగ్స్ దగ్గరికి వచ్చేసరికి ఫిక్స్‌డ్ డిపాజిట్లు సురక్షితమైన పెట్టుబడిగా పరిగణిస్తారు. సేవింగ్స్ అకౌంట్ల కన్నా ఎక్కువ వడ్డీ రావడంతో చాలామంది ఎఫ్‌డీ పై ఆసక్తి చూపుతున్నారు. అయితే మార్కెట్లో అంతకన్నా మంచి రాబడులను అందించే ఇతర ఎన్నో ఆప్షన్లు అందుబాటులో ఉన్నాయి. ఎఫ్‌డీలకు వీటికి ఎలాంటి వ్యత్యాసం ఉంది? తక్కువ రిస్కుతో ఎక్కువ రాబడిని అందించే నాలుగు పెట్టుబడి మార్గాల గురించి ఇప్పుడు చూద్దాం. మ్యూచువల్ ఫండ్ డబ్బును వివిధ కంపెనీల షేర్లలో పెట్టుబడి పెట్టినట్లే, ఇండెక్స్ ఫండ్ డబ్బులను కూడా షేర్లలో పెట్టుబడిగా పెట్టొచ్చు. అయితే, ఇక్కడ ఫండ్ మేనేజర్ ఉండరు. అంటే ఈ ఫండ్ల ద్వారా పెట్టే పెట్టుబడులు ఆటోమేటెడ్ ఇన్వెస్ట్‌మెంట్ల రూపంలో ఉంటాయి. మ్యూచువల్ ఫండ్స్‌లో డబ్బులు పెట్టేటప్పుడు ఫండ్ మేనేజర్ పర్యవేక్షణలో ఈ పెట్టుబడులు ఉంటాయి. భారత రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) విడుదల చేసిన గణాంకాల ప్రకారం, బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్ల వాటా 2023 మార్చిలో 57 శాతం ఉండగా, ఇది తర్వాత కాలంలో 62 శాతానికి పెరిగింది. పొదుపు ఖాతాలతో పోలిస్తే అధిక వడ్డీ రేట్లను అందించడం వల్ల చాలామంది ఎఫ్‌డీల పట్ల ఆసక్తి చూపుతున్నారు. అయితే మార్కెట్లో ఫిక్స్‌డ్ డిపాజిట్ల కంటే ఎక్కువ రాబడులను అందించడం, అదే సమయంలో తక్కువ నష్టభయాన్ని కలిగి ఉండే అనేక ప్రత్యామ్నాయ పెట్టుబడి అవకాశాలు అందుబాటులో ఉన్నాయి. ఎఫ్‌డీలకు ఈ కొత్త మార్గాలకు మధ్య ఉన్న వ్యత్యాసాలను అర్థం చేసుకోవడం ద్వారా మెరుగైన పెట్టుబడి నిర్ణయాలు తీసుకోవచ్చు.

### తక్కువ నష్టభయంతో ఎక్కువ రాబడిని అందించే నాలుగు ముఖ్యమైన పెట్టుబడి మార్గాలను ఇప్పుడు పరిశీలిద్దాం

**1. ఇండెక్స్ ఫండ్స్ (Index Funds):**

మ్యూచువల్ ఫండ్ల మాదిరిగానే ఇండెక్స్ ఫండ్స్ కూడా డబ్బును వివిధ కంపెనీల షేర్లలో పెట్టుబడి పెడతాయి. అయితే ఇక్కడ ఫండ్ మేనేజర్ పర్యవేక్షణ ఉండదు. ఈ ఫండ్ల ద్వారా జరిగే పెట్టుబడులు ఆటోమేటెడ్ పద్ధతిలో ఉంటాయి. మ్యూచువల్ ఫండ్స్ సాధారణంగా మార్కెట్ రేటు కంటే ఎక్కువ రాబడులను లక్ష్యంగా పెట్టుకుంటే, ఇండెక్స్ ఫండ్స్ స్థిరమైన, సురక్షితమైన రాబడులను అందించడం లక్ష్యంగా ఉంటాయి. ఇందులో కంపెనీల వెయిటేజీ ప్రకారం మీ డబ్బు పెట్టుబడిగా వెళ్తుంది. ఒక కంపెనీ వెయిటేజీలో తన స్థానం మారినప్పుడు మీ డబ్బును ఆ కంపెనీ నుండి తీసివేసి, దాని స్థానాన్ని రీప్లేస్ చేసిన కంపెనీలో పెట్టుబడి పెట్టవచ్చు. బ్యాంకింగ్, ఐటీ, బంగారం, రియల్ ఎస్టేట్ వంటి ప్రతి రంగానికి సంబంధించిన ఇండెక్స్ ఫండ్లు అందుబాటులో ఉన్నాయి.

**2. ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ (ETFs -- Exchange Traded Funds):**

ఈటీఎఫ్‌లు ఇండెక్స్ ఫండ్స్ మాదిరిగానే ఉంటాయి. ఈ రెండు రకాల ఫండ్లు అనేక కంపెనీలు, రంగాలలో పెట్టుబడి పెట్టడానికి అనుమతిస్తాయి. అయితే ఈ రెండింటి మధ్య స్వల్ప తేడా ఉంటుంది. ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ మీరు ఎంపిక చేసుకున్న ఇండెక్స్‌కు చాలా దగ్గరగా ఉంటాయి. ఈ కారణంగా ఇండెక్స్ ఫండ్స్ కంటే ఈటీఎఫ్‌లు కొంత మెరుగైనవిగా పరిగణిస్తారు. ఇండెక్స్ ఫండ్స్ మాదిరిగా కాకుండా, ఈటీఎఫ్‌లకు సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ ఆప్షన్ ఉండదు. ఈ ఫండ్ యూనిట్ మొత్తాన్ని ఇండెక్స్ కనీస ధర ఆధారంగా నిర్ణయిస్తారు.

**3. డిబెంచర్ మ్యూచువల్ ఫండ్స్ (Debenture Mutual Funds):**

డిబెంచర్ మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టడానికి ఒక ఫండ్ మేనేజర్‌ను నియమిస్తారు. ఈ ఫండ్ మేనేజర్ మీ డబ్బుతో వివిధ బాండ్లను కొనుగోలు చేస్తారు. ఈ బాండ్లపై వచ్చే వడ్డీని మీకు పరిహారంగా ఇస్తారు. ఇది రుణం లాంటి లావాదేవీని పోలి ఉంటుంది. వివిధ రంగాల్లో బాండ్లు చెల్లించే వడ్డీ రేట్లలో వ్యత్యాసం ఉన్నందున, ఫండ్ మేనేజర్ పాత్ర ఇక్కడ చాలా కీలకం. ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌తో పోలిస్తే డిబెంచర్ మ్యూచువల్ ఫండ్స్ తక్కువ రాబడులను అందిస్తాయి. కానీ వాటికి సంబంధించిన నష్టభయం కూడా తక్కువగా ఉంటుంది. ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌లో నష్టభయం ఎక్కువగా ఉంటుంది. అయితే ఫిక్స్‌డ్ డిపాజిట్లతో పోలిస్తే డిబెంచర్ మ్యూచువల్ ఫండ్స్ నుంచి వచ్చే రిటర్నులు సాధారణంగా ఎప్పుడూ ఎక్కువే.

**4. గిల్ట్ మ్యూచువల్ ఫండ్స్ (Gilt Mutual Funds):**

గిల్ట్ మ్యూచువల్ ఫండ్స్ అనేవి డెట్ మ్యూచువల్ ఫండ్లలో ఒక రకం. వీటి ప్రధాన ప్రత్యేకత ఏమిటంటే ఇవి ప్రభుత్వ బాండ్లలో మాత్రమే పెట్టుబడి పెడతాయి. కేంద్ర ప్రభుత్వం లేదా రాష్ట్ర ప్రభుత్వం ఈ బాండ్లపై క్రమం తప్పకుండా వడ్డీని చెల్లిస్తుంది. ఈ ఫండ్లలో నష్టభయం చాలా తక్కువగా ఉంటుంది. ఎందుకంటే ప్రభుత్వ హామీ ఉంటుంది. సెబీ నిబంధనల ప్రకారం, గిల్ట్ ఫండ్స్ తమ పోర్ట్‌ఫోలియోలో కనీసం 80 శాతం ప్రభుత్వ సెక్యూరిటీలలో పెట్టుబడి పెట్టాలి. ఫిక్స్‌డ్ డిపాజిట్లతో పోలిస్తే గిల్ట్ మ్యూచువల్ ఫండ్స్ నుంచి వచ్చే రాబడులు సాధారణంగా ఎక్కువగా ఉంటాయి. అదే సమయంలో భద్రత విషయంలో ఎఫ్‌డీలకు సమానమైన లేదా మెరుగైన స్థానాన్ని కలిగి ఉంటాయి. ఈ నాలుగు పెట్టుబడి మార్గాలు ఫిక్స్‌డ్ డిపాజిట్లకు ఆకర్షణీయమైన ప్రత్యామ్నాయాలను అందిస్తాయి. ఇవి తక్కువ నష్టభయంతో పాటు అధిక రాబడిని పొందడానికి సహాయపడతాయి. మీ ఆర్థిక లక్ష్యాలు, నష్టభయం తట్టుకునే సామర్థ్యాన్ని బట్టి ఈ ఎంపికలను పరిశీలించడం శ్రేయస్కరమని చెబుతున్నారు ఆర్థిక నిపుణులు.



# 'క' దర్శకులతో సాయితేజ్

రెండేళ్లుగా 'సంబరాల ఏటిగట్టు' సినిమాతోనే ప్రయాణం చేస్తున్నారు కథానాయకుడు సాయిదుర్గాతేజ్. భారీ స్థాయిలో రూపొందుతున్న ఆ చిత్రం తుదిదశకు చేరుకోవడంతో, ఇప్పుడు ఆయన కొత్త సినిమాని ఆరంభించడానికి సిద్ధమయ్యారు. 'క' సినిమాతో విజయాన్ని అందుకున్న దర్శకద్వయం సుజీత్, సందీప్ చెప్పిన కథకు సాయిదుర్గా తేజ్ పచ్చజెండా ఊపారు. ఈ కలయికలో సినిమా ఉగాది రోజున ప్రారంభం కానున్నట్టు సమాచారం. 'మన శంకరవరప్రసాద్‌గారు'తో విజయాన్ని అందుకున్న షైన్ స్క్రీన్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మించనుంది.

# అరుదైన సినిమా 'మృత్యుంజయ్'



"పాటలు లేకుండా, కథానాయికలు లేకుండా, హాస్యం లేకుండా నిజాయతీగా రూపొందే థ్రిల్లర్ సినిమాలు తెలుగులో అరుదు. అలాంటి ఓ అరుదైన సినిమానే మా 'మృత్యుంజయ్'. ఇందులో నా నటన కూడా కొత్తగా ఉంటుంది" అన్నారు శ్రీవిష్ణు. ఆయన కథానాయకుడిగా నటించిన చిత్రమిది. రెబా మోనికా జాన్ ముఖ్యభూమిక పోషించారు. హుస్సేన్ షా కిరణ్ దర్శకత్వం వహించారు. సందీప్ గుణ్ణం, వినయ్ చిలకపాటి నిర్మాతలు. ఈ చిత్రం ఈ నెల 27న ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా బుధవారం టీజర్‌ని ప్రముఖ దర్శకుడు రాజమౌళి విడుదల చేశారు.



# నిక్ నాకు ఎప్పుడూ ప్రేరణే..
## ట్రోల్స్‌కు ప్రియాంక చోప్రా స్ట్రాంగ్ రిప్లై!

బాలీవుడ్ నుండి హాలీవుడ్ వరకు తన నటన, అభినయంతో ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకున్న నటి ప్రియాకం చోప్రా. వరుస ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా ఉన్న ఈ ముద్దుగుమ్మ... తన వ్యక్తిగత జీవితాన్ని, వృత్తిపరమైన బాధ్యతలను బ్యాలెన్స్ చేసుకుంటూ ముందుకు సాగుతోంది. ప్రస్తుతం ఎస్ ఎస్ రాజమౌళి దర్శకత్వంతో సూపర్ స్టార్ మహేష్ బాబుతో కలిసి రూపుదిద్దుకుంటున్న ప్రతిష్టాత్మక చిత్రం 'వారణాసి'లో ప్రియాంక చోప్రా నటిస్తుంది. తాజాగా ఈ బ్యూటీ తన వ్యక్తిగతం జీవితంపై వస్తున్న ట్రోల్స్ కు గట్టిగా కౌంటర్ ఇచ్చిపడేసింది.

నిక్ జోనాస్ తో పెళ్లి అయ్యి ఎనిమిదేళ్లు పూర్తైన సందర్భంగా తమ వివాహంపై వచ్చిన ట్రోల్స్ ను లెక్క చేయుబోనని నటి ప్రియాంక చోప్రా స్పష్టంచేసింది. 2018లో వెళ్లి జరిగినప్పటి నుంచి వయసు తేడా. వేర్వేరు దేశాలు, వేర్వేరు మతాలు అనే కారణాలతో తమ సంబంధంపై చాలామంది మాట్లాడారని ఆవేదన వ్యక్తం చేసింది. మొదట్లో ఆ మాటలు తనకు చాలా బాధ పెట్టాయని, కానీ ఇప్పుడు వాటిని పట్టించుకోవడం మానేశానని చెప్పుకొచ్చింది. "ఇప్పటికీ మా పెళ్లి చెడిపోతుందని ఎదురు చూస్తే..? అది వాళ్ల ఇష్టం. నేను ఇక దానిపై ఆలోచించను అని స్పష్టం చేశారు.

### నిక్ తనకు ప్రతిరోజూ ప్రేరణే..

తాను, నిక్ ఇద్దరం బయట మాటలకన్నా ఒకరినొకరు నమ్ముకున్నామని ప్రియాంక తెలిపారు. నిక్ లో ఉన్న నిజాయితీ, సూటితనం తనకు చాలా ఇష్టమని చెప్పారు. చిన్న పయసులోనే కెరీర్ మొదలుపెట్టిన నిక్ స్వభావం తనకు ప్రతిరోజూ ప్రేరణనిస్తుందని అన్నారు. ఆరు నెలల్లోనే పెళ్లి నిర్ణయం తీసుకోవడం తనకే ఆశ్చర్యంగా అనిపించిందని ప్రియాంక వెల్లడించింది. రాజస్థాన్ లో 2018లో పెళ్లి చేసుకున్న ఈ జంటకు 2022లో కుమార్తె మాల్టీ మేరీ చోప్రా జోనాస్ జన్మించింది. ప్రస్తుతం ప్రియాంక వారణాసి తెలుగు సినిమాతో పాటు సిటాడెల్ సీజన్-2, ది బన్, హెడ్స్ ఆఫ్ స్టేట్ వంటి పలు ప్రాజెక్టుల్లో నటిస్తోంది.

# వెంకీ అట్లూరితో నాని మూవీకి ప్లాన్




స్టార్ కథానాయకుడు నాని ప్రస్తుతం వరుస హిట్లతో జోష్ మీద ఉన్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ది ప్యారడైజ్ సినిమాతో బిజీగా ఉన్న నాని ఆ తర్వాత సుజిత్ దర్శకత్వంలో ఒక సినిమా చేయబోతున్నాడు. అయితే ఈ రెండు చిత్రాలు కాకుండా మరో క్రేజీ దర్శకుడితో నాని చేతులు కలపబోతున్నట్లు తెలుస్తుంది. 'సార్', 'లక్కీ భాస్కర్' వంటి వైవిధ్యమైన చిత్రాలతో వరుస విజయాలు అందుకున్న దర్శకుడు వెంకీ అట్లూరితో నాని సినిమా చేస్తున్నట్లు తెలుస్తుంది. ఈ చిత్రాన్ని టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ అత్యంత భారీ బ్జడెట్‌తో నిర్మించబోతున్నాడు. 'జెర్సీ' వంటి నేషనల్ అవార్డ్ విన్నింగ్ సినిమా తర్వాత నాని ? సితార కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో సినీ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈ ప్రాజెక్ట్ గురించి మరిన్ని వివరాలు త్వరలోనే చిత్రబృందం వెల్లడించనుంది. ప్రస్తుతం నాని శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో 'ది ప్యారడైజ్' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఈ చిత్రం మార్చి 26, 2026న విడుదలయ్యే అవకాశం ఉంది. దీని తర్వాత సుజీత్ దర్శకత్వంలో మరో సినిమా చేయనున్నారు. మరోవైపు వెంకీ అట్లూరి ప్రస్తుతం సూర్య హీరోగా 'విశ్వనాథన్ అండ్ సన్స్'చిత్రాన్ని పూర్తి చేసే పనిలో ఉన్నారు. ఈ కమిట్‌మెంట్లు అన్నీ పూర్తయిన తర్వాత, 2026 ద్వితీయార్థంలో నాని ? వెంకీ అట్లూరి ప్రాజెక్ట్ రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది.



# శక్తిమంతమైన కథలో?

'టాక్సిక్' చిత్రంలో నదియాగా ప్రేక్షకుల్ని అలరించడానికి సన్నద్ధమవుతోంది అందాల తార కియారా అద్వాణీ. ప్రస్తుతం మాతృత్వపు దశను ఆస్వాదిస్తున్న ఈమె.. ఇప్పుడు ఓ కొత్త చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. "బరేలీ కీ బర్ఫీ', 'పంగా' లాంటి హిట్ చిత్రాలను రూపొందించిన దర్శకురాలు అశ్వినీ అయ్యర్ తివారీతో ఓ ప్రాజెక్టు కోసం చేతులు కలిపిందట కియారా. "ఇప్పుడు రాబోయే ప్రాజెక్టు ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ దశలో ఉంది. ఇప్పటికే దీని గురించి కియారా, దర్శకురాలి మధ్య చర్చలు పూర్తయ్యాయి. ఈ చిత్రాన్ని శక్తిమంతమైన మహిళా ప్రాధాన్య కథగా తీర్చిదిద్దనున్నారు. కియారా 'టాక్సిక్' చిత్ర షూటింగ్‌ను పూర్తి చేసిన తర్వాత ఈ సినిమా చిత్రీకరణ ప్రారంభించాలని చిత్రబృందం సన్నాహాలు చేస్తుంది. త్వరలో ఈ ప్రాజెక్టు గురించి అధికారిక ప్రకటన వెలువడే అవకాశాలున్నాయ"ని కియారా సన్నిహిత వర్గాలు తెలిపాయి.

# అప్పలసూరిగా జగపతిబాబు




ఒకప్పటి ఫ్యామిలీ హీరో, ప్రస్తుతం స్టార్ క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా దూసుకుపోతున్న జగపతి బాబు తాజాగా తన లుక్‌తో అందరినీ ఆశ్చర్యానికి గురిచేశారు. రామ్ చరణ్ హీరోగా తెరకెక్కుతున్న 'పెద్ది' సినిమా కోసం ఆయన పూర్తిగా మారిపోయిన కొత్త రూపం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ ఫోటోను చూసిన నెటిజన్లు ఇతను జగపతి బాబా అంటున్నారు. ఈ చిత్రంలో జగపతి బాబు 'అప్పల సూరి' అనే కీలక పాత్రలో నటిస్తున్నట్లు ఇప్పటికే చిత్రబృందం ప్రకటించింది. ఆ పాత్ర కోసం ఆయన బాగా బరువు తగ్గి, వయసు ముదిరిన వ్యక్తిలా కనిపించేలా ప్రత్యేక మేకోవర్ తీసుకున్నట్టు తెలుస్తోంది. తాజాగా విడుదలైన సెట్స్ ఫోటోలో దర్శకుడు బుచ్చిబాబుతో మాట్లాడుతున్న జగపతి బాబు రూపం చూసి అభిమానులు షాక్ అవుతున్నారు. ఏ కోణంలో చూసినా ఆయన గుర్తుపట్టలేనంతగా మారిపోయారని పలువురు అభిప్రాయపడుతున్నారు. జగపతి బాబు బర్త్ డే సందర్భంగా ఈ పిక్ రిలీజ్ చేశారు మేకర్స్. గతంలో కూడా జగ్గూ భాయ్‌కి సంబంధించిన పిక్ ఒకటి షేర్ చేయగా, అది కూడా నెట్టింట వైరల్ అయింది. ఇక జగపతి బాబు గతంలో కూడా పాత్ర కోసం తన లుక్‌ను పూర్తిగా మార్చుకున్న సందర్భాలు ఉన్నాయి. అయితే ఈసారి 'పెద్ది' కోసం తీసుకున్న మేకోవర్ మాత్రం మరింత విభిన్నంగా ఉండటంతో సినిమాపై ఆసక్తి పెరిగింది. ఒకప్పుడు హీరోగా మెప్పించిన ఆయన, తర్వాత విలన్ మరియు క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా కొత్త ఇన్నింగ్స్ ప్రారంభించి వరుస విజయాలతో తన ప్రత్యేక స్థానాన్ని నిలబెట్టుకున్నారు. ఇక రామ్ చరణ్ – జగపతి బాబు కాంబినేషన్ ఇప్పటికే 'రంగస్థలం' చిత్రంలో ప్రేక్షకులను ఆకట్టుకున్న విషయం తెలిసిందే. మరోసారి ఈ జోడీ 'పెద్ది'లో కనిపించబోతుండటంతో అభిమానుల్లో అంచనాలు మరింత పెరిగాయి. ఈ సినిమా ఏప్రిల్ 30న విడుదలకు సిద్ధమవుతుండగా, జగపతి బాబు పోషిస్తున్న పాత్ర ఎలా ఉండబోతుందో తెలుసుకోవాలనే ఉత్సుకత సినీ ప్రియుల్లో నెలకొంది. మొత్తానికి, 'పెద్ది' కోసం జగపతి బాబు చేసిన ఈ భారీ మేకోవర్ ఇప్పుడు టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com